వాయిస్ ఆఫ్ ప్రజలు

# వాయిస్ టుడే

TGTEL/25/A2649

VOICE OF PRAJALU

తెలుగు దినపత్రిక

www.Voicetodaynews.com

https://epaper.voicetodaynews.com

జనగాత్రం – మననేత్రం

Follow

పేజీలు 10

ఆదివారం, మార్చి 29, 2026

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## వార్తల్లోకెక్కిన ట్రంప్ కుమారుడు...

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కుమారుడు బ్యారన్ ట్రంప్‌ను కోర్టు ప్రశంసించడంతో వార్తల్లోకి ఎక్కాడు. బ్యారన్‌తో స్నేహం చేస్తున్నందుకు తన ప్రియురాలిపై దాడి చేసిన ఓ వ్యక్తికి యూకే కోర్టు నాలుగేళ్ల జైలు శిక్ష విధించింది. మాత్వే రూమియాంత్సేవ్ (23) అనే రష్యా జాతీయుడిని ఈ కేసులో దోషిగా నిర్ధారించింది. బ్యారన్ ట్రంప్ సమయస్ఫూర్తితో వ్యవహరించి పోలీసులకు సమాచారం ఇవ్వడం వల్లే బాధితురాలి ప్రాణాలు నిలిచాయని న్యాయమూర్తి ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు. వివరాల్లోకి వెళితే.. గతేడాది జనవరి 18న లండన్‌లోని తన ఫ్లాట్‌లో రూమియాంత్సేవ్ తన ప్రియురాలిపై దాడికి పాల్పడ్డాడు. ఆ సమయంలో అమెరికాలో ఉన్న బ్యారన్ ట్రంప్, ఆ యువతితో ఫేస్‌టైమ్ వీడియో కాల్‌లో మాట్లాడుతున్నారు. బ్యారన్‌తో స్నేహంపై అసూయతో రగిలిపోయిన రూమియాంత్సేవ్, ఆమెను జుట్టు పట్టి లాగి, తీవ్రంగా కొట్టాడు. ఈ దాడిని ప్రత్యక్షంగా చూసిన బ్యారన్, వెంటనే యూకే ఎమర్జెన్సీ సర్వీసెస్‌కు ఫోన్ చేసి సమాచారం అందించారు.

# అనుమతుల్లేకుండా రాఘవ మైనింగ్





- హైదరాబాద్‌లో అక్రమ తవ్వకాలపై హరీశ్‌రావు ఆరోపణలు
- మంత్రిపై నేరుగా విమర్శలు.. విచారణకు డిమాండ్
- బీఆర్ఎస్ సభ్యుల ఆందోళనతో సభలో గందరగోళం
- జీవోలకు విరుద్ధంగా స్టోన్ క్రషర్ నడుపుతున్నారన్న ఆరోపణలు
- తనిఖీల్లో భారీగా రఫ్ స్టోన్ స్వాధీనం
- రెండుసార్లు పట్టుబడ్డా చర్యలేవీ లేవన్న విమర్శలు
- ప్రభుత్వంపై ద్వంద్వ వైఖరి ఆరోపణలు
- మంత్రుల అభ్యంతరాలు.. స్పీకర్ జోక్యంతో పరిస్థితి సద్దుమణుగు

హైదరాబాద్, మార్చి 29: మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి చెందిన రాఘవ కన్‌స్ట్రక్షన్స్ సంస్థ అనుమతుల్లేకుండానే మైనింగ్ కార్యకలాపాలు నిర్వహిస్తోందని బీఆర్ఎస్ఎల్పీ ఉపనేత హరీశ్‌రావు తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ వ్యవహారంపై సభా సంఘం ఏర్పాటు చేయాలని లేదా సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. పూర్తి స్థాయి విచారణకు ముందు మంత్రి తన పదవికి రాజీనామా చేసి విచారణను ఎదుర్కోవాలని పట్టుబట్టారు. హరీశ్‌రావు ఆరోపణలకు మద్దతుగా బీఆర్ఎస్ సభ్యులు అసెంబ్లీ వెల్‌లోకి దూసుకెళ్లి నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. తప్పు చేయనట్లయితే భయపడాల్సిన అవసరం ఏమిటని ప్రశ్నిస్తూ సభలో ఉద్రిక్తత సృష్టించారు. కొంతసేపు సభా కార్యక్రమాలు అస్తవ్యస్తమయ్యాయి.

బడ్జెట్ చర్చల సందర్భంగా గనుల శాఖపై జరిగిన చర్చలో హరీశ్‌రావు మాట్లాడుతూ రాష్ట్రంలోని ఖనిజ సంపదను కాపాడాల్సిన వారు దానిని దోచుకుంటున్నారని విమర్శించారు. కోత్వాల్‌గూడ ప్రాంతంలో రాఘవ కన్‌స్ట్రక్షన్స్ నిబంధనలకు విరుద్ధంగా మైనింగ్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. జీవో 111 ప్రకారం ఆ ప్రాంతంలో కాలుష్య పరిశ్రమలు అనుమతించరాదని ఉన్నప్పటికీ, అక్కడ భారీ స్టోన్ క్రషర్‌ను నడుపుతున్నారని ఆరోపించారు. జీవో 26 ప్రకారం స్టోన్ క్రషర్ ఏర్పాటు చేయాలంటే మినరల్ డీలర్ లైసెన్స్, పరిశ్రమల శాఖ అనుమతి, కాలుష్య నియంత్రణ మండలి నుంచి అవసరమైన సర్టిఫికెట్లు ఉండాలని చెప్పారు. అయితే ఈ సంస్థ విద్యుత్ కనెక్షన్ లేకుండా డీజిల్ జనరేటర్లతో కార్యకలాపాలు కొనసాగిస్తోందని ఆరోపించారు. 2025 మే 21న మైనింగ్ డైరెక్టర్ జనరల్ ఆదేశాలతో

(మిగతా 2వ పేజీలో)

# మైనింగ్ అక్రమాలపై సీబీసీఐడీ దర్యాప్తు



- విపక్షంపై సీఎం తీవ్ర విమర్శలు.. అసెంబ్లీలో ఘాటైన ప్రకటన
- 2014 నుంచి అన్ని మైనింగ్ లీజులపై సమగ్ర విచారణకు ఆదేశాలు
- రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌తో పాటు ఆరు సంస్థలు స్కానర్‌లోకి
- వచ్చే సమావేశాల్లో నివేదిక.. తప్పిదాలపై కఠిన చర్యలు
- ఇసుక మాఫియాపై గత ప్రభుత్వానిదే బాధ్యత అంటూ ఆరోపణలు
- ప్రభుత్వ ఆదాయం పెంచామన్న సీఎం.. గణాంకాలతో వివరణ
- బీఆర్ఎస్ బ్లాక్‌మెయిలింగ్ చేస్తోందని మండిపాటు
- రాఘవ సంస్థపై ఇప్పటికే జరిమానాలు వసూలు చేశామన్న స్పష్టం

హైదరాబాద్, మార్చి 29: రాష్ట్రంలో అక్రమ మైనింగ్ అంశంపై విపక్ష బీఆర్ఎస్ బ్లాక్‌మెయిలింగ్‌కు పాల్పడుతోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. అయితే ఇలాంటి ఒత్తిళ్లకు తమ ప్రభుత్వం ఏమాత్రం భయపడదని స్పష్టం చేశారు. తెలంగాణ ఆవిర్భావం అయిన 2014 జూన్ 2 నుంచి ఇప్పటి వరకు ఇచ్చిన అన్ని మైనింగ్ లీజులు, అక్రమాలపై సీబీసీఐడీతో సమగ్ర విచారణ జరిపించాలని ఆదేశిస్తున్నట్లు అసెంబ్లీలో ప్రకటించారు. రాఘవ కన్‌స్ట్రక్షన్స్, హరీశ్‌రావు సోదరుడికి సంబంధించిన మైనింగ్ సంస్థతో పాటు మొత్తం ఆరు సంస్థలపై దర్యాప్తు జరుగుతుందని తెలిపారు. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లోగా ఈ విచారణ పూర్తిచేసి నివేదికను సభ ముందు ఉంచుతామని చెప్పారు. మైనింగ్ అక్రమాల్లో ఎవరూ తప్పించుకోలేరని, ఒక్కొక్కరి విషయాన్ని తేలుస్తామని హెచ్చరించారు. అసెంబ్లీలో పద్దులపై చర్చ సందర్భంగా ఈ అంశంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. రాఘవ కన్‌స్ట్రక్షన్స్ మంత్రి పొంగులేటికి చెందినదని ఆరోపిస్తూ సభాసంఘం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మంత్రి రాజీనామా చేయాలని కోరుతూ సభ వెల్‌లోకి దూసుకెళ్లి నినాదాలు చేశారు. ఈ క్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి స్పందిస్తూ కీలక ప్రకటన చేశారు. గతంలో ఇసుక, మైనింగ్ మాఫియాలకు సంబంధించి భారీ స్థాయిలో అక్రమాలు జరిగాయని సీఎం ఆరోపించారు. హరీశ్‌రావు, కేటీఆర్ పాలనలో వేల కోట్ల రూపాయల ఇసుక మాఫియా నడిచిందని విమర్శించారు. ఆదాయ పంపకాల విషయంలో తేడాల వల్లే అంతర్గత విభేదాలు వచ్చాయని కూడా వ్యాఖ్యానించారు. సిరిసిల్ల నియోజకవర్గంలోని నేరెళ్ల ఘటనను ప్రస్తావిస్తూ గతంలో అక్రమ ఇసుక రవాణా వల్ల ప్రాణనష్టం జరిగినా సరైన చర్యలు తీసుకోలేదని అన్నారు. అలాగే వివిధ గ్రానైట్ సంస్థలు, మాజీ ప్రజాప్రతినిధులపై కూడా అక్రమ మైనింగ్ ఆరోపణలు చేస్తూ వాటన్నింటిపై విచారణ జరుగుతుందని

(మిగతా 2వ పేజీలో)



## తమిళనాడు ఎన్నికలు డీఎంకే అభ్యర్థుల పూర్తి జాబితా విడుదల

## హర్మూజ్ జలసంధి దాటిన రెండు భారత ఎల్పీజీ నౌకలు










## తల్లీ, ఇద్దరు చిన్నారుల మృతి..

- భర్త మృతితో మానసిక వేదనలో ఉన్న మహిళ
- ఇంట్లో ఉరివేసుకున్న తల్లి.. పక్కనే మృతి చెందిన పిల్లలు
- చిన్నారుల గొంతుపై గాయాలు గుర్తింపు



## ఐక్యతే శక్తి.. సవాళ్లను కలిసి ఎదుర్కోవాలి: మోదీ పిలుపు

- అంతర్జాతీయ పరిస్థితులపై అప్రమత్తత అవసరమన్న ప్రధాని
- బాధ్యతాయుత వ్యాఖ్యలు చేయాలన్న సూచన
- నోయిడా ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు తొలి దశ ప్రారంభం
- 'వికసిత్ భారత్' లక్ష్యానికి 140 కోట్ల ప్రజల భాగస్వామ్యం కీలకం
- సంక్షోభం మధ్య ఐక్యతతో ముందుకు సాగాలన్న సందేశం
- చమురు, గ్యాస్ ధరల ప్రభావం తగ్గించేందుకు చర్యలు
- ప్రజల భాగస్వామ్యంతో ప్రత్యేకంగా సాగిన ప్రారంభోత్సవం
- మొబైల్ ఫ్లాష్‌లైట్లతో పూర్తి చేసిన కార్యక్రమం

నోయిడా/లక్నో, మార్చి 29: అంతర్జాతీయ సవాళ్లను సమర్థంగా ఎదుర్కోవాలంటే దేశ ప్రజలంతా ఐక్యంగా, అంకితభావంతో ముందుకు సాగాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. దేశ ప్రయోజనాల పరిరక్షణే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. రైతుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు. ఉత్తరప్రదేశ్‌లోని

(మిగతా 2వ పేజీలో)

## మూసీ పేరిట భారీ అవినీతి: కేటీఆర్

- రేవంత్‌పై కేటీఆర్ తీవ్ర విమర్శలు.. 'శివతాండవం' వ్యాఖ్యలపై ఆగ్రహం
- మూసీ పునరుజ్జీవం పేరుతో రూ.లక్షన్నర కోట్ల స్కామ్ ఆరోపణ
- పేదల ఇళ్ల కూల్చివేత.. కార్పొరేట్‌లకు భూముల అప్పగింత ఆరోపణలు
- బీఆర్ఎస్ ప్రణాళికను పక్కనబెట్టి ఖర్చులు పెంచారన్న విమర్శ
- ఏప్రిల్ మొదటి వారంలో మేధావులతో రౌండ్‌టేబుల్ సమావేశం



హైదరాబాద్, మార్చి 29: మూసీనది పునరుజ్జీవం పేరిట రాష్ట్ర ప్రభుత్వం భారీ అవినీతికి తెరలేపుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దేవుడి పేరును ఉపయోగిస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. 'శివతాండవం చేస్తాను' వంటి వ్యాఖ్యలు అహంకారానికి నిదర్శనమని పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో జరిగిన బీఆర్ఎస్వీ విస్తృత సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ మూసీ ప్రాజెక్టు ఖర్చులను అనవసరంగా పెంచి రూ.లక్షన్నర కోట్ల అవినీతికి మార్గం సుగమం చేస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.16 వేల కోట్లతో సమగ్ర ప్రణాళిక సిద్ధం చేసినప్పటికీ, ప్రస్తుత ప్రభుత్వం దాన్ని పక్కనబెట్టి భారీ అంచనాలతో ముందుకు సాగుతోందన్నారు. మూసీ ప్రాజెక్టు పేరుతో పేదల లక్షల ఇళ్లను కూల్చివేయడానికి ప్రయత్నిస్తున్నారని, సుమారు 3 వేల ఎకరాల భూమిని కార్పొరేట్ సంస్థలకు

(మిగతా 2వ పేజీలో)



## ఇక అమరావతిని అంగుళం కూడా కదిలించలేరు: సీఎం చంద్రబాబు

అమరావతి : ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధాని అమరావతేనని, దీనిని ఎవరూ తాకలేరని, అంగుళం కూడా కదిలించలేరని ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్ఘాటించారు. అమరావతికి సంపూర్ణ చట్టబద్ధత కల్పించడం ద్వారా భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలనే లక్ష్యంతో, శాసనసభ ప్రత్యేక సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపారు. ఈ సమావేశంలో చంద్రబాబు మాట్లాడుతూ.. అమరావతిపై గత ప్రభుత్వం చేసిన విధ్వంసాన్ని, ప్రస్తుత ప్రభుత్వ లక్ష్యాలను సుదీర్ఘంగా వివరించారు.

### చారిత్రక నేపథ్యం.. తెలుగుజాతి ఆత్మగౌరవం

అమరావతికి వందల ఏళ్ల చరిత్ర ఉందని, శాతవాహనులు ఇక్కడి నుంచే పాలన సాగించారని చంద్రబాబు గుర్తు చేశారు. బ్రిటిష్ మ్యూజియంలో సైతం అమరావతి గ్యాలరీ ఉండటమే దీని ప్రాశస్త్యానికి నిదర్శనమని అన్నారు. పొట్టి శ్రీరాములు త్యాగంతో

(మిగతా 2వ పేజీలో)

వాయిస్ టుడే

ఆదివారం, మార్చి 29, 2026

# ఐక్యతే శక్తి.. సవాళ్లను కలిసి ఎదుర్కోవాలి: మోదీ

జేవర్‌లో నోయిడా ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు తొలి దశను ప్రారంభించిన అనంతరం నిర్వహించిన సభలో మోదీ ప్రసంగించారు. 'వికసిత్ భారత్' లక్ష్య సాధనకు దేశంలోని 140 కోట్ల మంది ప్రజల ఐక్యత, సహకారం అవసరమని తెలిపారు. సమయాన్ని ఆదా చేయడం, ఖర్చులను తగ్గించడం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులను ప్రస్తావిస్తూ, ఈ సంక్షోభాన్ని ప్రశాంతంగా, సహనంతో ఎదుర్కోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సమయంలో దేశ ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇవ్వాలని, అదే మన బలమని అన్నారు. పశ్చిమాసియా పరిణామాలపై పార్లమెంట్‌లో చర్చలు జరిపినట్లు, ముఖ్యమంత్రులతో కూడా విస్తృతంగా సంప్రదింపులు నిర్వహించినట్లు తెలిపారు. ఇలాంటి సమయంలో రాజకీయ పార్టీలు బాధ్యతారాహిత్యమైన ప్రకటనలు చేయకుండా ఉండాలని సూచించారు. కోవిడ్ సమయంలో తప్పుడు ప్రచారం చేసిన వారిని ప్రజలు తిరస్కరించిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో చమురు, గ్యాస్ ధరల భారం ప్రజలపై పడకుండా ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటోందని మోదీ తెలిపారు. దేశ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం తగ్గించేందుకు సమగ్ర చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. నోయిడా అంతర్జాతీయ విమానాశ్రయ ప్రారంభోత్సవంలో ఆసక్తికర ఘటన చోటుచేసుకుంది. వేలాది మంది ప్రజల సమక్షంలో మోదీ సభను ఉద్దేశించి మాట్లాడారు. 'భారత్ మాతాకీ జై' నినాదాలతో సభ మార్మోగింది. కార్యక్రమం పూర్తయ్యిందా అని మోదీ ప్రశ్నించగా, ప్రజలు అవునని సమాధానమిచ్చారు. అయితే ఇంకా పూర్తికాలేదని, ప్రజలే కార్యక్రమాన్ని పూర్తి చేయాలని సూచిస్తూ తమ మొబైల్



ఫోన్లలో ఫ్లాష్‌లైట్లను ఆన్ చేయాలని కోరారు. వెంటనే జనసందోహం అంతా ఫ్లాష్‌లైట్లు వెలిగించడంతో అద్భుత దృశ్యం ఏర్పడింది. ఆ తరువాత కార్యక్రమం పూర్తయిందని ప్రకటించడంతో సభ హర్షధ్వానాలతో మార్మోగింది.

# తమిళనాడు ఎన్నికలు: డీఎంకే అభ్యర్థుల పూర్తి జాబితా విడుదల

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల నగారా మోగడంతో, అధికార ద్రావిడ మున్నేట్ర కజగం (డీఎంకే) తమ అభ్యర్థుల పూర్తి జాబితాను ప్రకటించి ఎన్నికల సమరానికి సర్వసన్నద్ధమైంది. రాష్ట్రంలో ఏప్రిల్ 23న పోలింగ్ జరగనుండగా, మే 4న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను వెల్లడిస్తారు. శుక్రవారం విడుదల చేసిన ఈ జాబితా ప్రకారం, ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ తన సిట్టింగ్ స్థానమైన కోలత్తూరు నుంచే మరోసారి పోటీ చేయనున్నారు. ఆయన కుమారుడు, ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ చెన్నైలోని చేపాక్-ట్రిప్లికేన్ నుంచి తిరిగి బరిలోకి దిగుతున్నారు. ఈ ఎన్నికల్లో కీలక రాజకీయ పరిణామంగా, ఏఐఏడీఎంకే నుంచి బహిష్కరణకు గురై డీఎంకే కూటమితో చేతులు కలిపిన సీనియర్ నేత ఓ. పన్నీర్‌సెల్వం తేని జిల్లాలోని బోడినాయకనూర్ నుంచి పోటీ చేయనున్నారు. గతంలో ఆయన ఈ నియోజకవర్గం నుంచి పలుమార్లు గెలుపొందారు. మొత్తం 234 అసెంబ్లీ స్థానాలకు గాను డీఎంకే 164 చోట్ల పోటీ చేస్తుండగా, మిగిలిన 70 సీట్లను మిత్రపక్షాలకు కేటాయించింది. పార్టీ సీనియర్లు, మంత్రులైన దురైమురుగన్, కేఎన్ నెహ్రూ, అన్బిల్ మహేశ్, సెంథిల్ బాలాజీ వంటి చాలా మందికి వారి సిట్టింగ్ స్థానాలనే మళ్లీ కేటాయించారు. అయితే, పొత్తులో భాగంగా మంత్రి మనో తంగరాజ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పద్మనాభపురం సీటును కాంగ్రెస్ పార్టీకి ఇచ్చారు. ఈసారి ఎన్నికలు డీఎంకే కూటమి, ఏఐఏడీఎంకే-ఎన్డీఏ కూటమి, నటుడు విజయ్ స్థాపించిన



తమిళగ వెట్రి కజగం (టీవీకే), నామ్ తమిళర్ కట్చి (ఎన్టీకే) మధ్య చతుర్ముఖ పోటీకి వేదిక కానున్నాయి. తాజా జాబితా విడుదలతో డీఎంకే ఎన్నికల ప్రచారాన్ని మరింత ముమ్మరం చేసేందుకు సిద్ధమైంది.

# తల్లీ, ఇద్దరు చిన్నారుల మృతి..

### భర్త మృతితో మానసిక వేదనలో ఉన్న మహిళ

### ఇంట్లో ఉరివేసుకున్న తల్లి.. పక్కనే మృతి చెందిన పిల్లలు

### చిన్నారుల గొంతుపై గాయాలు గుర్తింపు



కంది (సంగారెడ్డి), మార్చి 29: సంగారెడ్డి జిల్లా కంది మండలంలోని జుల్కల్ గ్రామంలో తల్లీ, ఇద్దరు చిన్నారులు అనుమానాస్పదంగా మృతి చెందిన ఘటన తీవ్ర కలకలం రేపింది. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతిచెందడంతో గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది. పోలీసుల వివరాల ప్రకారం, జుల్కల్ గ్రామానికి చెందిన పట్నం ప్రవీణ్ (30)కు అల్లూరుకు చెందిన మమత (27)తో ఎనిమిదేళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి మణికంఠ (5), ప్రళయశ్రీ (2) అనే ఇద్దరు పిల్లలు ఉన్నారు. అయితే ఈ ఏడాది జనవరి 5న జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రవీణ్ మృతి చెందడంతో కుటుంబంపై తీవ్ర దెబ్బపడింది. భర్త మరణంతో పిల్లల పోషణ బాధ్యత మొత్తం మమతపై పడింది. ఈ సంఘటన తర్వాత ఆమె తీవ్ర మానసిక ఆవేదనకు లోనైనట్లు స్థానికులు తెలిపారు. అప్పటి నుంచి ఆమె మానసికంగా కుంగిపోయి ఉండేదని చెబుతున్నారు. శనివారం మధ్యాహ్నం సమయంలో మమత ఇంటి తలుపులు మూసి ఉండటంతోపాటు, పిలిచినా స్పందించకపోవడంతో పొరుగువారికి అనుమానం వచ్చింది. వెంటనే వారు తలుపులు బలవంతంగా తెరిచి లోపలికి వెళ్లి చూడగా విషాద దృశ్యం కనిపించింది. ఇంట్లో మమత చీరతో ఉరివేసుకుని మృతి చెందిన స్థితిలో కనిపించగా, పక్కనే ఇద్దరు చిన్నారులు విగతజీవులుగా పడి ఉన్నారు. చిన్నారుల గొంతు భాగాల్లో గాయాలు ఉండటంతో ఘటనపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రాథమికంగా, భర్త మరణంతో కలిగిన మానసిక వేదనతో మమత ముందుగా తన పిల్లలను గొంతు నులిమి చంపి, అనంతరం తాను ఆత్మహత్య చేసుకుని ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. అయితే పూర్తి వివరాలు దర్యాప్తు అనంతరం వెలుగులోకి రానున్నాయి. సమాచారం అందుకున్న ఎస్పీ పరితోష్ పంకజ్, డీఎస్పీ సత్యయ్య గౌడ్ సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. మృతదేహాలను సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్ఐ విజయ్‌కుమార్ తెలిపారు. ఒకే కుటుంబంలో ముగ్గురు ప్రాణాలు కోల్పోవడంతో గ్రామస్తులు దిగ్భ్రాంతికి గురయ్యారు.

# ఇక అమరావతిని అంగుళం కూడా కదిలించలేరు: సీఎం చంద్రబాబు



ఏర్పడిన ఆంధ్రరాష్ట్రానికి అప్పుడే విజయవాడను రాజధాని చేసి ఉంటే పరిస్థితి మరోలా ఉండేదని అభిప్రాయపడ్డారు. ఒకప్పుడు తెలుగువారిని 'మదరాసీలు' అని పిలిచేవారని, ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించి తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని నిలబెట్టారని తెలిపారు. పీవీ నరసింహారావు తెచ్చిన ఆర్థిక సంస్కరణలను అందిపుచ్చుకుని తెలుగువారు ప్రపంచవ్యాప్తంగా రాణించారని, తాను సైబరాబాద్ నిర్మించడం వల్లే నేడు తెలంగాణ ఆదాయంలో హైదరాబాద్ కీలక పాత్ర పోషిస్తోందని వివరించారు.

### మూడు రాజధానుల కుట్ర.. జగన్‌పై చంద్రబాబు ఫైర్

ఎన్నికలకు ముందు అమరావతికి జై కొట్టిన జగన్ మోహన్ రెడ్డి, అధికారంలోకి వచ్చాక మాట మార్చి మూడు రాజధానుల నాటకానికి తెరలేపారని చంద్రబాబు తీవ్రంగా విమర్శించారు. 'ఒక్క ఛాన్స్' పేరుతో అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని 30 ఏళ్లు వెనక్కి తీసుకెళ్లారని ఆరోపించారు. ప్రజావేదిక కూల్చివేతతో విధ్వంస పాలన మొదలుపెట్టారని, అమరావతిని శ్మశానం, ఎడారి, ముంపు ప్రాంతం, వేశ్యల రాజధాని అంటూ దుష్ప్రచారం చేసి ప్రజల్లో విషం నింపారని మండిపడ్డారు. మూడు రాజధానుల బిల్లును శాసన మండలి తిరస్కరించి సెలెక్ట్ కమిటీకి పంపితే, నిబంధనలకు విరుద్ధంగా గవర్నర్‌కు పంపి చట్టం చేయాలని చూశారని, కానీ హైకోర్టు జోక్యంతో రాజధానిని కాపాడుకోవాల్సి వచ్చిందని గుర్తు చేశారు.

### రైతుల త్యాగం.. 1631 రోజుల పోరాటం

రాజధాని కోసం రైతులు స్వచ్ఛందంగా 33 వేల ఎకరాల భూమిని శాంతియుతంగా ప్రభుత్వానికి ఇచ్చారని, ప్రపంచంలో ఎక్కడా ఇలాంటి ల్యాండ్ పూలింగ్ జరగలేదని చంద్రబాబు అన్నారు. అలాంటి రైతులపై గత ప్రభుత్వం ఉక్కుపాదం మోపిందని, అక్రమ కేసులు బనాయించి, మహిళలని కూడా చూడకుండా జుట్టు పట్టుకుని ఈడ్చి, కాళ్లతో తన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు 1,631 రోజుల పాటు చారిత్రాత్మక పోరాటం చేశారని, 'న్యాయస్థానం నుంచి దేవస్థానం వరకు' పాదయాత్రతో తమ ఆవేదనను తెలియజేశారని కొనియాడారు. వైసీపీ అమరావతికి, ఆంధ్రప్రదేశ్‌కు ద్రోహం చేసిందని, అందుకే ప్రజలు 151 సీట్ల నుంచి 11 సీట్లకు పరిమితం చేశారని వ్యాఖ్యానించారు.

### 2028 నాటికి అమరావతి పూర్తి.. పనుల పునఃప్రారంభం

ప్రజాతీర్పుతో రాష్ట్రానికి మళ్లీ మంచి రోజులు ప్రారంభమయ్యాయని చంద్రబాబు అన్నారు. అమరావతి పనులు ఇప్పటికే పునఃప్రారంభమయ్యాయని, దాదాపు రూ.56 వేల కోట్ల విలువైన 91 పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. 2028 నాటికి అమరావతిలో ప్రధాన నిర్మాణాలు పూర్తి చేస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారు. ట్రంక్ రోడ్లు 2027 మే నాటికి, అసెంబ్లీ, హైకోర్టు, ఐకానిక్ టవర్లు 2028 ఆగస్టు నాటికి పూర్తి చేసి ప్రధానమంత్రి చేతుల మీదుగా ప్రారంభిస్తామని వెల్లడించారు. శంకుస్థాపన చేసిన నగరంలో పనులు ఆగిపోయి, మళ్లీ పునఃప్రారంభించడం చరిత్రలో అమరావతిలోనే జరిగిందని అన్నారు.

### విధ్వంసకారులకు హెచ్చరిక.. మూడు ప్రాంతాల అభివృద్ధికి హామీ

అమరావతి పనులు వేగవంతం అవుతున్న తరుణంలో ఇటీవల వరుసగా జరుగుతున్న అగ్నిప్రమాదాలపై చంద్రబాబు తీవ్రంగా స్పందించారు. ఈ ఘటనలపై దర్యాప్తునకు సిట్ ఏర్పాటు చేశామని, అమరావతిలో ఎవరైనా విధ్వంసానికి పాల్పడాలని చూస్తే అది వారికి చివరి రోజవుతుందని గట్టిగా హెచ్చరించారు. తమ ప్రభుత్వ విధానం 'ఒకే రాజధాని – అన్ని ప్రాంతాల అభివృద్ధి' అని పునరుద్ఘాటించారు. విశాఖపట్నం, అమరావతి, తిరుపతి రీజియన్లను మెగా నగరాలుగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. విశాఖలో డేటా సెంటర్, అనకాపల్లిలో స్టీల్ సిటీ, రామాయపట్నం పోర్టు వంటి ప్రాజెక్టులతో అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు.

## అనుమతుల్లేకుండా రాఘవ మైనింగ్

సంయుక్త తనిఖీలు నిర్వహించగా 5,130 మెట్రిక్ టన్నుల అక్రమ రఫ్ స్టోన్ బయటపడిందని తెలిపారు. అనంతరం ఫిబ్రవరి 13న రూ.24 లక్షల డిమాండ్ నోటీసు జారీ చేసినట్లు చెప్పారు. మార్చి 4న మళ్లీ తనిఖీ చేయగా 11,200 మెట్రిక్ టన్నుల ముడి సరుకు గుర్తించారని, మార్చి 13న మరో షోకాజ్ నోటీసు జారీ చేసినట్లు వివరించారు. నిబంధనల ప్రకారం లైసెన్స్ లేకుండా క్వారీ నిర్వహిస్తే జరిమానాలు, జైలుశిక్షలు విధించాల్సి ఉంటుందని పేర్కొంటూ, రెండుసార్లు పట్టుబడ్డా కూడా రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌పై ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడం అనుమానాస్పదమని విమర్శించారు. ప్రతిపక్షానికి ఒక విధంగా, అధికార పక్షానికి మరో విధంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. హరీశ్‌రావు వ్యాఖ్యలపై మంత్రులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. సంబంధం లేని అంశంలో మంత్రి పేరును ప్రస్తావించడం సరికాదని పేర్కొన్నారు. మంత్రి శ్రీధర్‌బాబు వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని కోరగా, ఇతర సభ్యులు కూడా ఇదే అభిప్రాయం వ్యక్తం చేశారు. గత ఘటనలను ప్రస్తావిస్తూ ప్రభుత్వ సభ్యులు విపక్షాన్ని నిలదీశారు. సభలో వాదప్రతివాదాలు తీవ్ర స్థాయికి చేరుకోవడంతో స్పీకర్ జోక్యం చేసుకుని హరీశ్‌రావు వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగిస్తున్నట్లు ప్రకటించారు. అనంతరం బడ్జెట్ చర్చను కొనసాగించారు. ఈ ఘటనతో అసెంబ్లీలో ప్రభుత్వం, ప్రతిపక్షాల మధ్య తీవ్ర ఉద్రిక్తతలు స్పష్టంగా కనిపించాయి.

## మైనింగ్ అక్రమాలపై సీబీసీఐడీ దర్యాప్తు

స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇసుక ఆదాయం గణనీయంగా పెరిగిందని సీఎం వివరించారు. 2020--21లో రూ.721 కోట్లు వచ్చిన ఆదాయం 2025--26లో రూ.972 కోట్లకు పెరిగిందని చెప్పారు. ఇది తమ పాలనలో పారదర్శకతకు నిదర్శనమని పేర్కొన్నారు. రాష్ట్రంలో నిర్మాణ రంగం దెబ్బతిందని చేస్తున్న ఆరోపణలను ఆయన ఖండించారు. బీఆర్ఎస్ నేతలు తమపై బురదజల్లేందుకు, సంబంధిత మంత్రిని బ్లాక్‌మెయిల్ చేయడానికి ప్రయత్నిస్తున్నారని సీఎం ఆరోపించారు. వ్యక్తిగత సంబంధాలను రాజకీయంగా మలచి ఒత్తిడి తెచ్చే ప్రయత్నాలు చేయడం తగదని హెచ్చరించారు. ఇలాంటి చర్యలు ఫలించవని స్పష్టం చేశారు. రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌పై ప్రభుత్వం ఇప్పటికే చర్యలు తీసుకుందని సీఎం తెలిపారు. సీనరేజీ చార్జీలుగా రూ.1.52 కోట్లు, పర్మిట్ ఫీజులుగా రూ.1.22 కోట్లు వసూలు చేసినట్లు వెల్లడించారు. ఇది విపక్షం ఫిర్యాదు చేసిన తర్వాత తీసుకున్న చర్య కాదని, ప్రభుత్వమే ముందుగా స్పందించి చర్యలు చేపట్టిందని చెప్పారు. సీఎం ప్రసంగం అనంతరం సభలో చర్చ ముగియగా, ప్యానెల్ స్పీకర్ సభను ఆదివారం ఉదయం వరకు వాయిదా వేశారు. ఈ పరిణామాలతో అసెంబ్లీలో ప్రభుత్వం-విపక్షాల మధ్య ఉద్రిక్తతలు మరింత పెరిగాయి.

## మూసీ పేరిట భారీ అవినీతి: కేటీఆర్

అప్పగించే యత్నం జరుగుతోందని ఆరోపించారు. బఫర్ జోన్ పేరుతో పేదల ఇళ్లు మాత్రమే కూల్చడం ప్రభుత్వం ద్వంద్వ వైఖరిని చూపిస్తోందన్నారు. ఏప్రిల్ మొదటి వారంలో మేధావులు, పర్యావరణ నిపుణులతో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించి ఈ అంశంపై విస్తృత చర్చ జరిపిస్తామని తెలిపారు. ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి వరకు కాలేజీలు, బస్తీల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను చైతన్యవంతం చేస్తామని ప్రకటించారు. అవసరమైతే ట్యాంక్‌బండ్‌లోని అంబేద్కర్ విగ్రహ ప్రాంగణంలో తాళాలు బద్దలుకొట్టైనా జయంతి వేడుకలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. మూసీ పరివాహక ప్రాంతాల్లో విద్యార్థులు పర్యటించి ప్రజలకు వాస్తవాలను తెలియజేయాలని బీఆర్ఎస్వీ నాయకులకు సూచించారు. మంత్రి పొంగులేటి మైనింగ్ అక్రమాలను ప్రశ్నించినందుకు ప్రతిపక్ష నాయకులను సీఎం బెదిరిస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. బెదిరింపులు చేయడం రేవంత్‌రెడ్డికి అలవాటైందని, అయితే బీఆర్ఎస్ అలాంటి ఒత్తిళ్లకు ఎప్పుడూ తలొగ్గదని స్పష్టం చేశారు. మూసీలో మురుగునీటి శుద్ధి కేంద్రాలు దాదాపు పూర్తి చేసి, కాళేశ్వరం నుంచి నీటిని పంపించే ప్రణాళికను తమ ప్రభుత్వం సిద్ధం చేసిందన్నారు. కానీ ప్రస్తుత ప్రభుత్వం పూర్తి స్థాయి డీపీఆర్ కూడా లేకుండానే భారీ ఖర్చులతో ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్తోందని విమర్శించారు. మూసీ ఒడ్డున ఉన్న పేదల ఇళ్లను చట్టవిరుద్ధమని కూల్చివేస్తూ, అదే ప్రాంతంలో భారీ హోటళ్లు, వ్యాపార కేంద్రాలు నిర్మించాలనుకోవడం అన్యాయమని మండిపడ్డారు. పేదల జీవితాలను నాశనం చేస్తూ హైదరాబాద్‌ను విధ్వంసం చేస్తున్నారని, రాష్ట్ర పరిస్థితి 'పిచ్చోడి చేతిలో రాయి'లా మారిందని తీవ్రంగా వ్యాఖ్యానించారు.

## హర్మూజ్ జలసంధి దాటిన రెండు భారత ఎల్పీజీ నౌకలు

భారతీయ జెండాలు కలిగిన రెండు ఎల్పీజీ కంటైనర్లు బీడబ్ల్యూ ఈఎల్ఎం, బీడబ్ల్యూ టీవైఆర్‌లు హర్మూజ్ జలసంధిని దాటాయి. శక్రవారం నాడు దుబాయ్ రస్అల్‌ఖైమాకు ఉత్తరాన లంగర్ వేసిన ఐదు నౌకలలో ఇవి కూడా ఉన్నాయి. ఈఎల్ఎం నౌక హెచ్‌పీసీఎల్‌ది కాగా, టీవైఆర్ నౌక బీపీసీఎల్‌కు చెందినది. భారత్ సహా మిత్రులైన ఐదు దేశాల నౌకల కోసం హర్మూజ్ జలసంధిని తెరుస్తున్నట్లు ఇరాన్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఎల్పీజీని తీసుకువస్తున్న రెండు నౌకలు సురక్షితంగా హర్మూజ్‌ను దాటినట్లు కేంద్ర ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఈ రెండు నౌకల్లో 90,000 మెట్రిక్ టన్నులకు పైగా ఎల్పీజీ గ్యాస్ వస్తోంది. ఈ రెండు నౌకలు హర్మూజ్‌ను దాటి అంతర్జాతీయ జలాల్లోకి ప్రవేశించినట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. మరికొన్ని భారతీయ ట్యాంకర్లు యునైటెడ్ అరబిక్ ఎమిరేట్స్ సమీపంలోని జలాల్లో ఇరాన్ అనుమతి కోసం వేచి చూస్తున్నాయి. కాగా, 47,000 మెట్రిక్ టన్నుల ఎల్పీజీ గ్యాస్‌తో కూడిన జగ్ వసంత్ ట్యాంకర్ నౌక గుజరాత్‌లోని వదినార్ పోర్టుకు చేరుకుంది.

## ఉద్యోగాల కేంద్రంగా జేవార్ ఎయిర్‌పోర్ట్: కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు

ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించిన నోయిడా అంతర్జాతీయ విమానాశ్రయం కేవలం ఉత్తరప్రదేశ్‌కే కాకుండా యావత్ దేశానికి ఉద్యోగ, పెట్టుబడుల, ఆర్థిక వృద్ధి కేంద్రంగా మారుతుందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. శనివారం జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రధాని మోదీ సమక్షంలో ఆయన ప్రసంగించారు. జేవార్‌లో ఈ విమానాశ్రయం ప్రారంభం కావడం దేశానికే గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. ఈ కొత్త విమానాశ్రయంతో దేశ రాజధాని ప్రాంతానికి మరో గుండెచప్పుడు లాంటిదని ఆయన అభివర్ణించారు. తొలి దశలో దాదాపు రూ.11,200 కోట్ల వ్యయంతో ఈ ప్రాజెక్టును అభివృద్ధి చేసినట్టు తెలిపారు. అంతర్జాతీయ కార్యకలాపాలు నిర్వహించగల సామర్థ్యంతో నాలుగు కిలోమీటర్ల పొడవైన రన్‌వేను నిర్మించినట్టు వివరించారు. ప్రధాని మోదీ దార్శనికతకు అనుగుణంగా, అభివృద్ధికి వారసత్వాన్ని జోడిస్తూ ఉత్తరప్రదేశ్ సాంస్కృతిక గుర్తింపును ఈ ఎయిర్‌పోర్ట్ టర్మినల్ ప్రతిబింబిస్తుందని చెప్పారు. ఈ ప్రాజెక్టును కార్గో మౌలిక వసతులతో కూడిన సమీకృత 'ఏరోట్రోపోలిస్'గా తీర్చిదిద్దుతున్నామని, దీనివల్ల స్థానికంగా తయారైన వస్తువులు జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లకు సులభంగా చేరుకుంటాయని రామ్మోహన్ నాయుడు తెలిపారు. 40 ఎకరాల్లో ఏర్పాటు కానున్న మెయింటెనెన్స్, రిపేర్ అండ్ ఓవర్ హాలింగ్ కేంద్రం స్థానిక యువతకు విమానయాన రంగంలో ఉపాధి అవకాశాలు కల్పిస్తుందని అన్నారు. "గతంలో జేవార్, సమీప ప్రాంతాల ప్రజలు ఉద్యోగాల కోసం ఢిల్లీ వెళ్లేవారు. ఇప్పుడు దేశ విదేశాల నుంచి ప్రజలు ఉద్యోగాల కోసం జేవార్‌కు వస్తారు" అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. గ్రౌండ్ హ్యాండ్లింగ్, కార్గో, హాస్పిటాలిటీ, లాజిస్టిక్స్ వంటి అనేక రంగాల్లో అవకాశాలు లభిస్తాయని చెప్పారు. 'ఉడాన్' వంటి పథకాలతో సామాన్యులకు విమాన ప్రయాణం అందుబాటులోకి వచ్చిందని, ఈ వృద్ధి భవిష్యత్తులోనూ కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు.

# జర్నలిస్టుల హక్కుల కోసం గర్జించిన మీడియా వేదిక

**"ప్రమాదంలో తెలంగాణ అస్తిత్వం..మీడియా రంగం"పై తీవ్రచర్చలు..ప్రజాస్వామ్యానికి నాల్గవ స్థంభం కాపాడాలని ఏకగ్రీవ పిలుపు**

**టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య**




ఉప్పల్ ( వాయిస్ టుడే ప్రతినిధి ):- తెలంగాణ సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన "ప్రమాదంలో తెలంగాణ అస్తిత్వం -- మీడియా రంగం" అనే కీలక అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం జర్నలిస్టుల హక్కుల పరిరక్షణకు బలమైన వేదికగా మారింది. ఈ సమావేశంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య ముఖ్య అతిథిగా పాల్గొని మీడియా రంగం ఎదుర్కొంటున్న సమస్యలను స్పష్టంగా వెల్లడించారు.

**"నిజం చెప్పడం నేరమైపోతుందా?"**

**-- మామిడి సోమయ్య ఆవేదన**

సమావేశంలో మాట్లాడిన మామిడి సోమయ్య ప్రస్తుత పరిస్థితులపై ఆందోళన వ్యక్తం చేస్తూ, "జర్నలిస్టులు నిజం రాస్తే కేసులు, ఒత్తిళ్లు, బెదిరింపులు ఎదుర్కొంటున్నారు. ఇది ప్రజాస్వామ్యానికి ప్రమాదకరం" అని అన్నారు. మీడియా స్వేచ్ఛపై క్రమంగా పెరుగుతున్న పరిమితులు తెలంగాణ అస్తిత్వానికే ముప్పుగా మారుతున్నాయని ఆయన హెచ్చరించారు. జర్నలిస్టుల సమస్యలు -- చర్చల కేంద్రబిందువు ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది.

జర్నలిస్టులపై అక్రమ కేసులు నమోదు ఫీల్డ్ రిపోర్టర్లపై దాడులు, బెదిరింపులు తక్కువ జీతాలు, ఉద్యోగ భద్రత లోపం ప్రభుత్వ గుర్తింపు లేక ఇబ్బందులు హెల్త్ కార్డులు, ఇన్సూరెన్స్ అమలులో లోపాలు మీడియా సంస్థల యాజమాన్య ఒత్తిళ్లు సీనియర్ జర్నలిస్టులు మాట్లాడుతూ, "జర్నలిస్టు కేవలం వార్త రాయడం కాదు, సమాజానికి కళ్ళుగా, చెవులుగా పనిచేస్తాడు. అలాంటి వృత్తిని కాపాడాలి" అని స్పష్టం చేశారు.

**"జర్నలిజం బతకాలంటే జర్నలిస్టు బతకాలి"**

పలువురు ప్రసంగకర్తలు ఒకే స్వరంతో పేర్కొన్న ముఖ్యమైన విషయం:

"జర్నలిజం బతకాలంటే ముందుగా జర్నలిస్టు బతకాలి"

వారు డిమాండ్ చేసిన అంశాలు:

ప్రతి జర్నలిస్టుకు ఆరోగ్య భద్రత (హెల్త్ కార్డు)

ప్రమాద బీమా, జీవిత బీమావృద్ధాప్యంలో పెన్షన్ సౌకర్యం

జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం

ఫ్రీలాన్స్ జర్నలిస్టులకు గుర్తింపు

ఫీల్డ్ జర్నలిస్టుల కష్టాలు -- హృదయ విదారక కథనాలు

సమావేశంలో పాల్గొన్న పలువురు రిపోర్టర్లు తమ అనుభవాలను పంచుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు.

"వర్షం, ఎండ, అర్ధరాత్రి --- ఎప్పుడైనా పని చేయాల్సిందే. కానీ భద్రత లేదు, గౌరవం లేదు" అని ఒక జర్నలిస్టు ఆవేదన వ్యక్తం చేశారు. మరొకరు మాట్లాడుతూ, "ప్రజల సమస్యలు వెలుగులోకి తీసుకురావడమే మా పని. కానీ మాకే సమస్యలు పెరుగుతున్నాయి" అని అన్నారు.

సోషల్ మీడియా ప్రభావం -- నిజమైన జర్నలిజానికి సవాలు సోషల్ మీడియా విస్తరణతో తప్పుడు వార్తలు (ఫేక్ న్యూస్) పెరుగుతున్నాయని, నిజమైన జర్నలిజం విలువ తగ్గే ప్రమాదం ఉందని పలువురు ఆందోళన వ్యక్తం చేశారు. "నిజం చెప్పే మీడియాను బలపరచకపోతే సమాజం దారి తప్పుతుంది" అని హెచ్చరించారు.

**ఉద్యమ బాటలో జర్నలిస్టులు**

సమావేశం చివరగా పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు:

రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల సమస్యలపై అవగాహన కార్యక్రమాలు జిల్లాల వారీగా నిరసనలు, ధర్నాలు ప్రభుత్వానికి వినతిపత్రాలు సమర్పణ అవసరమైతే రాష్ట్ర స్థాయి భారీ ఉద్యమం

**ఏకతా నినాదాలు మారుమోగిన సభ**

"జర్నలిస్టులకు న్యాయం చేయాలి" "మీడియా స్వేచ్ఛను కాపాడాలి" "నిజానికి గొంతుకగా నిలుద్దాం" అనే నినాదాలతో సమావేశ ప్రాంగణం మారుమోగింది. ముగింపు -- పోరాటమే మార్గం ఈ సమావేశం ద్వారా ఒక విషయం స్పష్టమైంది జర్నలిస్టుల హక్కులు సాధించాలంటే పోరాటమే మార్గం ప్రజాస్వామ్యానికి అద్దం పట్టే మీడియా రంగాన్ని కాపాడేందుకు జర్నలిస్టులు ఏకమై ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.



## లాలాపేట పట్టణ ఆరోగ్య కేంద్రంలో NTPC సహకారంతో వైద్య పరికరాల పంపిణీ

నాచారం (వాయిస్ టుడే ):భారత ప్రభుత్వ బొగ్గు గనుల శాఖ మంత్రి, సికింద్రాబాద్ ఎంపీ జి కిషన్ రెడ్డి చొరవతో ఎన్టిపిసి సహకారంతో లాలాపేటలోని పట్టణ ఆరోగ్య కేంద్రంలో వైద్య పరికరాల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని వైద్య పరికరాలను ఆరోగ్య కేంద్రానికి అందజేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలో నెలకొన్న పలు సమస్యలపై వైద్యాధికారులు, సిబ్బంది, ఆశా వర్కర్లు వినతులు కేంద్రమంత్రికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బండ కార్తిక చంద్రారెడ్డి, జిల్లా అధ్యక్షులు భరత్ గౌడ్, నాయకులు నాగేశ్వర్ రెడ్డి, కనకట్ల హరి, ఉపేందర్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ ఏఐసిసి భవన్ ముట్టడిని విజయవంతం చేయాలి

**జాతీయ ప్రధాన కార్యదర్శి బాణాల అజయ్ కుమార్ పిలుపు**



హైదరాబాద్ :మార్చి 28 ( వాయిస్ టూడే): కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఎన్నికల సమయంలో బీసీ ముఖ్యమంత్రిగా ఉన్న కర్ణాటక సీఎంతో కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ 42 శాతం రిజర్వేషన్ స్థానిక సంస్థల్లో విద్యా ఉద్యోగాల్లో కల్పిస్తామని హామీ ఇచ్చి బీసీలను మోసం చేశారని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ బాణాల అజయ్ కుమార్ తెలిపారు..నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో రెండు నెలల మరణించిన సంఘటన సంఘటనలో రాష్ట్ర ప్రభుత్వం బాధితులను తప్పుదోవ పట్టిస్తూ అన్యాయం చేసింది అలాగే ఖమ్మం జిల్లా వెలుగుబట్ల గ్రామంలో భూదాన్ భూములలో రాష్ట్ర ప్రభుత్వం 2014లో భూములు కేటాయించడం జరిగింది. హైకోర్టు బాధితుల వైపు న్యాయం చేయాలని తీర్పుని ఇవ్వడం జరిగింది పేద ప్రజలకు ఇచ్చిన భూములపై చిత్తశుద్ధి లేని ఈ ప్రభుత్వం నిర్ధాశనంగా పేద ప్రజలను రోడ్డు వైపు రోడ్డు వైపుకు నెట్టువేసిందనీ ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి ఈ రెండు అంశాల పైన సిబిఐకి అప్పజెప్పాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ అరుణ్ బాబు డిమాండ్ చేశారు. ఢిల్లీలో జరగబోయే ఏఐసీసీ ముట్టడి కార్యక్రమానికి బీసీ బీసీ ప్రజలంద పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని జాతీయ ప్రధాన కార్యదర్శి బాణాలు అజయ్ కుమార్ కోరారు.



## శ్రీరామనవమి సందర్భంగా కాలనీలలో భక్తులతో కలిసి ఉత్సవాల్లో పాల్గొన్న నాయకులు

కుత్బుల్లాపూర్ మార్చ్ 28(వాయిస్ టుడే): శ్రీరామనవమి సందర్భంగా వివిధ కాలనీ, బస్తీలలో నిర్వహించిన శ్రీరామనవమి ఉత్సవాలలో పాల్గొని, అక్కడికి విచ్చేసిన భక్తులకు అభినందనలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేగల సతీష్ బాబు, రమేష్ బాబు, కృష్ణ రెడ్డి, సత్యనారాయణ, గడిల సాయి కుమార్, గురు ప్రసాద్ రావు, నరసింహ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లెనిన్ నగర్, ఉషోదయ కాలనీ ఫేజ్ వన్-శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం, ఉషోదయ కాలనీ ఫేజ్ టూ, పీఎం రెడ్డి నగర్ , శ్రీనివాస్ నగర్, చంద్రగిరి నగర్ వంటి ప్రాంతాలను సందర్శించడం జరిగింది.ద



## జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్‌కు స్థలం ఏర్పాటు చేయాలని కలెక్టర్ వినతి

కుత్బుల్లాపూర్ మార్చ్ 28(వాయిస్ టుడే ): ఇటీవల బౌరంపేట్ లో జడ్పీహెచ్ఎస్ స్కూల్ కు స్థలం ఏర్పాటు చేయాలని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ, శంభీపూర్ రాజు బౌరంపేట్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు కోరారు. వెంటనే ఎమ్మెల్సీ స్పందించి మేడ్చల్ జిల్లా కలెక్టర్ ప్రభుత్వ భూమిలో స్థలం ఏర్పాటుకు సహకరించాలని కోరుతున్న సిఫాసు లేఖను మేడ్చల్ జిల్లా కలెక్టర్ మర్యాదపూర్వకంగా కలిసి అందజేసిన బౌరంపేట్ ప్యాక్స్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, సీనియర్ నాయకులు ఎస్వి సురేందర్ రెడ్డి, సరుగారి ధర్మారెడ్డి, పల్సనూరి విష్ణువర్ధన్ రెడ్డి . ఈ సందర్భంగా కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ సమస్యను పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు.

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా శేరిలింగంపల్లిలో ఉచిత మెగా వైద్య శిబిరం




శేరిలింగంపల్లి, మార్చి 28(వాయిస్ టుడే): ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 90 రోజుల కార్యాచరణలో భాగంగా ఆరోగ్య కార్యక్రమం కింద శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని ప్రాథమిక పట్టణ ఆరోగ్య కేంద్రంలో శనివారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొని, తాజా మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తో కలిసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ, ఇలాంటి ఉచిత మెగా వైద్య శిబిరాల నిర్వహణ ఎంతో అభినందనీయమని, పరిసర ప్రాంతాల పేద ప్రజలకు ఇది ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. రోజువారీ జీవనశైలిలో ప్రజలు ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని, అలాంటి పరిస్థితుల్లో ఈ తరహా వైద్య శిబిరాలు ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఈ శిబిరంలో జనరల్ మెడిసిన్, గైనకాలజీ, చిన్నపిల్లల వైద్యం, ఆర్థోపెడిక్, చర్మ, నేత్ర, దంత, న్యూరాలజీ, ఈ.ఎన్.టి తదితర విభాగాలకు చెందిన నిపుణులైన వైద్యులు పాల్గొని ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, మందులను కూడా ఉచితంగా అందించారు. ఒకే వేదికపై 18 రకాల రక్త పరీక్షలు, బీపీ, షుగర్ పరీక్షలు, ఈసీజీ, గైనకాలజీ, ఆర్థో, ఈ.ఎన్.టి, దంత, కంటి పరీక్షలు, ఎక్స్‌రే వంటి సేవలు అందించడమే కాకుండా అర్హులైన వారికి ఉచిత కళ్లజోడులు కూడా పంపిణీ చేశారు. ఆరోగ్యం వ్యాపారంగా మారుతున్న ఈ కాలంలో సామాజిక బాధ్యతతో ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించడం గొప్ప విషయమని గాంధీ పేర్కొన్నారు. పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను ఉచితంగా అందించడం ప్రభుత్వ లక్ష్యమని, ప్రభుత్వం ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైద్యులను శాలువాలతో సన్మానించి, శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, సీజనల్ వ్యాధులు రాకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గాంధీ సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు, నాయకులు, కార్యకర్తలు, వైద్య సిబ్బంది, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## పోతగాని గోపాల్ గౌడ్ అధ్వర్యంలో అంగరంగ వైభవంగా శోభాయాత్ర

నాచారం (వాయిస్ టుడే):శ్రీరామనవమి సందర్భంగా నాచారం డివిజన్ రాఘవేంద్ర నగర్ కాలనిలో పోతగాని గోపాల్ గౌడ్ అధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగిన శోభాయాత్రకు తండోపతండాలుగా విచ్చేసిన జనసంద్రం. కనులవిందుగా కొనసాగింది యాత్రకు బిజెపి రాష్ట్రనాయకులు, ఉప్పల్ మాజీ శాసనసభ్యులు చీఖూ ప్రభాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తూళ్ళ వీరేందర్ గౌడ్ , రాష్ట్ర నాయకులు మీసాల చంద్రయ్య పాల్గొని రాములవారికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు.అడుగు అడుగున శ్రీరాములవారికి హరతులతో బ్రహ్మరథం పట్టిన మహిళలు. డప్పు చెప్పుళ్ళతో, విద్యుతదీపాల కాంతులతో , పువ్వుల అలంకరణతో బాణా సంచాతో కళాకారుల నృత్యాలతో రాఘవేంద్ర నగర్ కాలనీలోని నుండి బయలుదేరి పలు వీదులలో తిరుగుతూ రాములవారి యాత్ర ఎమీ నగర్ హనుమాన్ మందిరం వరకు ప్రతి హిందూ గర్వపడేల కొనసాగింది.యాత్రలో పాల్గొన్న ప్రతి హిందూ బంధువు గోపాల్ గౌడ్ ని అభినందిస్తూ ప్రతి సారి ఇదేవిదంగా చేయాలనీ మాపూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.కార్యక్రమంలో చెంద్రమౌళి,యోగేశ్వర్ రెడ్డి, హన్మంత్ బిరదర్,రాజిరెడ్డి, గందమళ్ళ గోపి,మోర నర్సింహారెడ్డి,రమేష్, సురేందర్, శేఖర్ గుప్తా, వేణు, క్రాంతికుమార్,సాయికిరణ్ గౌడ్,పోతగాని విజయ లక్ష్మి, మంజులవాని, కళావతి, పార్వతి, దీపికా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఉప్పల్ నియోజకవర్గం మరియు నాచారం డివిజన్ బిజెపి నాయకులు, కార్యకర్తలు,అశేష హిందూ బంధువులు,కాలనీ వాసులు, కులసంఘాలు, రామభక్తులు పాల్గొన్నారు.



## వీర హనుమాన్ విజయోత్సవ శోభాయాత్రకు ముఖ్య అతిథిగా హాజరవ్వాలని కూన శ్రీనివాస్ గౌడ్‌కి ఆహ్వాన పత్రిక అందజేసిన కమిటీ సభ్యులు

కుత్బుల్లాపూర్ మార్చ్ 28(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని జీడిమెట్ల విలేజ్ లో గల శ్రీ పాత ఆంజనేయ స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వచ్చే నెల ఏప్రిల్ రెండో తేదీ నాడు సాయంత్రం నిర్వహించే శ్రీ వీర హనుమాన్ విజయోత్సవ శోభాయాత్ర కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రావాలని షాపూర్ నగర్ లోని నివాసంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కూన శ్రీనివాస్ గౌడ్ ఆహ్వానించి కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించి ఆహ్వాన పత్రికను అందజేశారు...ఈ కార్యక్రమం కమిటీ సభ్యులు శేఖర్, కళ్యాణ్, సాయి, సందీప్, జంగారెడ్డి మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు బాలప్ప పాల్గొన్నారు.

# తెలంగాణ ఆడియాలజిస్టులు, స్పీచ్ లాంగ్వేజ్ పాథాలజిస్టుల పోస్టులకు సర్వీసు రూల్స్ రూపొందించాలి

నాచారం (వాయిస్ టుడే): తెలంగాణ ఆడియాలజిస్టులు, స్పీచ్ లాంగ్వేజ్ పాథాలజిస్టుల కోసం కొత్త రాష్ట్ర ఉపాధీన సేవా నియమాలు (స్టేట్ సబార్డినేట్ సర్వీస్ రూల్స్) రూపొందించేందుకు ప్రస్తుతం అసెంబ్లీలో చర్చించాలనీ తెలంగాణ డియాలజీసిస్టులు, స్పీచ్ లాంగ్వేజ్ పాథాలజిస్టుల సంఘం ప్రెసిడెంట్ డాక్టర్ నాగేందర్ కంకిపాటి, జనరల్ సెక్రటరీ డాక్టర్ ఇమాద్ ఖాన్ రుమాన్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వినికిడి లోపాలు, మాట, భాషా సమస్యలతో బాదపడుతున్న లక్షలాది మంది ప్రజలకు నాణ్యమైన సేవలను అందించేందుకు అర్హత కల్గిన ఆడియాలజిస్టులు, స్పీచ్ లాంగ్వేజ్ పాథాలజిస్టుల పాత్ర అత్యంత కీలకమైందన్నారు. ఈ రంగానికి సంబంధించిన ప్రభుత్వ నియామకాల్లో ఇప్పటికీ స్పష్టమైన సమకాలీన విధానాలు లేకపోవడం తీవ్ర ఆందోళన కల్గిస్తుందన్నారు. ప్రస్తుతం అమలులో ఉన్న సేవా నియమాలు 1974-2002 సంవత్సరానికి చెందిన పాత విధానాలు ఇవి ప్రస్తుత వైద్య సాంకేతిక, శిక్షణా ప్రమాణాలకు పూర్తిగా అనుకూలంగా లేవన్నారు. ఈ నియమాలు రిహాబిలిటేషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా(ఆర్సీఐ) రూపొందించిన ఆధునిక మోడల్ రిక్రూట్మెంట్ రూల్సు సరిపోవడం లేదన్నారు. దీని వల్ల అర్హతలలో గంధరగోలం, అనర్హుల నియామకాలు, సేవల నాణ్యత పడిపోవడం వంటి తీవ్రమైన సమస్యలు ఉత్పన్నమవుతున్నాయన్నారు. ఈ నేపద్యంలో తెలంగాణ ఆడియాలజిస్టులు, స్పీచ్



రిక్రూట్మెంట్ రూల్సు సరిపోవడం లేదన్నారు. దీని వల్ల అర్హతలలో గంధరగోలం, అనర్హుల నియామకాలు, సేవల నాణ్యత పడిపోవడం వంటి తీవ్రమైన సమస్యలు ఉత్పన్నమవుతున్నాయన్నారు. ఈ నేపద్యంలో తెలంగాణ ఆడియాలజిస్టులు, స్పీచ్ లాంగ్వేజ్ పాథాలజిస్టుల సంఘం ప్రభుత్వం ముందు పలు డిమాండ్లను పెడుతుందన్నారు. ప్రస్తుతం అసెంబ్లీ సమావేశాల్లోనే ఈ అంశాన్ని చర్చించాలి. ఆడియాలజీ, స్పీచ్ లాంగ్వేజ్ పాథాలజీ రంగ నిపుణులు, పరిపాలనా అధికారులతో కూడిన ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలి. అన్ని ప్రభుత్వ హాస్పిటల్స్, మెడికల్ కాలేజీలు, జిల్లా, ఏరియా హాస్పిటల్స్లో ఆర్సీఐ రిజిస్ట్రేషన్ కల్గిన అర్హత గల నిపుణులను మాత్రమే నియమించాలి. తద్వరా వినికిడి లోపాలను ప్రారంభ దశలోనే గుర్తించి సమర్థవంతమైన చికిత్సను అందించవచ్చుననీ అసోషియేషన్ అభిప్రాయపడింది. వికలాంగత శాతం తగ్గించవచ్చునన్నారు.

# భూదాన భూములను రక్షించే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే




**ప్రభుత్వం వెంటనే భూదాన యజ్ఞ బోర్డును ఏర్పాటు చేయాలి**

**మిగిలి ఉన్న వేలాది ఎకరాల భూదాన భూములను భూమిలేని, ఇళ్ళు లేని పేదలకు పంచాలి**

**మాజీ ఎంపీ సయ్యిద్ అజీజ్ పాషా విజ్ఞప్తి**

హైదరాబాద్, మార్చి 28: రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి భూదాన యజ్ఞ బోర్డు ను ఏర్పాటు చేసి మిగిలి ఉన్న వెలది ఎకరాల భూదాన భూములను భూములేని, ఇళ్ళు లేని పేదలకు పంచాలని సిపిఐ సీనియర్ నాయకులూ, మాజీ ఎంపీ సయ్యిద్ అజీజ్ పాషా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి కు విజ్ఞప్తి చేసారు. భూదాన భూములను పరి రక్షించాలని, భూదాన భూబకాసురులపై కఠిన చెర్యలు తీసుకోవాలని, భూదాన యజ్ఞ బోర్డు ను ఏర్పాటు చేసి మిగిలి ఉన్న వెలది ఎకరాల భూదాన భూములను భూములేని, ఇళ్ళు లేని నిరు పేదలకు పంపిణి చేయాలనీ డిమాండ్ చేస్తూ హైదరాబాద్, ఇందిరా పార్క్, ధర్నా చౌక్ లో శనివారం తెలంగాణ సర్వోదయ మండలి భారీ ధర్నా నిర్వహించింది. ఈ ధర్నా కు తెలంగాణ సర్వోదయ మండలి రాష్ట్ర అధ్యక్షులు ఆర్. శంకర్ నాయక్ అధ్యక్షత వహించగా సయ్యిద్ అజీజ్ పాషా ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు ఆచార్య వినోబా భావే స్వాతంత్రం అనంతరం హైదరాబాద్ రాష్ట్రంలో భూమిలేని నిరు పేద రైతులకు భూములను పంపిణి చేసేందుకు ధనిక భూస్వాముల నుండి దాదాపు లక్ష డెభై తొమ్మిది వేల ఎకరాల భూదాన భూములను సేకరించాడని, భూదాన యజ్ఞ బోర్డు ఏర్పాటు చేసి ఈ భూదాన భూములను పేదలకు పంపిణి చేయాలనీ అప్పటి రాష్ట్ర ప్రభుత్వానికి అప్పజెప్పడని గుర్తు చేసారు. అప్పటి ప్రభుత్వం కొంతనేరకే ఈ భూదాన భూములను పేదలకు పంపిణి చేసిందని, నేటికీ రాష్ట్రంలో లక్ష ఎకరాల పైగా ఇంకా ఈ భూదాన భూములు పంపిణి చేయకుండా అలాగే ఉన్నాయని, వందల ఎకరాల భూదాన భూములు ఆక్రమణలు, మోసపూరిత అమ్మకాలు జరిగి అన్యాక్రాంత మైయ్యాయని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి భూదాన భూకబ్జాదారులపై కఠిన చెర్యలు తీసుకొని, వాటిని తిరిగి స్వాధీన పరుచుకోవాలన్నారు. భూదాన్ స్ఫూర్తిని దృష్టిలో పెట్టుకొని పేదలకు చెందవలసిన భూదాన భూములను ప్రభుత్వం వెంటనే గ్రామాల్లో భూములేని నిరు పేదలకు, పట్టణాల్లో ఇళ్ళు లేని నిరు పేదలకు పంపిణి చేయాలనీ సయ్యిద్ అజీజ్ పాషా కోరారు. ఆర్. శంకర్ నాయక్ మాట్లాడుతూ పేదలకు పంపిణీ కోసం నిర్దేశించిన భూదాన భూములను అప్పటి భూదాన యజ్ఞ బోర్డు చైర్మన్ రాజేందర్ రెడ్డి వందలాది ఎకరాల భూదాన భూములలో తప్పుడు పత్రాలు సృష్టించి మోసపూరిత అమ్మకాలు జరిపాడని, వాటిని తిరిగి స్వాధీనం చేసుకొని ఆయనపై కఠిన చట్టపరమైన చెర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. గత ప్రభుత్వాల ఉదాసీనత వల్ల ఒక్క రంగారెడ్డి జిల్లాలోనే వందల ఎకరాల భూదాన భూముల్లో ఇంజనీరింగ్ కాలేజీ లు, పరిశ్రమలు, డైరీ ఫారంలు, అపార్ట్మెంట్ లు, విల్లాలు అక్రమంగా వెలిశాయని తెలిపారు. కోట్లాది రూపాయల విలువైన భూదాన భూముల అక్రమాలపై ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ విచారణ జరిపించాలని అయన డిమాండ్ చేసారు. భూదాన్ భూములు కబ్జా చేస్తే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని, అన్యాక్రాంతమైన భూదాన భూములను తిరిగి స్వాధీన పరుచుకొని వీటితోపాటు రాష్ట్రంలో మిగిలి ఉన్న భూదాన భూములను భూమిలేని పేదలకు పంపిణి చేయాలనీ అలాగే అఖిల భారత సర్వ సేవ సంఘ్ సిఫార్సు మేరకు రాష్ట్రంలో భూదాన యజ్ఞ బోర్డు ను ఏర్పాటు చేయాలనీ ఆర్. శంకర్ నాయక్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ ధర్నాలో తెలంగాణ సర్వోదయ మండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై. గిరి ప్రసాద్, , రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఖాదర్ బెగ్, నేతలు ఎస్. యాదమ్మ, రఘుపతి, షహీన్ బేగం, అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు లాలయ్య, గిరిజన సంఘాల జేఏసీ రాష్ట్ర నాయకులు జర్పుల శివ నాయక్, సోషలిస్ట్ పార్టీ అఫ్ ఇండియా యునైటెడ్ అధ్యక్షులు బి. పురుషోత్తం, ప్రధాన కార్యదర్శి ఆర్. ఝాన్సీ , జైస్వారాజ్ పార్టీ అధ్యక్షులు కాసాని శ్రీనివాస్ గౌడ్, ఏం.సి పి.ఐ కేంద్ర కమిటీ సభ్యులు తుకారాం నాయక్, వర్కర్స్ పార్టీ అధ్యక్షులు పాండురంగ చారి తదితరులు పాల్గొన్నారు.



## పహాడీనగర్‌లో సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ చైర్పర్సన్ తంగళ్ళపల్లి శ్రీవానికి వినతి

### 30వ వార్డు కౌన్సిలర్ ఎం డి.లయిక్ అహ్మద్

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో... (వాయిస్ టుడే ప్రతినిధి ):- భువనగిరి పట్టణం 30వ వార్డు పహాడీనగర్ లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని మునిసిపల్ చైర్పర్సన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ లకు 30 వ వార్డు కౌన్సిలర్ ఎం డి.లయిక్ అహ్మద్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ లయిక్ అహ్మద్ 30వ వార్డు పహాడీనగర్ లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ చైర్మన్ కు వినతిపత్రం అందజేయడం, కాలనీలో గల సమస్యల్లో భాగంగా రాబోయే వేసవికాలం దృష్టిలో ఉంచుకొని అత్యవసరంగా ఒక మినీ ట్యాంకు అవసరం ఉందని తెలిపారు. అంతేకాకుండా వివిధ గల్లీలలో మురికి కాలువలపై స్లాబు అవసరం ఉందని వారు తెలిపారు.కావున ఇట్టి పనులను అత్యవసరంగా భావించి మున్సిపల్ ఎజెండాలో చేర్చాలని,వారు చైర్ పర్సన్ ని కోరారు. ఈ కార్యక్రమంలో 31 వ వార్డు కౌన్సిలర్ సుబ్బయ్య తబస్సు షఫీక్ అహ్మద్, నాయకులు తంగళ్ళపల్లి రవికుమార్ ఎండి. సల్మాన్ ఖాన్ తదితరులు ఉన్నారు.



## నాంపల్లి కోర్టు ఎన్నికల్లో న్యాయవాదుల ఘన విజయం

**- బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా బాల్రాజ్ గౌడ్ ఎన్నిక**

**-జనరల్ సెక్రటరీగా వేణు గౌర్రె ఏకగ్రీవంతో రికార్డు**

నాంపల్లి మెట్రోపాలిటన్ క్రిమినల్ కోర్టు బార్ అసోసియేషన్ ఎన్నికలు ప్రజాస్వామ్య పద్ధతిలో త్సాహంగా ముగిశాయి. 2600 మంది న్యాయవాదులు తమ ఓటు హక్కును వినియోగించుకోగా, ఈ ఎన్నికలను కేవలం అభ్యర్థుల విజయంగా కాకుండా 'న్యాయవాదులందరి విజయం!గా నూతన కార్యవర్గం అభివర్ణించింది. అత్యంత ఉత్కంఠ భరితంగా సాగిన ఈ ఎన్నికల్లో అధ్యక్ష పదవికి పోటీ పడిన బాల్రాజ్ గౌడ్ భారీ మెజారిటీతో విజయం సాధించారు. 113 ఓట్ల అధిక్యంతో ఆయనను న్యాయవాదులు తమ సారథిగా ఎన్నురున్నారు. ఈ సందర్భంగా బాల్రాజ్ గౌడ్ మాట్లాడుతూ.. తనపై నమ్మరం ఉంచిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపాడు. వార్ అసోసియేషన్ గౌరవాన్ని కాపాడటమే కాకుండా, న్యాయవాదుల సంక్షేమం కోపం ఆహర్నితలు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మాజీ అధ్యక్షుడు రాజవర్షన్ రెడ్డి మద్దతుతో పాటు సహచర న్యాయవాదులందరి సహకారమే ఈ విజయంలో కీలకమని ఆయన పేర్కొన్నారు.



## వైభవంగా శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవ వేడుకలు

హైదరాబాద్, మార్చి 28: చైత్ర శుద్ధ నవమిని పురస్కరించుకుని శ్రీరామనవమి కళ్యాణ మహోత్సవ వేడుకలు పోల జ్యోతి , శ్రీనివాసులు దంపతుల చేతుల మీదుగా రామకృష్ణాపురంలో ని అల్కోవ్ అపార్ట్మెంట్స్‌లో శ్రీరామనవమి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. కన్నుల పండువగా నిర్వహించనున్నారు. ఈ వేడుకల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు . కళ్యాణం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు భోజన తాంబూలాలు ఏర్పాటు చేశారు. రోహిత్ కుమార్, ప్రణవి కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. గాంధీ వ్యాఖ్యతగా వ్యవహరించారు.

## రాత్రి 9గంటల వరకు సాగిన రిజిస్ట్రేషన్లు

**ప్రభుత్వ ఆదేశాలతో హనుమకొండలో పనిచేసిన ఉద్యోగులు**



కాజీపేట,వాయిస్ టుడే: ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26) మార్చి 31తో ముగియనున్న నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో రోజు రోజుకు రద్దీ పెరుగుతున్న దృశ్యా ప్రభుత్వం ఈ నెల 28, 30, 31 తేదీలలో రిజిస్ట్రేషన్ల పని వేళలను ఉదయం 9:30 గంటల నుంచి రాత్రి 8:30 గంటల వరకు పెంచిన సందర్భంగా హనుమకొండ జిల్లా రిజిస్ట్రేషన్ కార్యాలయంలో అధికారులు రాత్రి 9గంటల వరకు నిరంతరాయంగా పనిచేశారు. రాష్ట్రవ్యాప్తంగా సర్వర్లు గంటలు గంటలు మొరాయించినప్పటికి అధికారులు ఏమాత్రం నీరసించకుండా రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి వచ్చిన వారందరికి శాంతియుతంగా సమాధానం చెపుతూ సబ్ రిజిస్టర్లు రిజిస్ట్రేషన్లు పూర్తిచేశారు. ఉదయం నుంచి సర్వర్లు మొరాయించినప్పటికీ తోటి ఉద్యోగుల సహకారంతో సుమారు 150 డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్ చేసినట్టు సమాచారం.



## ఘనంగా శ్రీ సీతారాముల పట్టాభిషేకం

**- భక్తులకు అన్న సమారాధన**

కూకట్‌పల్లి, మార్చి 28(వాయిస్ టుడే): కూకట్‌పల్లి నియోజకవర్గం భరత్ నగర్ కాలనీలో శ్రీ రామ నవమి సందర్భంగా శ్రీ హరి హార క్షేత్ర దేవస్థానంలో శ్రీ సీతారామ కళ్యాణం అనంతరం నేడు పట్టాభిషేకం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చక బృందం ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం భక్తులకు దర్శనం కల్పించారు. తదుపరి భక్తులకు అన్న సమారాధన కార్యక్రమాన్ని భక్తుడు వీకే రావు మరియు ఆయన మిత్ర బృందం ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు డాక్టర్ పి. నాగిరెడ్డి, సూర్య నారాయణ మూర్తి, బిక్షపతి గౌడ్, రామకృష్ణ, జగదీష్, ఆనంద్, పీఆర్‌కే రాజు, మధుసూదన్, వెంకటేష్, శ్రీనివాస్, అనిల్ గౌడ్, గోపాల్ రెడ్డి, రాము, నాగరాజు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అనేక మంది భక్తులు హాజరై భక్తి శ్రద్ధలతో కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బోయిన్‌పల్లి మార్కెట్‌లో పారిశుద్ధ్య నిర్వహణ సరిగాలేదు: ఈటల



కంటోన్మెంట్: బోయిన్‌పల్లి మార్కెట్‌లో పారిశుద్ధ్య నిర్వహణ సరిగా లేదని మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం మార్కెట్ యార్డులో పర్యటించిన ఆయన.. చెత్తతో పేరుకుపోయిన మార్కెట్ ప్రాంగణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మార్కెట్ యార్డును డంపింగ్ యార్డుగా మార్చి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడటం సరికాదన్నారు. రోజుల తరబడి చెత్తాచెదారాన్ని మార్కెట్ యార్డులోనే ఉంచడం మూలంగా ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. శౌచాలయాలు కూడా సరిగా లేకపోవడంతో మహిళలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ సమస్యను పరిష్కరించేంత వరకు హమాలీలతో కలిసి ధర్నా కొనసాగిస్తామని ఆయన పేర్కొన్నారు.ద

## కళ్లద్దాల దుకాణంలో అగ్నిప్రమాదం

కంటోన్మెంట్ : న్యూ బోయిన్‌పల్లి సెంటర్ పాయింట్ చౌరస్తా సమీపంలోని ఓ కళ్లద్దాల దుకాణంలో అగ్నిప్రమాదం సంభవించింది. దుకాణంలో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనాస్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. ప్రమాద సమయంలో దుకాణంలో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు పరిస్థితిని పరిశీలించారు.

# 31న భగవాన్ మహావీర్ జన్మ కళ్యాణక్ మహోత్సవం

**శ్రీ జైన్ సేవా సంఘ్ మార్గదర్శక మండల్ చైర్మన్ యోగేష్ కుమార్ సింగి**



హైదరాబాద్, మార్చి 28: జైన మతంలోని శ్వేతాంబర మరియు దిగంబరలకు అత్యంత ముఖ్యమైన పండుగలలో ఒకటైన భగవాన్ మహావీరుని 2625వ జన్మదినాన్ని పురస్కరించుకుని మహావీర్ జయంతిని మార్చి 31, 2026 న హైదరాబాద్ లో ఘనంగా నిర్వహిస్తున్నామని శ్రీ జైన్ సేవా సంఘ్ మార్గదర్శక మండల్ చైర్మన్ యోగేష్ కుమార్ సింగి తెలిపారు. హైదరాబాద్ బషీర్ బాగ్, దేశోద్ధారక భవన్ లో శనివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో శ్రీ జైన్ సేవా సంఘ్ అధ్యక్షులు ఉమేష్ బాజీరెచ్చ, సీనియర్ ఉపాధ్యక్షులు కైలాష్ భండారి, ఉపాధ్యక్షులు వినోద్ ముఖాన, కార్యదర్శి విమల్ ముథ, కోశాధికారి సురేష్ సూరన, సంయుక్త కార్యదర్శి యోగేష్ సోని, ముఖ్య కన్వీనర్ లు సునీల్ కావడియా, దిలీప్ భండారి, దిలీప్ షెటియా, వర్కింగ్ కమిటీ సభ్యులు అశోక్ ముథ, మనోజ్ టాటెడ్, రాకేష్ సూరన, మహావీర్ టాటెడ్ లాతోకలసి మాట్లాడుతూ శ్రీ జైన్ సేవా సంఘ్ స్వచ్ఛంద సంస్థగా తెలంగాణలోని జైన సమాజానికి మరియు తెలంగాణ సామాన్య ప్రజానీకానికి ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు బాధితులకు సహాయం చేయడం, పేద విద్యార్థులకు ఉపకారవేతనాలు అందించడం, అలాగే వైద్య సదుపాయాలు అరుదుగా లభించే గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించడం వంటి విశేషమైన సేవలను అందిస్తుందని తెలిపారు. మహావీర్ జయంతి అనేది జైనులకు ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే అతిపెద్ద జైన పండుగ అని, జైన మత స్థాపకులు, 24వ తీర్థంకరులైన భగవాన్ మహావీరుని స్మృత్యర్థం ఈ వేడుకలు జరుగుతాయని, 2625వ భగవాన్ మహావీర్ జన్మ కళ్యాణక్ మహోత్సవాన్ని మంగళవారం, 31-03-2026న ఉదయం 10. 30 గంటలకు హైదరాబాద్‌లోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు చెప్పారు. "జీవించు మరియు జీవించనివ్వు" అనే మహత్తర ఆశయంతో మేము భగవాన్ మహావీర్ జన్మ కళ్యాణక్ మహోత్సవాన్ని పురస్కరించుకొని మార్చ్ 31 న ఉదయం 8:30 గంటలకు హైదరాబాద్‌లోని ఫీల్‌ఖానాలో ఉన్న జైన మందిరం నుండి ఒక భారీ శోభాయాత్ర ప్రారంభమవుతుందని, వేలాది మంది భక్తులతో కూడిన ఈ శోభ యాత్ర మొజంజాహి మార్కెట్ మీదుగా సాగి, ఉదయం 10:30 గంటలకు ఎగ్జిబిషన్ గ్రౌండ్ కు చేరుకుంటుందని చెప్పారు. శ్రీ జైన్ సేవా సంఘం ఆధ్వర్యంలో జరిగే ఈ వేడుకల్లో హైదరాబాద్, సికింద్రాబాద్ మరియు బోలారం నగరాల్లో నివసిస్తున్న లక్షకు పైగా జైన సమాజ ప్రజలు పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా ఆ రోజు ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో ఉచిత ఆరోగ్య పరీక్షలు, ఉచిత మాగ్నెట్ మరియు ఆక్యుప్రెషర్ శిబిరాలు, రక్తదానం మరియు ఇతర వైద్య సేవలు వంటి అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ వేడుకల్లో ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే (సనత్ నగర్) తలసాని శ్రీనివాస్ యాదవ్, తెలంగాణ రాష్ట్ర మైనారిటీల కమిషన్ సభ్యులు హిమాన్షు బాఫ్నా, విశ్వ హిందూ పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు హుకుంచంద్జీ సావ్లా పాల్గొంటారని, ప్రముఖ భక్తి గాయని గాయకులూ భక్తి పాటలను ఆలపిస్తారని, జైన సాధువులు, సాధ్వీలు, జైన ఆచార్యులు, సంతులు మరియు ఇతర ప్రముఖులు హాజరై తమ దివ్య సన్నిధిని ప్రసాదిస్తారని యోగేష్ కుమార్ సింగి తెలియజేశారు.

# సామాజిక, రాజకీయ అంశాలే కాదు..
# జర్నలిస్టులూ ప్రేమను వ్యక్తపరచొచ్చు

**కాకపోతే లోతుగా అధ్యయనం చేయాలి**
**ప్రేమాక్షరి పుస్తక ఆవిష్కరణలో సీనియర్ సంపాదకులు డా.కె. శ్రీనివాస్**

హైదరాబాద్ : మార్చి 28 (వాయిస్ టుడే) జర్నలిస్టులు కేవలం సామాజిక, రాజకీయ అంశాలే రాయాలని ఏముందని, ప్రేమ గురించి కూడా రాయవచ్చని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీ జర్నలిజం విద్యార్థులు చాటి చెప్పారని సీనియర్ సంపాదకులు డా.కె. శ్రీనివాస్ అన్నారు. జర్నలిజం విద్యార్థులు రచించిన ప్రేమాక్షరి పుస్తకావిష్కరణ వర్సిటీ నాంపల్లి క్యాంపస్‌లోని ఎన్టీఆర్ ఆడిటోరియంలో శనివారం జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన కె. శ్రీనివాస్ మాట్లాడుతూ.. జర్నలిస్టులు లోతుగా అధ్యయనం చేసి రాయాల్సిన అవసరం ఉందని తెలిపారు. క్లియర్‌గా, ఎఫెక్టీవ్‌గా చెప్పడం అవసరం అన్నారు. కేవలం రాయడం ద్వారానే కాకుండా జర్నలిస్టులు మోడ్రన్ మీడియాకు తగ్గట్లుగా తమ భావాలను స్పష్టంగా చెప్పాలన్నారు. తెలుగు వర్సిటీ జర్నలిజం విద్యార్థి మిత్రులు మంచి ప్రయత్నం చేశారని, విదేశాల్లో జర్నలిజం విద్యార్థులు వీక్లీ పేపర్, రేడియో స్టేషన్లు నడుపుతారని, మీరు ఒక పుస్తకం తేవడం అభినందనీయం అని తెలిపారు. అలాగే ఇంకా ఏదైనా బ్లాగ్ లేదా వర్సిటీ ఫేస్‌బుక్ పేజీ నింపడం, వెబ్‌సైట్ నడపడం ఆలోచించాలని సూచించారు. ఒకప్పుడు ప్రేమికుల రోజు అంటే బహిష్కరణ, బలవంతపు పెళ్లిళ్లు లాంటి నేర వార్తలు కనిపించేవని, నెమ్మదిగా అటువంటి దృక్కోణం మారుతోందని తెలిపారు. సమాజంలో ప్రేమ మీద ఉండే దృక్కోణాలను విద్యార్థులు ఈ పుస్తకం ద్వారా పరిచయం చేశారన్నారు. ప్రేమలో ఒక్కోసారి విలన్స్ ఆడవాళ్లు అన్నది ఈ పుస్తకంలో చూపారని, కానీ పేపర్లలో చూస్తుంటే మగవాళ్లే విలన్స్‌గా కనిపిస్తుంటారని తెలిపారు.



ప్రేమోన్మాదులు మగవాళ్లలో ఉంటారు కానీ, ఆడవాళ్లలో ఉండరని అన్నారు. తమకు దక్కలేదనే కోపంతో ఆడపిల్లలను చంపేసే మగవాళ్లు ఉన్నారు కానీ, మగవాడు దక్కలేదని చంపే ఆడపిల్లలు లేరని తెలిపారు.

**మరో మంచిపుస్తకంలో వస్తే రూ.15వేలు : వర్సిటీ వీసీ**

సభాధ్యక్షత వహించిన తెలుగు వర్సిటీ వీసీ ఆచార్య వెలుదండ నిత్యానందరావు మాట్లాడుతూ జర్నలిజం విద్యార్థులు ఈరోజు ఒక మంచి కార్యక్రమాన్ని చేపట్టారని కొనియాడారు. అయితే శ్రవణం, పఠనం, ఆసనం, లేఖనం.. వంటి వాటిలో మరింత ఎదగాలని సూచించారు. జర్నలిజం విద్యార్థులకు ఉపయోగపడేలా మరో మంచి పుస్తకం రాస్తే వర్సిటీ నుంచి 15 వేల రూపాయలు అందిస్తామని ప్రకటించారు. కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య కోట్ల హనుమంతరావు, శాఖాధిపతి ఆచార్య బి.హెచ్ పద్మప్రియ, డీన్‌లు విజయపాల్, వనజ, జర్నలిజం అధ్యాపకులు డా.షేక్ హసీనా, డా.షేక్ సమీర్, డా.వెంకటేశ్వర్లు, డా. గోపాల్, ఇతర శాఖల అధ్యాపకులు, ప్రేమాక్షరి సంపాదకులు కొండూరి కోటిబాబు, సహ సంపాదకులు ఎస్. కల్యాణ్ దాస్, నాగుల అంజిబాబు (ఆంజనేయులు), ప్రేమాక్షరులు కె.ప్రశాంత్, వైద్య వెంకటేశ్వర్లు, కొత్తపల్లి శ్రీనివాసు, వై.నదియా, సిరిపురం సునేహ, ఎన్.పవన్‌కుమార్, వై.శ్రీధర్; వరుణ్, రమేష్ నాయుడు,జి.శివకుమార్, వై.ప్రవీణ్, ఎన్.లవన్ కుమార్, సత్యోళ్ల ప్రభాకర్, జర్నలిజం విద్యార్థులు పసుపులేటి హరీష్, జాద అనీల్, నరేష్, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు లక్ష్మణ్‌గౌడ్, సోనియా, ఇతర శాఖల విద్యార్థులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి హరీష్ రావును కలిసిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి

**అసెంబ్లీలో తనపై నమోదు చేసిన అక్రమ మైనింగ్ కేసులపై మద్దతుగా మాట్లాడినందుకు కృతజ్ఞతలు తెలిపిన జిఎంఎస్ఆర్..**



పటాన్చెరు : అక్రమ మైనింగ్ పేరుతో తనపైన కేసులు నమోదు చేసి అర్ధరాత్రి అరెస్టు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నియంతృత్వ వైఖరిని రాష్ట్ర అసెంబ్లీలో కడిగి పారేసి.. తనకు మద్దతుగా మాట్లాడిన రాష్ట్ర మాజీ మంత్రి సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు ని శనివారం సాయంత్రం హైదరాబాదులోని ఆయన నివాసంలో పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సోదరుడు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జి ఎం ఎస్ ఆర్ మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్షాలకు ఒక న్యాయం.. అధికార పక్షానికి మరో న్యాయం అందిస్తూ.. ద్వంద వైఖరిని అవలంబిస్తుందని విమర్శించారు. బిఆర్ఎస్ పార్టీ తరఫున పటాన్చెరు నియోజకవర్గ నుండి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి హ్యాట్రిక్ విజయాన్ని జీర్ణించుకోలేని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కక్షపూరిత చర్యలకు పాల్పడుతూ అక్రమంగా కేసులు బనాయిస్తూ మానసిక వేదనకు గురిచేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిజం నిప్పులాంటిదని.. ఏదో ఒక రోజు నిజం బయటపడుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో పటాన్చెరు ప్రజలు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కి, బిఆర్ఎస్ పార్టీకి, ఎమ్మెల్యే జిఎంఆర్ నాయకత్వానికి పట్టం కట్టినప్పటికీ.. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇంకా బుద్ధి రాలేదని విమర్శించారు. తమ కుటుంబానికి సంపూర్ణ మద్దతు అందిస్తున్న బిఆర్ఎస్ పార్టీకి ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, హరి, తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసిన ఎమ్మెల్యే నాగరాజు

**100 EV బస్సులు,బస్ చార్జింగ్ స్టేషన్ మంజూరు కోసం వినతి**

కాజీపేట,వాయిస్ టుడే: తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను హైదరాబాద్‌లో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన కీలక అంశాలపై మంత్రి దృష్టికి తీసుకెళ్లుతూ వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని మున్సిపల్ కార్పొరేషన్ 3వ డివిజన్ పైడిపల్లి గ్రామ సమీపంలో సుమారు 5 ఎకరాల ప్రభుత్వ భూమి అందుబాటులో ఉందని..ఆ స్థలంలో నూతన జుం చార్జింగ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. దీనివల్ల ప్రాంతీయ రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు,పర్యావరణానికి అనుకూలమైన ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరుగుతుందని తెలిపారు. అదేవిధంగా నియోజకవర్గానికి 100 కొత్త జుం బస్సులను కేటాయించాలని మంత్రి ప్రభాకర్ గౌడ్ వద్ద విజ్ఞప్తి చేశారు. ఈ బస్సుల ద్వారా ప్రజలకు మెరుగైన,ఆధునిక రవాణా సదుపాయాలు అందుబాటులోకి వస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. కొత్తగా ఏర్పాటు చేయనున్న బస్ స్టేషన్ మరియు జుం బస్సుల నిర్వహణలో స్థానిక యువతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎమ్మెల్యే నాగరాజు స్పష్టం చేస్తూ మంత్రిని కోరారు. ఆర్టీసి సంస్థలో స్థానికులకు ఉద్యోగాలు,ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా ప్రాంతీయ అభివృద్ధి వేగవంతం అవుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ విషయాలపై మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ సానుకూలంగా స్పందిస్తూ ప్రతిపాదనలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్టు ఎమ్మెల్యే నాగరాజు తెలిపారు.

# గొప్ప దైవ భక్తుడు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్చెరు ఏపీఆర్ లో నిర్మిస్తున్న శ్రీశ్రీశ్రీ విశాలక్ష్మీ సమేత కాశీ విశ్వనాథ స్వామి, శ్రీ సీతా సమేత కోదండ రామచంద్రస్వామి ఆలయానికి 75 లక్షల భారీ విరాళం..**

**నేటి వరకు సొంత నిధులతో 210 కు పైగా దేవాలయాల నిర్మాణం..**

**ప్రతి ఒక్కరిలో భక్తి భావం , మతసామరస్యాన్ని పెంపొందించడమే మా లక్ష్యం**

**ఎమ్మెల్యే జిఎంఆర్**



పటాన్చెరు : ఒక వైపు అభివృద్ధిలో మరో వైపు ఆధ్యాత్మికలో పటాన్చెరు నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ప్రతీకగా నిలుపుతూ నేటితరం రాజకీయ నాయకులకు ఆదర్శంగా నిలుస్తున్నారు పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి. నియోజకవర్గంలో ఏ గ్రామంలోనైనా గుడి, మసీదు, చర్చి నిర్మిస్తే తన వంతు సహకారాన్ని అందిస్తూ ప్రతి ఒక్కరిలో భక్తి భావాన్ని పెంపొందిస్తున్నారు. తాజాగా..పటాన్చెరు ఏపీఆర్ లో నిర్మిస్తున్న శ్రీశ్రీశ్రీ విశాలక్ష్మీ సమేత కాశీ విశ్వనాథ స్వామి, శ్రీ సీతా సమేత కోదండ రామచంద్రస్వామి ఆలయ అభివృద్ధికి 75 లక్షల రూపాయల భారీ విరాళం అందించారు. శనివారం ఆలయంలో ఏర్పాటు చేసిన విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ఎమ్మెల్యే జిఎంఆర్ తన కుటుంబ సభ్యులతో కలిసి హాజరయ్యారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు 75 లక్షల రూపాయల విరాళానికి సంబంధించిన చెక్కులను ఆలయ కమిటీ సభ్యులకు అందించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో మతాలు వేరైనా మనుషులందరూ ఒక్కటేనని.. మానవత్వం, ప్రేమ, శాంతి, మరియు సోదరభావం మతాల మూల సూత్రమని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ ధర్మాన్ని కాపాడుకుంటూ.. పరమత సహనాన్ని పెంపొందించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ క్రమంలోనే గత 20 సంవత్సరాలుగా పటాన్చెరు నియోజకవర్గం వ్యాప్తంగా సొంత నిధులతో 210 కి పైగా దేవాలయాలు, వందకు పైనా మసీదులు, ఆశిర్ఖానాలు, 30 కి పైగా చర్చిలు నిర్మించి పరమత సహనానికి ప్రతీకగా నియోజకవర్గాన్ని తీర్చిదిద్దినట్లు తెలిపారు..

దైవం పట్ల అచంచల విశ్వాసం, నిష్కామ కర్మ, మరియు క్రమశిక్షణతో కూడిన జీవనం ప్రతి ఒక్కరిలో భక్తి భావాన్ని పెంచుతాయని అన్నారు. కుల, మత, వర్గ విభేదాలను మర్చిపోయి, మానవుడిగా ప్రతి ఒక్కరూ సన్మార్గాన్ని అనుసరించడమే నిజమైన భక్తి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి గూడెం యాదమ్మ మహిపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు శంకర్ యాదవ్, మెట్టు కుమార్ యాదవ్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, వెంకట్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, చిన్న మధు, ప్రభాకర్, సందీప్ రెడ్డి, అశోక్, వెంకటేష్, రాజు, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ వేదికపై ఢిల్లీలో మరోసారి విరాజిల్లిన నిర్మల్ జిల్లా ఖ్యాతి

**ఢిల్లీ వేదికగా జిల్లాకు రెండు ప్రతిష్టాత్మక స్కోచ్ అవార్డులు.**

**అధికారులతో కలసి అవార్డు ను స్వీకరించిన కలెక్టర్ అభిలాష అభినవ్**

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మార్చ్ 28: నిర్మల్ జిల్లా జాతీయ వేదికపై మరోసారి ఖ్యాతి విరాజిల్లింది. జిల్లాకు రెండు ప్రతిష్టాత్మక స్కోచ్ అవార్డులు దక్కాయి. వివిధ జిల్లా శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన వినూత్న కార్యక్రమాలకు అవార్డ్ లు నిర్మల్ జిల్లా సొంతం చేసుకుంది. ఢిల్లీ వేదికగా జరిగిన ఈ అవార్డులను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, సంబంధిత శాఖలతో కలిసి స్వీకరించారు. నిర్మల్ జిల్లాకే తలమాణికమైన కొయ్య బొమ్మల పరిరక్షణ, చారిత్రాత్మక వారసత్వాన్ని భావితరాలకు అందించాలనే సంకల్పంతో.. కొయ్య బొమ్మల తయారీకి ఉపయోగించే పొనికి కర్రల పెంపకం కోసం ఏర్పాటు చేసిన పొనికి వనానికి గాను లభించిన జాతీయస్థాయి స్కోచ్ అవార్డును జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి విజయలక్ష్మితో కలిసి స్వీకరించారు. జిల్లాలో అమ్మరక్షిత అనే వినూత్న కార్యక్రమం ద్వారా మాతృత్వ మరణాలు తగ్గించినందుకు లభించిన మరో స్కోచ్ అవార్డును వైద్యరోగ్య శాఖ అధికారి రాజేందర్ తో కలిసి కలెక్టర్ స్వీకరించారు. అవార్డు స్వీకరణ అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, మరోసారి జిల్లాకు జాతీయ వేదికలో అవార్డు రావడం ఎంతో గొప్ప విషయమని పేర్కొన్నారు. అధికారుల ఉత్తమ పనితీరుతో ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేసి, అవార్డు సాధనలో కృషి చేసిన అధికారులు అందరికీ ఈ సందర్భంగా కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు.



## నిర్మల్ మినీ ట్యాంక్ బండ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ అభివృద్ధి కొరకు ప్రాంతాన్ని పరిశీలించిన మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పల గణేష్ చక్రవర్తి

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మార్చ్ 28: నిర్మల్ జిల్లా కేంద్రంలోని మినీ ట్యాంక్ బండ్ వద్దగల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారీ కాంస్య విగ్రహం చుట్టూ గల పరిసరా ప్రాణాలను మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పల గణేష్ చక్రవర్తి పరిశీలించారు ఏప్రిల్ 14 న జరగబోయే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల వరకు మినీ ట్యాంక్ బండ్ వద్ద అంబేద్కర్ విగ్రహం అభివృద్ధి పనులకు టైల్స్, గ్రీల్స్, రేలింగ్, ఐమాస్ లైట్లు, స్ట్రీట్ లైట్లు, సీసీ కెమెరాలు, వాటర్ ప్లాంటేషన్, ఏర్పాటు చేస్తామని. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం చుట్టూ ఉన్నటు వంటి వాహన పార్కింగ్ ఫుట్ పాత్ షాప్,లను తొలగిస్తాననిఎ మరియు ఇక్కడ పర్మినెంట్ గా పోలీస్ పీకేటింగ్ను ఏర్పాటు చేపిస్తామని తెలిపారు. ఏప్రిల్ 14 న జరగబోయే అంబేద్కర్ జయంతి సందర్భంగా ముందే పనులను పూర్తి చేసేందుకు అంబేద్కర్ విగ్రహం చుట్టూ ఉన్నటువంటి అపరిశుభ్రతను తొలగించి సర్వాం సుందరంగా తీర్చి దిద్దుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డి ఈ, కౌన్సిలర్ కత్తి నరేందర్, మాజీ కౌన్సిలర్లు ఎలుగు సుధాకర్, కొండ శ్రీధర్, దళిత సంఘాల ఐక్యవేదిక జిల్లా నాయకులు కుంటోల్ల వెంకటస్వామి, ఎలుమల రాజేశ్వర్, ముడుసు సత్యనారాయణ, కొంతం మురలీధర్, రంజిత్ కుమార్,సూర్యకాంత్ కాంబ్లే ఆకుల రమేష్, మాధస్తు భూమేష్, దొనగరి లక్ష్మణ్ మట్ట గంగాధర్, బక్కూరి రవీందర్, ఈరోల పురుషోత్తం, సంద ప్రసాద్ లు తదితరులు పాల్గొన్నారు.




## నిర్మల్‌లో బంద్ విజయవంతం

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మార్చ్ 28: నిర్మల్‌లో గత కొద్ది కాలంగా నిర్మల్ లో హిందువులపై జరుగుతున్న వరుస దాడులకు నిరసనగా,నిన్న డా. సంతోష్ రాజ్ పై జరిగిన దాడికి సంబంధించి నిందితులను కఠినంగా శిక్షించాలని బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి బంద్ కు పిలుపునివ్వడం జరిగింది. నేడు స్వచ్ఛందంగా బంద్ కు సహకరించిన ప్రజలకు, వ్యాపార నిర్వాహకులకు బీజేపీ సీనియర్ నాయకులు రావుల రాంనాథ్ ధన్యవాదాలు తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ గతంలో ఎన్నో సార్లు హిందువులపై దాడులు జరిగినప్పటికీ ఏ ఒక్కరిపై కూడా చర్యలు తీసుకోక పోవడం అమానుషం అని అన్నారు. ముఖ్యంగా మొన్న డా.సంతోష్ రాజ్ పై జరిగిన దాడి, పట్టణంలోని లక్ష్మి మెడికల్ ముందర కారులో వెళ్తున్న హిందూ కుటుంబ పై దాడి, గతంలో భైంసా లో కేటీఆర్ పర్యటన సందర్భంగా కేటీ ర్ గో బ్యాక్ అంటూ ప్లకార్డులతో నినాదాలు చేసిన హనుమాన్ స్వాములపై 307 కేసులు పెట్టడం ఇలాంటి వరుస ఘటనలు జరగడం పట్ల బీజేపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో నేడు బంద్ కు పిలుపునిచ్చారు. పోలీసులు తమ వైఖరిని మార్చుకొని, అన్ని వర్గాల ప్రజలను సమానంగా చూడాలని కోరారు. బంద్ కు సహకరించిన వ్యాపార సంఘాలకు, ప్రజలకు బీజేపీ నాయకులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు, పట్టణ కౌన్సిలర్లు, పట్టణ బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అమరావతికి చట్టబద్ధత కల్పించే తీర్మానంపై శాసనసభలో యార్లగడ్డ వెంకట్రావు



కృష్ణా జిల్లా-గన్నవరం(వాయిస్ టుడే): ఆంధ్రప్రదేశ్ శాసనసభలో రాజధాని అమరావతి చట్టబద్ధత బిల్లుపై జరిగిన చర్చలో గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. 2019లో అమరావతి రాజధాని శంకుస్థాపన జరిగిన సమయంలో తాను అమెరికాలో ఉండి మరీ పత్రిక ప్రకటన ఇచ్చానని గుర్తు చేసుకున్నారు. తన రాజకీయ ప్రస్థానం, గత ప్రభుత్వంలో ఎదుర్కొన్న పరిస్థితులను ఈ సందర్భంగా వివరించారు. తాను గతంలో తెలుగుదేశం పార్టీ సానుభూతిపరుడిగా ఉన్నప్పటికీ, కొన్ని పరిస్థితుల ప్రభావంతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లాల్సి వచ్చిందని, అయితే అక్కడ ఇంతటి దుర్మార్గమైన రాజకీయాలు ఉంటాయని తాను ఊహించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తనను అమెరికా నుంచి పిలిపించి, ఒక నియోజకవర్గం అని చెప్పి చివరకు గన్నవరంలో నాన్-లోకల్ అభ్యర్థిగా పోటీ చేయించారని ఆయన పేర్కొన్నారు. రాజధాని విషయంలో గత ప్రభుత్వ వైఖరిని తప్పుబడుతూ, అప్పట్లో కొడాలి నాని వంటి వారి ఉదాసీనత వల్ల తాను మొట్టమొదటిసారిగా జగన్మోహన్ రెడ్డితో విభేదించాల్సి వచ్చిందని చెప్పారు. అమరావతి కోసం జరిగిన మీటింగ్‌లో తాను ఓడిపోయి ఉన్నా సరే, రాజధాని పక్షాన గళం విప్పానని, క్యారెక్టర్ ఉన్న రాజకీయ నాయకుడిగా తాను నిలబడ్డానని స్పష్టం చేశారు. అమరావతి కేవలం ఒక నగరం కాదని, అదొక భావోద్వేగమని పేర్కొంటూ, దానికి ఉన్న చారిత్రక నేపథ్యాన్ని వివరించారు. ధరణికోట, పంచారామాల్లో ఒకటైన అమరలింగేశ్వర స్వామి క్షేత్రం, గౌతమ బుద్ధుడు మరియు వర్ధమాన మహావీరుడు సంచరించిన పవిత్ర ప్రాంతమని కొనియాడారు. శాతవాహనులు, ఇక్ష్వాకులు, కోట వంశీయుల పాలనలో ఇది వైభవంగా వెలిగిందని, తక్షశిల మరియు నలంద విశ్వవిద్యాలయాలకు దీటుగా ధాన్యకటక విశ్వవిద్యాలయం ఇక్కడ విదేశీ విద్యార్థులకు విద్యను అందించిందని గుర్తు చేశారు. రాబోయే 30-40 ఏళ్లలో అమరావతి మళ్ళీ ఆ స్థాయికి చేరుకుంటుందని తాను బలంగా నమ్ముతున్నానని చెప్పారు.

ప్రస్తుత డిజిటల్ యుగంలో కూడా ఛాట్ జీపీటీ వంటి సెర్చ్ ఇంజన్లలో ఆంధ్రప్రదేశ్ రాజధాని అని వెతికితే ఇంకా మూడు రాజధానులనే చూపిస్తోందని, ఈ అయోమయాన్ని తొలగించడానికైనా అమరావతికి చట్టబద్ధత కల్పించడం అత్యవసరమని ఆయన సభ దృష్టికి తెచ్చారు. చంద్రబాబు నాయుడు మైక్రోసాఫ్ట్ వంటి సంస్థలను తెచ్చి హైదరాబాద్ రూపురేఖలు మార్చారని కొనియాడారు. పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో ఒక ముఖ్యమంత్రి స్థాయిలో ఉండి బిల్ గేట్స్ లాంటి వారితో చర్చలు జరిపి ఐటీని తీసుకురావడం సామాన్యమైన విషయం కాదని, ఇప్పుడు లోకేష్ చొరవతో గూగుల్ వంటి సంస్థలు విశాఖకు వస్తున్నాయని పేర్కొన్నారు. జగన్మోహన్ రెడ్డి పాలన కేవలం విధ్వంసకరంగా సాగిందని దుయ్యబట్టారు. రాజధానుల మార్పు, ప్రతిపక్షాలను అణచివేయడంపైనే ఆయన దృష్టి ఉందని విమర్శించారు. కేడిసిసి బ్యాంకు చైర్మన్‌గా తాను ఆదాయాన్ని పెంచినప్పటికీ, నిబంధనలకు విరుద్ధంగా లోన్లు ఇవ్వమని ఐఏఎస్ అధికారులతో ఒత్తిడి చేయించారని, దానికి లొంగనందుకే తనను తొలగించారని ఆరోపించారు. చివరకు తన కోసం 3000 కిలోమీటర్లు పాదయాత్ర చేసిన స్వంత చెల్లికే న్యాయం చేయని వ్యక్తి, ఈ రాజధానికి ఏం న్యాయం చేస్తాడని ప్రశ్నించారు. మాట తప్పను, మడమ తిప్పను అని చెప్పి వంద సార్లు మాట మార్చారని, చివరకు అమరావతి విషయంలో ప్రజలే ఆయనకు ప్రతిపక్ష హోదా కూడా లేకుండా తీర్పు ఇచ్చారని ఎద్దేవా చేశారు. అమరావతి భవిష్యత్తులో వాషింగ్టన్, న్యూయార్క్, శాన్ ఫ్రాన్సిస్కో వంటి నగరాల స్థాయిలో అభివృద్ధి చెంది యువతకు ఉపాధి కల్పిస్తుందని ఆకాంక్షిస్తూ తన ప్రసంగాన్ని ముగించారు.



## డ్రైనేజీ వ్యవస్థ లేక కాలనీ ప్రజలు సతమతం

**మాజీ కౌన్సిలర్ బాలగోని వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రెష్ యాదవ్‌కి వినతి పత్రం అందజేత**

**పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చిన తోటకూర వజ్రెష్ యాదవ్.**

**హర్షం వ్యక్తం చేసిన కాలనీవాసులు.**

ఘట్కేసర్, వాయిస్ టుడే న్యూస్,మర్చి 28 : ఘట్కేసర్ సర్కిల్ అన్నోజిగూడ లో గల డాక్టర్ ప్రకాష్ రావు నగర్ 10వ వార్డు వెల్ఫేర్ అసోసియేషన్ లో డ్రైనేజీ అవుట్ లెట్లు లేక కాలనీ వాసులు నానా తిప్పలు పడుతున్నారు. కాలనీ మాజీ కౌన్సిలర్ బాలగోని వెంకటేష్ గౌడ్ కు కాలనీ అధ్యక్ష, కార్యదర్శులు విన్నవించుకోగా కాలనీ లోని పలు సమస్యల పరిష్కార దిశగా శనివారం రోజు ఉదయం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రెష్ యాదవ్ ని మాజీ కౌన్సిలర్ బాలగోని వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో కాలనీవాసులతో పెద్ద సంఖ్యలో ఆయన స్వగృహం బోడుప్పల్లో మర్యాదపూర్వకంగా కలిసి కాలనీలోని డ్రైనేజీ వ్యవస్థ తో పాటు సిసి రోడ్ల నిర్మాణం, ఇంటింటికి మంచినీటి నల్ల కలెక్షన్లు, కాలనీ కమ్యూనిటీ హాల్, పిల్లలకు, పెద్దలకు వెసులుబాటుగా పార్క్ పలు సమస్యలను విన్నవించడం జరిగింది. తోటకూర వజ్రెష్ యాదవ్ సానుకూలంగా స్పందించి త్వరలో మీ కాలనీ లోని సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బాలగోని వెంకటేష్ గౌడ్, ప్రెసిడెంట్ కె.సూర్యకాంత్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ సురేందర్ రావు. జనరల్ సెక్రెటరీ సొల్లేటి రఘు, ఊట్కూరి వెంకటేష్, జాయింట్ సెక్రెటరీ పి. తిరుమలయ్య, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఏ. అభిషేక్, ఏం. ఆనంద్ బాబు, పి. ఆనంద్ కుమార్, ట్రెజరర్ సిహెచ్. వెంకటేశ్వర్లు, అడ్వైజర్ చలపతిరావు, సిహెచ్. ప్రసాద్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ పి. శేఖర్ బాబు, ఎం. రాజు రెడ్డి, కాలనీ సభ్యులు జగన్, మనిధర్, ప్రశాంత్ కుమార్, రాజు, గడ్డం రాజు, ముత్యాలు, సమ్మయ్య, శోభన్ బాబు, ఎల్లయ్య తదితరులు కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## క్రికెట్ పోటీలో సత్తా చాటిన చరణ్, మణి



మక్తల్ మార్చ్ 28 వాయిస్ టుడే ప్రతినిధి: మక్తల్ మినీ స్టేడియంలో ఎ.ఖ క్రికెట్ అకాడమీ ఎ/హ జూనియర్ కంట్రీ క్లబ్ ఇరుజట్ల మధ్య మ్యాచ్ లో జూనియర్ కంట్రీ క్లబ్ కు చెందిన చరణ్ అసమాన క్రీడా ప్రతిభను కనబరిచి 52 బంతులకు గాను 103 పరుగులు చేసినట్లు కంట్రీ క్లబ్ ఫౌండర్ లక్ష్మి నారాయణ తెలిపారు. 14 బాల్స్ లో 25 పరుగులు చేసి బౌలింగ్ లో 5-1-8-3 మణి వర్ధన్ కు బెస్ట్ ఆల్ రౌండ్ గా మెడల్ తో సన్మానించగా.. చిన్నతనములో మంచి క్రీడ స్ఫూర్తి , క్రీడా ప్రతిభను కనబరిచి నందుకు కంట్రీ క్లబ్ ఫౌండర్ లక్ష్మీనారాయణ చరణ్ మణి వర్ధన్ కు మెడల్ తో ఘనంగా సన్మానించడం జరిగింది. చరణ్ , మణి వర్ధన్ భవిష్యత్తులో మరెన్నో విజయాలను కైవసం చేసుకుని, ఈ ప్రాంత పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని అన్నారు. ఇందుకు కృషిచేసిన కోచ్ వలియోద్దీన్ ని జూనియర్ కంట్రీ క్లబ్ ఫౌండర్ లక్ష్మీనారాయణ,మక్తల్ ప్రాంత ప్రజలు అభినందించారు.

## నృత్యాన్ని వేదిక ప్రభావితం చేస్తుంది

### నృత్యానికి, స్థలానికి మధ్య సంబంధాన్ని విశ్లేషించిన డాక్టర్ మల్లాది సంప్రీతి



పటాన్ చెరు (వాయిస్ టుడే) : నృత్యం యొక్క శారీరక సౌందర్యం నిర్మిత రూపంతో లోతుగా ముడిపడి ఉందని, ఇక్కడ వేదిక కొలతలు, అనుభవపూర్వక అమరికలు ప్రదర్శనను గణనీయంగా ప్రభావితం చేస్తాయని వివిధ రంగాలలో నిష్ణాతురాలు, కళాకారిణి డాక్టర్ సంప్రీతి మల్లాది వెల్లడించారు. హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జీఎస్ హెచ్ఎస్)లోని లలిత, ప్రదర్శన కళల విభాగం ఆధ్వర్యంలో 'అంతరిక్షంలోనా లేక వేదికపైనా? భారతీయ నర్తకుల ప్రదేశాల ప్రతిధ్వనులను అన్వేషించడం' అనే అంశంపై శనివారం ఆమె ఆతిథ్య ఉపన్యాసం చేశారు. తన ఉపన్యాసంలో, డాక్టర్ మల్లాది భారతీయ ప్రదర్శన సంప్రదాయాలపై తాను చేసిన విస్తృత పరిశోధన ఆధారంగా, నృత్యానికి, స్థలానికి మధ్య పరిణామం చెందుతున్న సంబంధాన్ని విశ్లేషించారు. ప్రాదేశిక సందర్భాలు శారీరక అభ్యాసాలను ఎలా రూపొందిస్తాయో, వాటిచే ఎలా ప్రభావితమవుతాయో ఆమె వివరించారు. ఈ క్రమంలో, వేదిక గురించిన సాంప్రదాయ అవగాహనను మించిన ఒక దృక్కోణాన్ని ఆమె అందించారు. వాస్తుపరమైన స్థలాలు చట్టబద్ధతను కల్పించే శక్తులుగా పనిచేస్తాయని, చారిత్రాత్మకంగా, నృత్యం, ప్రాదేశిక రూపకల్పనల సమ్మేళనం వాస్తుశాస్త్ర పరిణామంలో అంతర్భాగంగా ఉందని డాక్టర్ మల్లాది పేర్కొన్నారు. నృత్యం, ప్రదేశానికి సంబంధించిన భావనాత్మక, సాహిత్యపరమైన వ్యాఖ్యానాలు, జీవన, తాత్కాలిక ఆచరణలతో నిరంతరం సంభాషిస్తూనే ఉన్నాయన్నారు. ఇవి తరచుగా సంస్థాగత, ప్రభుత్వ ప్రయోజనాలతో ముడిపడి, వాటిచే నియంత్రించబడతాయని పేర్కొన్నారు. ప్రొసీనియం వేదిక దూరం, దృశ్యమానత, హావభావాలను పునర్ నిర్వచించినట్టే, సాంప్రదాయ సభలు కూడా ప్రదర్శకులను, ప్రదర్శనలను తీర్చిదిద్దిన సాంస్కృతిక సంరక్షకులుగా వాటి పాత్రను డాక్టర్ మల్లాది మరింతగా వివరించారు. ఈ చర్చను డిజిటల్ యుగానికి విస్తరిస్తూ, నేటి దృశ్యమానత అనేది అల్గారిథమిక్ విస్తరణ, దృశ్య ఆకర్షణ, పునరావృతమయ్యే స్వభావం, ప్లాట్ ఫామ్ సౌందర్యం వంటి వాటిచే ఎక్కువగా నియంత్రించబడుతోందని, తత్ఫలితంగా కొన్ని అత్యంత స్పష్టంగా కనిపిస్తుండగా, మరికొన్ని అట్టడుగున ఉండిపోతున్నాయని ఆమె గమనించారు. ఈ కార్యక్రమాన్ని లలిత, ప్రదర్శన కళల విభాగం సమన్వయకర్త డాక్టర్ వై. లలిత సింధూరి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధ్యాపకులు, విద్యార్థులు ఆఫ్ లైన్, ఆన్ లైన్ (హైబ్రిడ్) పద్ధతిలో చురుకుగా పాల్గొన్నారు. ఇది ప్రదర్శన, ప్రాదేశిక అధ్యయనాల సంగమంతో బలమైన విద్యాపరమైన అనుబంధాన్ని ప్రతిబింబించింది.

## ప్రాణాలను కాపాడే 'అరైవ్ అలైవ్' అవగాహన కార్యక్రమం



సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా మార్చి-28 వాయిస్ టుడే : అరైవ్ అలైవ్' ప్రచారంలో భాగంగా, సుల్తానాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మోటార్ సైకిల్ నడిపే వారికి, ఆటో డ్రైవర్లకు ప్రయాణికులకు ట్రాఫిక్ నియమ నిబంధనల గురించి సీఐ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ సుబ్బారెడ్డి మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలు తగ్గించడానికి రాత్రి వేళల్లో తాగి వాహనాలు నడపడం వల్ల జరిగే మరణాలు సంభవిస్తాయని, మద్యం తాగి వాహనాలు నడపద్దని అన్నారు. మద్యం వాహనం నడిపి ప్రాణాలు కోల్పోకుండా క్షేమంగా ఇంటికి చేరుకునేలా చూడడం తనిఖీలు జరిమాణాలు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు పెంచి నిబంధనలు అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం వంటివి జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ సుబ్బారెడ్డి ఎస్ఐ చంద్రకుమార్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఉడిత్యాలలో అంగన్వాడి చిన్నారులకు దుస్తుల పంపిణీ

మహబూబ్నగర్ జిల్లా మార్చ్ 28 (వాయిస్ టుడే): జడ్చర్ల / బాలానగర్ మండలంలోని ఉడిత్యాల గ్రామంలో శనివారం మహిళా సంఘం ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్రంలో విద్యార్థులకు దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సువర్ణ, ముఖ్యఅతిథిగా హాజరయ్యారు అనంతరం చిన్నారులకు దుస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు చక్కెర శ్రీధర్ గౌడ్, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# బుద్ధ వనం సందర్శించిన ప్రపంచ బౌద్ధ శాంతి సదస్సు ప్రతినిధులు

నాగార్జునసాగర్, మార్చి, 28 (వాయిస్‌టుడే): నాగార్జునసాగర్‌లోని బుద్ధవనాన్ని శనివారం నాడు ప్రపంచ బౌద్ధ శాంతి సదస్సు ప్రతినిధులు సందర్శించారు. హైదరాబాదులో నిర్వహించిన ప్రపంచ బౌద్ధ శాంతి సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన శ్రీలంక బుద్ధ శాసన మత సాంస్కృతిక శాఖ మంత్రి హెనిడుమ సునీల్ సెనెవి విజయ విహార్ అతివృహానికి చేరుకోగా మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య, టూరిజం హోటల్స్ జనరల్ మేనేజర్ నాదన్, మిర్యాలగూడ డి. ఎస్. పి రాజశేఖర్ రాజు తదితరులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం 22 దేశాలకు చెందిన ప్రొఫెసర్లు, బౌద్ధ భిక్షువులు, బౌద్ధ నిపుణులు బుద్ధవనం చేరుకోగా ప్రపంచ బౌద్ధ శాంతి సదస్సు ప్రతినిధులకు టిబెట్ సంప్రదాయ పద్ధతిలో వాయిద్యాలతో స్వాగతం పలికారు. బుద్ధ వనములో బుద్ధుని పాదాల వద్ద పుష్పాంజలు ఘటించిన అనంతరం మహాస్తూపం లోని ధ్యాన మందిరంలో బుద్ధ జ్యోతులను వెలిగించిన అనంతరం పలు దేశాలకు చెందిన బౌద్ధ సంప్రదాయ పద్ధతిలో చాటింగ్ చేస్తూ ధ్యానం చేశారు. అనంతరం తెలంగాణ టూరిజం లాంచీలో నాగార్జునకొండ మ్యూజియం చేరుకోగా మ్యూజియం క్యూరేటర్ కమలహాసన్ ఈ బృందానికి ఘనంగా స్వాగతం పలికారు.నాగార్జున కొండపై పునర్ నిర్మించిన అశ్వమేధ యజ్ఞశాల, గౌతమ బుద్ధుని ధాతువులు లభ్యమైన మహాస్తూపము, శ్రీలంక దేశానికి సంబంధించిన సింహల విహారము ను సందర్శించారు. నాగార్జునకొండ మ్యూజియంలో



నాగార్జునకొండ మ్యూజియం లో బుద్ధ ధాతువులను దర్శనం చేసుకుని వందనం చేసుకున్నారు. వీరికి స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ నాగార్జునసాగర్ ప్రాజెక్టు,నాగార్జున కొండ, బుద్ధవనం విశేషాలను వివరించారు. ఈ సందర్భంగా శ్రీలంక మంత్రి హెనిడుమ సునీల్ సెనేవి మాట్లాడుతూ ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా నెలకొని ఉన్న యుద్ధ వాతావరణం లో తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ బుద్ధవనం నిర్వహించిన సదస్సు ద్వారా ప్రపంచానికి శాంతి సందేశాన్ని ఇవ్వడం ఆ సదస్సులో తాను పాల్గొనడం నిజముగా తనకెంతో సంతృప్తిని ఇచ్చిందన్నారు. యుద్ధ సమయంలో ఇటువంటి శాంతి సదస్సులు నిర్వహించడం మంచి పరిణామం అన్నారు. భారతదేశానికి శ్రీలంకకు గతంలోనే మైత్రి సంబంధాలు ఉన్నాయని వాటిని భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని ఆయన తెలిపారు. ప్రముఖ బౌద్ధ గురువు వియత్నాం బౌద్ధ సంఘం ఉపాధ్యక్షులు తోచ్ నట్, గగనమాలిక్ ఆధ్వర్యంలో బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య చెరువతో ఇటువంటి శాంతి సదస్సు ద్వారా భవిష్యత్తులో ఎంతో మార్పు రాగలదని ఆకాంక్షించారు. వీరితోపాటు ఆంధ్రప్రదేశ్ టూరిజం మాజీ సీ ఎం డి.,బుద్ధవనం గైడర్ చెన్నూరు ఆంజనేయ రెడ్డి, తెలంగాణ టూరిజం ఏజీఎం జంగయ్య, పెద్ద ఊర తాసిల్దార్ శ్రీదేవి, బుద్ధవనం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శాసన, ఎస్టేట్ మేనేజర్ రవిచంద్ర, బుద్ధవనం ఆర్ట్స్ మరియు ప్రమోషన్స్ మేనేజర్ శ్యామసుందర్రావు తదితరులు ఉన్నారు. ప్రపంచ బౌద్ధ శాంతి సదస్సు ప్రతినిధుల సాగర్ సందర్శన సందర్భంగా సాగర్ సిఐ శ్రీను నాయక్, హాలియా సీఐ సతీష్ ల ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాట్లను చేశారు.

# ఉపాధి హామీ పనుల కల్పనలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమవుతోంది

సిరిసిల్ల జిల్లాలో సగటున 50 రోజులు కూడా పనులు కల్పించలేకపోయారు.

బడ్జెట్లో ఈ పథకానికి రూ.95,692 కోట్లను కేటాయించాం.

ప్రతి ఒక్కరికీ 125 రోజులు పని కల్పించండి.

రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్.




**సిరిసిల్ల జిల్లా అంకిరెడ్డిపల్లె, ముస్తాబాద్ లో అంతర్గత రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన కేంద్ర మంత్రి**

రాజన్న సిరిసిల్ల జిల్లా, మార్చి 28 (వాయిస్ టుడే) ఏటా 125 రోజుల పాటు పని కల్పించాలనే లక్ష్యంతో కేంద్రం లోని నరేంద్రమోదీ ప్రభుత్వం వీబీజీ రామ్ జీ పథకాన్ని తీసుకొచ్చినా, తెలంగాణలో ఆశించిన విధంగా పని దినాలు కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమవుతోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. సిరిసిల్ల జిల్లాలో 92 వేల జాబ్ కార్డులుంటే సగటున 50 రోజులలోపు మాత్రమే పని కల్పిస్తున్నారని చెప్పారు. ప్రతి ఒక్కరికి ఏటా 125 రోజుల పని కల్పించేలా ఈ పథకాన్ని అమలు చేయాలని అధికారులను కోరారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఈరోజు సిరిసిల్ల జిల్లా లోని తంగళ్లపల్లి, ముస్తాబాద్ మండలాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. తంగళ్లపల్లి మండలం అంకిరెడ్డి పల్లె గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పథకం కింద మంజూరైన రూ.25 లక్షలతో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ముస్తాబాద్ లో రూ.10 లక్షల నిధులతో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అంతకుముందు అంకిరెడ్డిపల్లెలో ఛత్రపతి శివాజీ మహారాజ్ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ, దేశ వ్యాప్తంగా శ్రీరామనవమి ఉత్సవాలను ధార్మిక చింతనతో నిర్వహించుకోవడం సంతోషంగా ఉంది. ఏ గ్రామం వెళ్లినా, ఏ ఆలయం వెళ్లినా సీతారామచంద్ర స్వామి కళ్యాణ వేడుకలతో కళకళలాడాయి. ఈరోజు తంగళ్లపల్లి మండలంలోని అంకిరెడ్డిపల్లె గ్రామంలో రూ.25 లక్షల నిధులతో, ముస్తాబాద్ అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉంది. జాతీయ ఉపాధి హామీ పథకం కింద గత ఏడాది నా పార్లమెంట్ నియోజకవర్గంలో 32 కోట్ల 13 లక్షల రూపాయలు ఖర్చు చేసి రోడ్లను నిర్మించినం. మొత్తంగా చూస్తే ఇప్పటి వరకు దాదాపు 700 కోట్ల రూపాయల నిధులను మన పార్లమెంట్ పరిధిలో ఖర్చు చేసినం. ఈసారి ( 2026-27) కేంద్ర బడ్జెట్లో జాతీయ ఉపాధి హామీ పథకం స్థానంలో తీసుకొచ్చిన వీబీ- జి రామ్ జి పథకానికి 95 వేల 692 కోట్లను కేటాయించినం. గ్రామీణా భివృద్ధి శాఖ బడ్జెట్ లో ఈ ఒక్క పథకానికే 40 శాతం నిధులు కేటాయించినం. మన తెలంగాణ విషయానికొస్తే... ఈ పథకం కింద 3 వేల కోట్లకుపైగా నిధులు వచ్చే అవకాశముంది అన్నారు.



## పర్మిషన్‌లు లేకుండానే అడ్డగోలుగా గ్రానైట్ క్వారీల దోపిడి

అనుమతులు లేకుండానే నిర్వహణ

జిల్లా మైనింగ్ అధికారుల ఉదాసీనత

తక్షణమే చర్యలు తీసుకోవాలి: సామాజిక ఉద్యమ కారుడు శ్రీనివాస్

కరీంనగర్,మార్చి 28(వాయిస్ టుడే): జిల్లా పరిధిలో నడుస్తున్న గ్రానైట్ క్వారీల యజమానులు అనుమతులు లేకుండా క్వారీల తవ్వకాలు చేపట్టడం వల్ల ప్రభుత్వ ఖజానాకు రావాల్సిన రాబడి కోల్పోతుంది అని సామాజిక ఉద్యమ కారుడు నాగని శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ జిల్లా పరిధిలో ఉన్న కొత్తపల్లి మండలం ఎలగందల్ గ్రామ పరిధిలోని క్వారీల లీజు గడువులు ముగిసినా కూడా జిల్లా మైనింగ్ అధికారుల ఉదాసీనత, నిర్లక్ష్యం వల్ల అనుమతులు లేకుండానే క్వారీ యాజమాన్యాలు తవ్వకాలు చేపడుతున్నా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం అనుమానాలకు తావిస్తుందని తెలిపారు.జిల్లా మైనింగ్ అధికారులు ఎలాంటి అనుమతులు లేవని చెబుతూ ఆర్టీఐ ద్వారా తెలుపుతూ, క్వారీల నిర్వహణకు అనధికార అనుమతులు ఇస్తున్నారని ఆయన మండిపడ్డారు.ఇప్పటికైనా గ్రామంలో నడుస్తున్న అనుమతులు లేని క్వారీలపై తగు చర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు.



## డ్రైవర్ల కంటిచూపే ప్రయాణ భద్రతకు కీలకం

కమిషనర్ గౌష్ ఆలం

గంగాధర,మార్చి 28(వాయిస్ టుడే): రోడ్డు ప్రమాదాల నివారణలో డ్రైవర్ల కంటిచూపు అత్యంత కీలకమని పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం పేర్కొన్నారు.కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రోడ్డు భద్రతా కార్యక్రమాల్లో భాగంగా గంగాధర మండలం మధురానగర్ గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు.ఈ శిబిరాన్ని కమిషనర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైవర్లు తమ ఆరోగ్యంపై, ముఖ్యంగా కంటి చూపుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. సరైన చూపు లేకపోవడం వల్ల ప్రమాదాల అవకాశాలు పెరుగుతాయని,క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవడం ద్వారా తమతో పాటు ప్రయాణికుల ప్రాణాలను కూడా రక్షించవచ్చన్నారు.ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమం లక్ష్యమని తెలిపారు. నిపుణులైన వైద్యులు డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించి,అవసరమైన వారికి మందులు అందజేశారు.అలాగే తగిన జాగ్రత్తలు,సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రూరల్ ఏసీపీ విజయ్‌కుమార్,చొప్పదండి సీఐ ప్రదీప్‌కుమార్,మోటార్ వాహన పరిశీలకులు రవికుమార్,రజిని,ఎంపీడీవో రాము,తహశీల్దార్ రజిత,గంగాధర, చొప్పదండి పరిధిలోని పోలీస్ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు,సేవా సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు

## రవీందర్ సింగ్ మంత్రి పొన్నంపై చేసిన ఆరోపణలు సత్యదూరం: వైద్యుల అంజన్ కుమార్



కరీంనగర,మార్చి 28(వాయిస్ టుడే): పచ్చకామెర్లోనికి లోకమంతా పచ్చగానే కనిపిస్తుంది అన్న చందంగా ఈ రోజు అవినీతి పరులు కూడ నీతి మంతులుగా వాఖ్యలు చేయడం చాలా విడ్డూరం అని 26 వ డివిజన్ కార్పోరేటర్,కరీంనగర్ కార్పోరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ మండి పడ్డారు. యూఐడిఎఫ్ నిధుల టెండర్లు రద్దు చేయబడ్డాయని,వాటిలో మా మంత్రి పొన్నం ప్రభాకర్ పేరు ఉచ్చరిస్తూ ఆనవసరపు ఆరోపణలు చేస్తున్న మాజీ మేయర్ సర్దార్ రవీంధర్ సింగ్ పై పత్రిక ప్రకటన ద్వారా వైద్యుల అంజన్ కుమార్ ధ్వజమెత్తారు.గత రెండు మూడు రోజులుగా పత్రికల్లో యుఐడిఎఫ్ నిధులు రద్దు చేయబడ్డాయని ఆరోపణలతోవస్తున్న వార్తలు పూర్తిగా అవాస్తవం అని వెల్లడించారు.మాజీ మేయర్ సర్దార్ రవీంధర్ సింగ్ మా మంత్రి పొన్నం ప్రభాకర్ పై అనవసరపు ఆరోపణలు చేయడం మానుకోవాలని హెచ్చరించారు.సంబంధిత నిధులకు సంబంధించి,వాటి పనుల టెండర్లకు సంబంధించి మంత్రికి ఎలాంటి సంబంధం లేదని వెల్లడించారు. నిధులను రద్దు చేయమని,టెండర్లను క్యాన్సల్ చేయాలని మా మంత్రి ఎక్కడా చెప్పలేదని అన్నారు. నూతనంగా వీలినం చెందిన గ్రామాల డివిజన్ల అభివృద్ధి చెందాలని, నిధులను వినియోగించుకోవాలని తెలిపారే తప్పా ఎక్కడ వీటికి వ్యతిరేక స్వరం వినిపించలేదని తెలిపారు.పలువురు కార్పోరేటర్లు తమ డివిజన్ల అభివృద్ధి కొరకు ఆర్జీలు పెట్టుకోవాలని,వాటిని వినియోగం చేస్కోవాలని సూచనలు చేశారని తెలిపారుఅనవసరమైన రాద్ధాంతం చేస్తూ,మంత్రి పొన్నం ప్రభాకర్ పేరును ఉచ్చరిస్తూ అనవసరపు ఆరోపణలు చేస్తున్నారని నిప్పులు చెరిగారు.సర్దార్ రవీంధర్ సింగ్ మీ ప్రవర్తన మార్చుకో,మా మంత్రిపై అనవసరపు ఆరోపణలు చేస్తే ఊరుకోమని హెచ్చరించారు. సెక్యులర్ పార్టీలో ఉండి మొన్నటి మేయర్ ఎన్నికలో నీ పాత్ర,నీ ప్రమేయం నగర ప్రజలందరికీ తెలుసని మండి పడ్డారు.మీరు ఏ రకంగా మద్దతు తెలిపి బీజేపితో కుమ్మక్కైయ్యారో నగర ప్రజలందరికీ తెలుసని, చర్చించుకుంటున్నారని ధ్వజమెత్తారు.మీరు చేసిన సైలెంట్ రాజకీయం ప్రజలకు తెలుసు అన్నారు.



## టెక్స్టైల్ పార్క్ లో కుట్టు శిక్షణ, స్కూల్ యూనిఫాం క్లాత్ తయారీ యూనిట్ల పరిశీలన

తంగళ్ళపల్లి, మార్చి 28 (వాయిస్ టుడే) కుట్టు శిక్షణ ను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. చేనేత జౌళి శాఖ ఆధ్వర్యంలో తంగళ్ళపల్లి మండలం లోని టెక్స్టైల్ పార్కు లో జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన మహిళ లకు కుట్టు శిక్షణ కొనసాగుతుండగా, కలెక్టర్ శనివారం పరిశీలించారు. కుట్టు శిక్షణ పొందుతున్న మహిళ లతో మాట్లాడారు.ఎక్కడి నుంచి వచ్చారు. ఎన్ని రోజులుగా శిక్షణ పొందుతున్నారు శిక్షణ లో ఏ ఏ మెలుకువలు అందిస్తు న్నారు. అనే అంశాలపై కలెక్టర్ ఆరా తీశారు.అనంతరం కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. చేనేత జౌళి శాఖ ఆధ్వర్యంలో అందించే శిక్షణను మహిళలు సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి పొందాలని సూచిం చారు. శిక్షణ లో అందించిన మెలకువ లు యూనిఫాంలు, డ్రెస్సులు, ఇతర క్లాత్ ఉత్పత్తుల తయారీ లో వినియో గించాలని పేర్కొన్నారు. ఆర్థికంగా రాణించి మిగతా వారికి ఆదర్శంగా నిలువాలని కలెక్టర్ ఆకాంక్షించారు. టెక్స్టైల్ పార్కు లోని పలు యూనిట్ల లో ప్రభుత్వ విద్యాలయాల విద్యార్థు లకు అందించే స్కూల్ యూనిఫామ్ క్లాత్ మరమగ్గా లపై సిద్ధమవుతుండగా కలెక్టర్ అధికారుల తో కలిసి పరిశీలిం చారు. ఉత్పత్తి ఎప్పటి వరకు పూర్తవు తుంది.ఎప్పటిలోగా సిద్ధం చేసి విద్యార్థులకు అందిస్తారని అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. త్వరి తగతిన లక్ష్యం పూర్తి చేయాలని, యూనిఫాం లు కుట్టించి విద్యార్థులకు అందించే ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. పరిశీలన లో చేనేత జౌళి శాఖ ఏడీ సంతోష్, తహసీల్దార్ విజయ ప్రకాశ్ రావు, ఎంపీఓ మీర్జా, చేనేత జౌళి శాఖ అధికారి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.




## సుల్తానాబాద్‌లో పారిశుద్ధ్య ప్రత్యేక డ్రైవ్

సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా మార్చి-28 వాయిస్ టుడే : సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా తొంభై తొమ్మిది రోజుల యాక్షన్ ప్లాన్ ఏడవ వార్డులో పారిశుధ్య ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి మున్సిపల్ ఛైర్మన్ బిరుదు రాధాకృష్ణ మున్సిపల్ వైస్ ఛైర్మన్ అంతటి పుష్పలత మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ లు పాల్గొని,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ పరిశుభ్రతను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని తెలిపారు. ప్రజలు తమ పరిసరాలను శుభ్రంగా ఉంచాలని, మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని సూచించారు. స్థానిక ప్రజలు కూడా పాల్గొని పరిసరాలను శుభ్రపరిచారు. పట్టణ అభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ ఈర్ల స్వరూప శేఖర్, గాజుల రాజ మల్లయ్య, కందునూరి సమతా కుమార్, గరిగే శోభారాణి శ్రీనివాస్, బాకం సాయికుమార్, ఉట్ల వరప్రసాద్, చింతల రాజు, టీకే ప్రభాకర్, కల్వల శంకరమ్మ, అమిరిశెట్టి శ్రావణి రాకేష్, సిద్ధ తిరుపతి, వేగోళం పద్మ అబ్బయ్య గౌడ్, గాదాసు మంజుల రవీందర్, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు..

## వచ్చే నెల 7వ తేదీన కోడెల పంపిణీ

అందుబాటులో 300 కోడెలు.

ఉమ్మడి కరీంనగర్, పరిసర జిల్లాల చిన్న, సన్నకారు రైతులు దరఖాస్తు చేసుకోవాలి

రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్



రాజన్న సిరిసిల్ల, మార్చి 28 (వాయిస్ టుడే): వచ్చే నెల (ఏప్రిల్)7వ తేదీన వేములవాడ పరిధి తిప్పాపూర్ లోని వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి సంబంధించిన తిప్పాపూర్ లోని గోశాలలో కోడెలను పంపిణీ చేయనున్నట్లు కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఒక ప్రకటనలో తెలిపారు. వేములవాడ తిప్పాపూర్ గోశాలలోని మధ్యస్థం నుంచి పెద్దగా ఉన్న 300 కోడెలు మంగళవారం ఉదయం 07.00 గంటలకు పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాతో పాటు ఉమ్మడి కరీంనగర్ జిల్లా, పరిసర జిల్లాల రైతులు అర్హులని స్పష్టం చేశారు. కోడెల కోసం 1.5 నుంచి 5 ఎకరాల వరకు సాగు భూమి ఉన్న సన్నకారు, చిన్నకారు రైతులు అర్హులని, వారు వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హులైన రైతులు పట్టాదారు పాస్ బుక్, తమ సమీప మండల వ్యవసాయ అధికారి/ ఏఈఓ నుంచి ధ్రువపత్రం, ఆధార్ కార్డ్ మొదలగు సంబంధిత ధ్రువ పత్రాలతో ఈ వెబ్సైట్ https://rajannasircilla.telangana.gov.inలో తమ వివరాలు నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న రైతులు దానికి సంబంధించిన పత్రాలతో వచ్చే నెల (ఏప్రిల్ ) 7వ తేదీన మంగళవారం ఉదయం 07.00 గంటలకు వేములవాడ పరిధిలోని తిప్పాపూర్ గోశాలకు కోడెల కోసం రావాలని తెలిపారు. అర్హులైన రైతులకు మాత్రమే జియో ట్యాగింగ్ కలిగి ఉన్న కోడెలను పంపిణీ చేయనున్నామని కలెక్టర్ స్పష్టం చేశారు. జియో ట్యాగింగ్ ఉన్న కోడెలు, వెబ్సైట్ లో రైతుల వివరాలు నమోదు చేయడంతో జీవాలు పక్కదారి పట్టే అవకాశం ఉండదని, భవిష్యత్తులో వాటి సంరక్షణను పరిశీలించవచ్చని స్పష్టం చేశారు. కోడెలను తీసుకువెళ్లే రైతులు వాటి సంరక్షణ బాధ్యతను సక్రమంగా పక్కాగా చూసుకోవాలని సూచించారు. పక్కదారి పట్టినట్లు తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ గరిమ అగ్రవాల్ హెచ్చరించారు.ం




## ఆశ వర్కర్లను అక్రమ అరెస్టులు చేయడం అన్యాయం

అరెస్టులు, నిర్బంధాల తో ఉద్యమాలను ఆపలేరు.

ఆశ వర్కర్ల పట్ల ప్రభుత్వానికి చిత్త శుద్ధి ఉంటే వెంటనే వారి సమస్యలను పరిష్కరించాలి.

సిఐటియు రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి కోడం రమణ డిమాండ్.

సిరిసిల్ల, మార్చి 28 (వాయిస్ టుడే) ఆశ వర్కర్ల న్యాయమైన డిమాండ్ల ను పరిష్కరించాలని శనివారం రోజు మార్చి 28 న ఆశా వర్కర్ల చలో హైదరాబాద్ ఇందిరాపార్క్ మహాధర్న ను భగ్నం చేయాలని జిల్లా వ్యాప్తంగా పోలీసులు ఆశా వర్కర్లను అక్రమంగా ముందస్తు అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్ల లో నిర్బంధించడాన్ని సిఐటియు రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి కోడం రమణ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా అక్రమంగా పోలీసులు అరెస్టు చేసిన సిరిసిల్లలోని సుందరయ్య నగర్, అంబేద్కర్ నగర్ పిఎచ్సి ల ఆశా వర్కర్లను పోలీస్ స్టేషన్ లో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల జరుగుతున్న ఈ సందర్భంగా ప్రభుత్వం ఎన్నికల ముందు కాంగ్రెస్ అధికారంలో కి వస్తే ఆశా వర్కర్ల కి నెలకి 18 వేల రూపాయల ఫిక్స్ వేతనాన్ని ఇస్తామని,పని భద్రత కల్పిస్తామని అనేక హామీలు ఇవ్వడం జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి 27 నెలలు అవుతున్న ఏ ఒక్క హామీని అమలు చేయలేదని ఆశాలకు రావలసిన పారితోషకాలు కూడా సకాలంలో ఇవ్వకుండా అన్యాయం చేస్తుందని మండిపడ్డారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒకవైపు ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికి నిరసన, ధర్నా తెలియజేసే హక్కు కల్పిస్తున్నామని చెబుతూనే మరోవైపు శాంతియుతంగా తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని హైదరాబాద్ ఇందిరాపార్క్ ధర్నాకు వెళుతున్న ఆశా వర్కర్లను పోలీసుల చేత నిర్బంధించడం అన్యాయం అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వానికి ఆశ వర్కర్ల పైన చిత్తశుద్ధి ఉంటే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో ఆశ వర్కర్లకు ఇచ్చిన హామీల కోసం బడ్జెట్ కేటాయించాలని లేకుంటే రానున్న రోజుల్లో పోరాటాలు, ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అరెస్ట్ అయిన వారి లో లావణ్య , చంద్రకళ,రజిత,నిర్మల , మమత,లక్ష్మి ,గీత,స్వప్న , జ్యోతి , బాలలక్ష్మి , అనిత తదితరులు ఉన్నారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మనసేత్రం
హైదరాబాద్
ఆదివారం 29 మార్చి 2026



## రాజీ మార్గమే రాజమార్గం

**న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్**

సిరిసిల్ల, మార్చి 28 (వాయిస్ టుడే) ప్రజలకు సత్వర న్యాయం అందించా లనే లక్ష్యం తో నిర్వహించిన ఈ లోక్ అదాలత్ కు జిల్లా లోని పలు కోర్టుల పరిధి లోని కేసులు పెద్ద ఎత్తున తీసుకురాగా, బాధితులు, పక్షాలు ఉత్సాహం గా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా జడ్జి పి.నీరజ ముఖ్య అతిథిగా హాజరై లోక్ అదాలత్ ప్రాముఖ్యతను వివరించారు. కేసులను దీర్ఘకాలం కోర్టుల్లో సాగించకుండా పరస్పర ఒప్పందంతో త్వరగా పరిష్కరించుకోవడం వల్ల సమయం, ఖర్చు రెండూ ఆదా అవుతాయని ఆమె తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ లోక్ అదాలత్ లో పోక్సో కోర్టు జడ్జి రాధికా జైస్వాల్, సీనియర్ సివిల్ జడ్జి పి. లక్ష్మణ చారి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్ రావు, లోక్ అదాలత్ సభ్యులు చింతోజు భాస్కర్, ఏఎస్పీ చంద్రయ్య తదితరులు పాల్గొని కేసుల పరిష్కారంలో చురుకైన పాత్ర పోషించారు.జిల్లాలోని వివిధ కోర్టులకు సంబంధించిన సివిల్, క్రిమినల్, మోటార్ వెహికల్, బ్యాంకింగ్, కుటుంబ వివాదాలు వంటి పలు రకాల కేసులను లోక్ అదాలత్ పరిధిలోకి తీసుకువచ్చి పరస్పర సమ్మతితో పరిష్కరించేందుకు కృషి చేశారు. ప్రత్యేకంగా చిన్నచిన్న వివాదాలు, పరిహార కేసులు వేగంగా పరిష్కారం కావడం వల్ల బాధితులు సంతృప్తి వ్యక్తం చేశారు.



## పలు జిల్లాల నుండి బస్సుల సంఖ్య పెంచాలి ప్రభుత్వం విప్ అది శ్రీనివాస్

వేములవాడ, మార్చి 28 (వాయిస్ టుడే) తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ కమిటీ హాల్ 1 లో ఆర్టీసీ సమస్యల పై మూడవ రోజు ఉమ్మడి కరీంనగర్ ఆదిలాబాద్, కరీంనగర్ , ఖమ్మం జిల్లాల ప్రజా ప్రతినిధుల తో మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన, నిర్వహించిన ముఖాముఖి సమావేశం లో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.దక్షిణ కాశీ గా పేరు గాంచిన వేములవాడ కి అన్ని జిల్లాల నుండి కనెక్టివిటీ పెంచేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ , మంత్రి పొన్నం ప్రభాకర్ నీ కోరారు. వేములవాడ కి సిరిసిల్ల కోరుట్ల ,జగిత్యాల, మెట్పల్లి డిపో లో నుండి బస్సుల సంఖ్య పెంచాలని సూచించారు.వేములవాడ పరిధి లోని బస్ స్టేషన్లు అభివృద్ధి చేయాలని కోరారు.కథలాపూర్ మండలం రాజారాం తండా, కథలాపూర్ కొనపూర్ వరకు , గంభీర్ పూర్ వరకు వస్తున్న బస్సు లను మోత్కురావు పేట, గోవిందారశీ వరకు సర్వీసులు పెంచాలని కోరారు.చందుర్తి నుండి మర్రిమడ్ల వరకు బస్సులు నడపాలని కోరారు. మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో వేములవాడ నుండి బాంబే కి ప్రారంభమైన బస్సుల వల్ల ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. మేడిపల్లి మండల కేంద్రంలో ఉన్న బస్ స్టేషన్ లో టాయిలెట్స్ నిర్మించాలని సూచించారు.

## హనుమాన్ జయంతి సందర్బంగా గౌరారంలో బండ్ల ప్రదక్షిణ, రథోత్సవం

**శుక్రవారం కుస్తీ పోటీలు నిర్వహణ**
**సర్పంచ్ లోకినేని హనుమంతరావు**



పిట్లం, మార్చి 28: ఉమ్మడి నిజామాబాద్ జిల్లా బ్యూరో (వాయిస్ టుడే) : హనుమాన్ జయంతిని పురస్కరించుకుని కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని గౌరారం గ్రామంలో గురువారం రోజు గ్రామదేవతలకు ప్రత్యేక బండ్ల ప్రదక్షిణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు గ్రామ సర్పంచ్ లోకినేని హనుమంతరావు తెలిపారు. అదేవిధంగా గురువారం రాత్రి గ్రామంలో రథోత్సవ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం రోజున గ్రామంలో కుస్తీ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. వివిధ ప్రాంతాల నుంచి మల్లయోధులు పెద్ద సంఖ్యలో పాల్గొని పోటీలను విజయవంతం చేయాలని సర్పంచ్ కోరారు. గ్రామ పెద్దలు, యువకులు, ఉత్సవ కమిటీ సభ్యుల సహకారంతో కార్యక్రమాలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు.



## రజక సంఘం ఆధ్వర్యంలో నేతలకు సత్కారం



కరీంనగర్,మార్చి28(వాయిస్ టుడే): నగరంలోని గోదాంగడ్డలో రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి,నగరపాలక సంస్థ డిప్యూటీమేయర్గా బాధ్యతలు చేపట్టిన మాజీ మేయర్ వై. సునీల్ రావును సంఘం సభ్యులు శాలువా కప్పి,పూలమాలలతో సత్కరించి అభినందనలు తెలిపారు.ప్రజలకు సేవ చేసే దిశగా ఆయన చేపడుతున్న కార్యక్రమాలను సంఘం ప్రతినిధులు ప్రశంసించారు.మున్సిపల్ కార్పొరేటర్గా బాధ్యతలు స్వీకరించిన పొన్నంలక్ష్మి--మొండయ్య దంపతులను కూడా ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు.ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని,అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సంఘం నాయకులు కోరారు.ఈ సందర్భంగా మాట్లాడిన నేతలు,ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ నగర అభివృద్ధికి కట్టుబడి ఉంటామని తెలిపారు.రజక సంఘం అభ్యున్నతికి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.ఈకార్యక్రమంలో రజక సంఘం పెద్దలు,యువకులు, మహిళా సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజల ప్రాణాలు పోతున్నాయి అన్నా పట్టించుకోరా?

**డంపింగ్ యార్డ్ వలన చుట్టుపక్కల ప్రకృతి మొత్తం దెబ్బతింటుంది.**

**చుట్టుపక్కల గ్రామాల్లో ప్రజలు నివసించే పరిస్థితి ఉండదు.**

### డంపింగ్ యార్డ్ రద్దు కోరుతూ రిలే నిరాహార దీక్ష చేస్తున్న శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపిన సబ్బని వెంకట్ అనంతరం డంపింగ్ యార్డ్ పరిశీలన



హుజురాబాద్ మార్చి 28 (వాయిస్ టుడే) : హుజురాబాద్ మండలం సిర్సపల్లి గ్రామంలో ఏర్పాటు చేస్తున్న డంపింగ్ యార్డ్ రద్దు చేయాలని కోరుతూ అఖిలపక్షం ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో రిలే నిరాహార దీక్షలు చేస్తున్న శిబిరాన్ని ప్రముఖ సామాజికవేత్త సబ్బని వెంకట్ పాల్గొని వారికి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా వెంకట్ మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గం ప్రజల ప్రాణాలు పోతున్నాయి అన్న పట్టించుకునే నాయకులే లేరని విమర్శించారు. హుజురాబాద్ నియోజకవర్గం ప్రజలు మాజీ ప్రజా ప్రతినిధులకు, ప్రజా ప్రతినిధులకు అవకాశం కల్పించి మంత్రులుగా ఎమ్మెల్యేలుగా గెలిపించుకున్న హుజురాబాద్ నియోజకవర్గానికి అభివృద్ధి చేయడంలో విఫలమయ్యారని ఉత్త తెలంగాణ జిల్లాలకు సంబంధించిన చెత్తను తీసుకురావడం లో విజయం సాధించారని విమర్శించారు. ఇప్పటికైనా జిల్లా కాంగ్రెస్ పార్టీ మంత్రులు, స్థానిక ఎమ్మెల్యే సీఎం దృష్టికి తీసుకెళ్లి ఇక్కడ ఏర్పాటు చేయబోయే డంపింగ్ యార్డ్ ను వేరే చోటుకు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో రాబోయే ప్రజాక్షేత్రంలో ప్రజలు వారికి తగిన గుణపాఠం చెప్తారని సబ్బాని హెచ్చరించారు.

స్థానిక విలేకరులతో కలిసి డంపింగ్ యార్డ్ పరిశీలన

మండల కేంద్రంలోని సిర్సపల్లి గ్రామంలో ఏర్పాటు చేస్తున్నటువంటి డంపింగ్ యార్డ్ ను ఆయన ప్రత్యక్షంగా వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హుజరాబాద్ మండలానికి సంబంధించిన చెత్తని తీసుకొచ్చి మూడు నాలుగు ఎకరాల్లో ఖాళీస్తేనే పరిస్థితి దారుణంగా ఉందని, అలాంటిది ఉత్తర తెలంగాణ జిల్లాల అయినటువంటి వరంగల్, సిద్దిపేట, కరీంనగర్ ఉమ్మడి జిల్లాల నుండి సేకరించిన చెత్తను తీసుకొచ్చి ఇక్కడ కాలిస్తే చుట్టుపక్కల 20 నుండి 30 కిలోమీటర్ల లోపు ప్రజలు ఇళ్లల్లో నివసించే పరిస్థితి ఉంటుందని ప్రశ్నించారు. ప్లాస్టిక్ ను కలిస్తే దాని నుండి వచ్చే పొగ వల్లన ఊపిరితిత్తుల క్యాన్సర్, చర్మ వ్యాధులు వ్యాప్తి చెంది చుట్టుపక్క గ్రామాల్లో ప్రజలు నివసించలేని భయంకరమైన పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం నివాస ప్రాంతాలకు దూరంగా ప్రభుత్వ స్థలాన్ని గుర్తించి ఈ యొక్క డంపింగ్ యార్డ్ ను అక్కడికి తరలించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రభుత్వ మెగా వైద్య శిబిరం

జమ్మికుంట మార్చి 28 (వాయిస్ టుడే): తెలంగాణ ప్రభుత్వ 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా జిల్లా కలెక్టరు మరియు జిల్లా వైద్యారోగ్య శాఖధికారి ఆదేశాల మేరకు శనివారం రోజు జమ్మికుంట మండలం వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిణి డాక్టర్ వరుణ ఆధ్వర్యంలో మెగా స్పెషలిస్ట్ ఆరోగ్య వైద్య శిబిరం నిర్వహించడం జరిగినది. ఈ మెగా వైద్య శిబిరంనకు ముఖ్య అతిథి గా వావిలాల గ్రామ సర్పంచ్ కొండా అర్జున్ హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించినారు. ఈ వైద్య శిబిరాన్ని ఉద్దేశించి సర్పంచ్ కొండా అర్జున్ మరియు డాక్టర్ వరుణ మరియు హెల్త్ ఎడ్యుకేటరు మోహన్ రెడ్డి మాట్లాడుతూ, కరీంనగర్ నుండి వచ్చిన ఆరు రకాల వైద్యుల సేవలు ఉపయోగించు కోవాలని వైద్య శిబిరానికి వచ్చిన ప్రజలకు సూచించారు. ఎముకల,డెంటల్, కండ్ల, ప్రిడియాటిక్స్, గైనాకలజీ మరియు జనరల్ మెడిసిన్ లకు సంబందించిన ఆరోగ్య సమస్యలు ఉన్న వారు వైద్యులకు చూపించుకొని, పరీక్షలు చేయించుకోవాలని ప్రజలకు తెలియ జేసినారు. ఆరోగ్య పట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలన్నారు. హెల్త్ ఎడ్యుకేటరు మోహన్ రెడ్డి మాట్లాడుతూ, ఎండ తీవ్రతలవల్ల ఉష్ణో గ్రతలు పెరిగి ప్రజలు వడ దెబ్బకు గురయే అవకాశం ఉన్నందువల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండి, తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ వేసవి కాలంలో తెలుపు రంగు కాటన్ దుస్తులు ధరించాలని, తలకి టోపీ, రూమలు ధరించాలని, రోజుకి మూడు నుండి ఐదు లీటర్లల మంచి నీరు త్రాగాలని, ఎండలేని సమయంలో వ్యవసాయ, ఉపాధి హామీ పనులు చేసుకోవాలని, డి హై డ్రెషన్ కాకుండా ఉండేందుకు ఓ ఆర్ యస్ ద్రావనాలను తీసుకోవాలని ప్రజలకు, గ్రామస్తులకు సూచించిన్నారు. ఈ మెగా వైద్య శిబిరంలో 155 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి,ఉచిత మందులు పంపిణీ చేయడం జరిగినది. 37 మందికి ల్యాబ్ పరీక్షలు చేసి, వారి రక్త నమూనాలను సేకరించి, పరీక్షల నిమిత్తం టి హబ్ కి పంపించడం జరిగినది. ఈ కార్యక్రమంలో వావిలాల గ్రామ సర్పంచ్ కొండా అర్జున్, వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిణి డాక్టర్ వరుణ, హెల్త్ ఎడ్యుకేటరు మోహన్ రెడ్డి, ఉప సర్పంచ్ సతీష్, హెల్త్ సూపర్ వైజర్స్ అరుణ, సదానందం, స్పెషలిస్ట్ డాక్టర్స్, ల్యాబ్ టెక్నీషియన్ రామకృష్ణ, ఫార్మసిస్టు రాజశ్రీధర్ రావు, నర్సింగ్ ఆఫీసర్ సాయికుమార్, ఏఎన్ఎం లు రమ, కవిత, హైమావతి, రజిత, సంధ్యారాణి, పంచాయతీ సెక్రటరీ రాజు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్లను గృహప్రవేశాలకు సిద్ధం చేయాలి

**లబ్ధిదారుల సమస్యలు పరిష్కరించాలి**

**జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా**

**నుస్తులాపూర్ లో ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన**

తిమ్మాపూర్,మార్చి28(వాయిస్ టుడే):ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకంలో భాగంగా ప్రారంభించిన ఇండ్లను పూర్తిచేసుకుని గృహప్రవేశాలకు సిద్ధమయ్యేలా చూడాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. లబ్ధిదారులు తుమ్మనవేణ రజిత,కుంటు రాధతో మాట్లాడారు.ఇంటి నిర్మాణానికి ఇప్పటివరకు అయిన ఖర్చు, ప్రభుత్వం నుండి వచ్చిన బిల్లులు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు.గృహ నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసుకొని పూర్తి లబ్ధి పొందాలని సూచించారు.ఈ సందర్భంగా హౌసింగ్, పంచాయతీరాజ్ అధికారులతో మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు త్వరితగతిన పూర్తి చేసుకునేలా లబ్ధిదారులను ప్రోత్సహించాలని అన్నారు. వారికి ఏమైనా సమస్యలు ఉన్నట్లయితేపరిష్కరించాలని అన్నారు.ఇండ్ల నిర్మాణానికి ఇసుక సరఫరాలో ఇబ్బందులు రాకుండా చూడాలని ఎంపీడీవోను ఆదేశించారు. మోడల్ గ్రామాలు,మొదటి మొదటి దఫాలో ఎంపికైన లబ్ధిదారుల ఇండ్లు నూరు శాతం పూర్తయ్యేలా చూడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్టు సంచాలకులు శ్రీనివాస్,డి.ఈ వెంకటరమణ, ఏ.ఈ శ్రీజ,ఎంపీడీవో మల్హోత్రా,తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## బిజెపి పాలిత రాష్ట్రాల్లో పెట్రోల్ డీజిల్ ధరలు ఎందుకు తగ్గడం లేదు..?

**జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మల్యాల సుజిత్ కుమార్**



కరీంనగర్,మార్చ్ 28(వాయిస్ టుడే): పెట్రోల్ డీజిల్ ధరలపై ఎక్సైజ్ సుంకాన్ని తగ్గిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం అట్టహాసంగా ప్రకటించుకుని,మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం చేసుకుని బిజెపి కార్యకర్తలతో చప్పట్లు కొట్టించుకొని తర్వాత ఆ సుంకం తగ్గినటువంటి ఆ యొక్క లబ్ధిని వాహనదారులకు అందించడం లేదు.బీజేపీ పాలిత రాష్ట్రాల్లో కూడా యధావిధిగా అవేదారుల కొనసాగుతూ ఉండడం విడ్డూరం. గతంలో మన్మోహన్ సింగ్ గారు ప్రధానిగా ఉన్నప్పుడు బ్యారెల్ క్రూడ్ ఆయిల్ ధర 120 డాలర్లకు చేరినప్పటికీ అప్పుడు లీటర్ పెట్రోల్ 60 రూపాయలు డీజిలు 56 కి ఇచ్చిన రోజులు ఉండేవి తర్వాత నరేంద్ర మోడీ ప్రధాని అయిన తర్వాత క్రూడ్ ఆయిల్ ధర 45 డాలర్లకు వచ్చినప్పటికీ కూడా నరేంద్ర మోడీ ఏ రోజు కూడా పెట్రోల్ ధరలు డీజిల్ ధరలు 90 దాటి 120 రూపాయలకు కూడా చేరిన సందర్భం దేశంలో చూశాము.ఇప్పుడు కూడా బీజేపీ పాలిత రాష్ట్రాల్లో యధావిధిగా ధరలు కొనసాగుతున్నాయి.కేంద్ర మంత్రి బండి సంజయ్ ఇతర బీజేపీ నాయకులు తెలంగాణ ప్రజలకి ఈ విషయమై సంజాయిషీ ఇవ్వాలి, ముందు వెళ్లి ప్రధాని నరేంద్ర మోడీని, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్, మహారాష్ట్ర సీఎం ఫడ్నవిస్,అస్సాం సీఎం హేమంత్ బిశ్వ శర్మ ను బిజెపి పాలిత ముఖ్యమంత్రులను కలిసి వారి ద్వారా అక్కడి ప్రజలకు లబ్ధి చేకూరేలా చూడాలని దాని తర్వాతే తెలంగాణ రాష్ట్రంలో ఈ అంశంపై మాట్లాడాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ పక్షాన సూచన చేస్తున్నామని మల్యాల సుజిత్ కుమార్ పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.

## సాగునీటి సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలి: బి కరుణాకర్ రెడ్డి



కరీంనగర్,మార్చి 28(వాయిస్ టుడే): సాగునీటి సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని ఉమ్మడి జిల్లా నీటి సంఘాల ఫోరం మాజీ అధ్యక్షులు బి రెడ్డి కరుణాకర్ రెడ్డి ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఎన్నికలు నిర్వహిస్తామని చెప్పి రెండు సంవత్సరాలు గడిచినప్పటికీ ఇప్పటివరకు ఎన్నికలు నిర్వహించలేదని ఇప్పటికైనా స్థానిక సంస్థలతోపాటు నీటి సంఘాల ఎన్నికల నిర్వహించాలని ఉమ్మడి జిల్లాలో 525 నీటి సంఘాలు ఉన్నాయని అప్పటి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం హయాంలో 1997లో నీటి సంఘాలను ఏర్పాటు చేసి 100 ఎకరాల ఆయకట్ట ఉన్న నీటి సంఘాలకు ఎన్నికలు నిర్వహించిందని అన్నారు కాంగ్రెస్ పార్టీ అధికారులకు వచ్చిన తర్వాత 2008లో దానికి కాలపరమితి మూడు సంవత్సరాలకు పెంచిందని దాని తర్వాత రెండు సంవత్సరాలు 2013 డిసెంబర్ 31 వరకు పొడిగించిందని దాని తర్వాత స్పెషల్ ఆఫీసర్లను నియమించారు నియమించడం వల్ల సాగునీటి నిర్వహణపై పట్టింపు లేకుండా పోయిందని ఇప్పటికైనా ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించాలని కోరారు.



## కేంద్ర మంత్రి బండిని కలిసిన మొగిలిపాలెం డాక్టర్ సముద్రాల శ్రీనివాస్

తిమ్మాపూర్,మార్చి 28(వాయిస్ టుడే): మండలంలోని మొగిలిపాలెం గ్రామానికి చెందిన డా.సముద్రాల శ్రీనివాస్ కేంద్ర సహాయ మంత్రి వర్యులు బండి సంజయ్ ను మొదటిసారి కలిసి శ్రీరామ నవమి సందర్భంగా పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ మేరకు మీడియాకు పత్రిక ప్రకటన విడుదల చేశారు.ఎంఎస్ ఆర్థోపెడిక్ సర్జన్ గా సిద్ధిపేట జిల్లా కేంద్రం లో ప్రజలకు వైద్య సేవలుఅందిస్తున్నట్లు డాక్టర్ సముద్రాల శ్రీనివాస్ తెలిపారు.బీజేపీ నాయకులు మేయర్ కొలకాని శ్రీనివాస్,డిప్యూటీ మేయర్ సునీల్ రావ్,డాక్టర్ శ్రీనివాస్,డాక్టర్ రాం కిరణ్ లతో కలిసి మహాశక్తి ఆలయం లో నిర్వహించిన శ్రీరామనవమి వేడుకల్లో,పూజా కార్యక్రమాల్లో పాల్గొని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ను కలిసినట్లు తెలిపారు.ముఖ్యంగా మానకొండూరు నియోజకవర్గ స్థాయిలో నిర్వహించే పార్టీ కార్యక్రమాల్లో స్వచ్ఛందంగా పాల్గొంటూ ప్రజలకు అందుబాటులో ఉంటానని కేంద్ర మంత్రితో పేర్కొన్నట్లు తెలిపారు.మొగిలిపాలెం బీజేపీ నాయకులు ఎర్రోజు లక్ష్మణ్ శ్రీనివాస్ వెంట ఉన్నారు.

# ప్రజా ప్రతినిధులారా మీరు ఆదర్శంగా నిలవండి

**మీ ఇండ్లపై సోలార్ ప్యానెళ్లను ఏర్పాటు చేసుకోండి**

**కోటి ఇండ్లల్లో సోలార్ వ్యవస్థ ఏర్పాటే మోదీ సర్కార్ లక్ష్యం**

**విద్యుత్ కొనే స్థాయి నుండి అమ్మే స్థాయికి రావాలి**

**కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యలు**

**కరీంనగర్ లోని తన నివాసంపై సోలార్ ప్యానల్ ను ఏర్పాటు చేసుకున్న కేంద్ర మంత్రి**




కరీంనగర్,మార్చి 28(వాయిస్ టుడే): రాష్ట్రంలోని వార్డు మెంబర్ మొదలు సర్పంచ్ దాకా,కౌన్సిలర్ మొదలు కార్పొరేటర్ దాకా ప్రతి ఒక్క ప్రజాప్రతినిధి తమ తమ ఇండ్లపై సోలార్ వ్యవస్థను ఏర్పాటు చేసుకుని ఆదర్శంగా నిలవాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పిలుపునిచ్చారు.కోటి ఇండ్లపై సోలార్ వ్యవస్థను ఏర్పాటు చేయడమే మోదీ సర్కార్ లక్ష్యమన్నారు.అందుకోసం రూ.75 వేల కోట్లకుపైగా నిధులను కేటాయించినట్లు తెలిపారు.రాష్ట్ర ప్రజలందరికీ సోలార్ వ్యవస్థపై పూర్తిస్తాయిలో అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు.ప్రధాని మోదీ పిలుపు మేరకు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తన నివాసంపై సోలార్ ప్యానెల్ ను ఏర్పాటు చేసుకున్నారు.టీజీరెడ్కో అధికారులు, డిస్ట్రిబ్యూటర్ తో కలిసి సోలార్ వ్యవస్థ పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు రూపొందించిన 'ప్రధానమంత్రి సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన" కరపత్రాలను విడుదల చేశారు.ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపు మేరకు నా ఇంటిపై సోలార్ ప్యానెల్ ను ఏర్పాటు చేసుకోవడం చాలా సంతోషంగా ఉంది.నిత్యం ఈ దేశాన్ని కాపాడాలి. దేశ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడే మహానేత మోదీ. పేదల కోసం అనేక సంక్షేమ పథకాలను తీసుకొస్తున్నారు. అన్ని వర్గాల ప్రజల కోసం ముఖ్యంగా చిట్ట చివరి వ్యక్తికి కూడా సంక్షేమ ఫలాలు అందించాలనే అంత్యోదయ సిద్ధాంతంతో పనిచేస్తున్నారు. అందులో భాగంగానే దేశంలోని కోటి ఇండ్లపై సోలార్ ప్యానెల్ ను ఏర్పాటు చేసి ఉచితంగా విద్యుత్ ను అందించాలనే లక్ష్యంతో 'పిఎంసూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన" పథకాన్ని 2024 ఫిబ్రవరి 15న ప్రవేశపెట్టినం.ఈ సోలార్ ప్యానల్ ద్వారా ఒక్కో ఇంటికి నెలకు 300 యూనిట్లు వరకు ఉచితంగా విద్యుత్ ను అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. అందుకోసం 75 వేల కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయించినం. తొలుత ప్రజాప్రతినిధులంతా తమ ఇళ్లపై సోలార్ ప్యానెల్ ను ఏర్పాటు చేసుకుని ఆదర్శంగా నిలవాలని మోదీ పిలుపునిచ్చారు.కాబట్టి వార్డ్ మెంబర్ మొదలు సర్పంచ్ దాకా, కౌన్సిలర్ మొదలు కార్పొరేటర్ దాకా ప్రతి ఒక్కరూ సోలార్ ప్యానెల్ ను ఏర్పాటు చేసుకోవాలని కోరుతున్నా. సోలార్ వ్యవస్థపై అవగాహన కల్పించడంలో తెలంగాణ ప్రభుత్వం విఫలమవుతోంది.ఎందుకంటే 2024లో ఈ పథకం ప్రవేశపెట్టినా ఇంతవరకు అనుకున్న లక్ష్యాన్ని చేరుకోలేకపోతున్నాం.ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి సగటున 5 నుండి 7 వేల కుటుంబాలు సోలార్ ప్యానెల్ ను ఏర్పాటు చేసుకునేందుకు సరిపడా కేంద్రం నిధులు కేటాయించింది.అందుకే ప్రజలందరినీ కోరుతున్నా,ఒక్కో ఇంటిపై సోలార్ సిస్టమ్స్ ను ఏర్పాటు చేసుకుంటే అందుకయ్యే వ్యయంలో 30 వేల నుండి 78 వేల రూపాయల వరకు సబ్సిడీ అందిస్తోంది.నా ఇంటి విద్యుత్ బిల్లులు ప్రతినెలా 25 నుండి రూ.30 వేలు ఖర్చు వస్తోంది.ఈ సోలార్ ప్యానెల్ ఏర్పాటు ద్వారా ఇకపై బిల్లులు రూ.5 వేలలోపే వచ్చే అవకాశముంది.అందుకే ప్రతి ఒక్కరూ సోలార్ ప్యానెల్ ను ఏర్పాటు చేసుకోవాలి.విద్యుత్ ను కొనుగోలు చేసే స్థాయి నుండి అమ్మే స్థాయికి రావాలన్నది మోదీ ఆకాంక్ష.రైతులు, సామాన్య ప్రజలంతా ఈ సోలార్ వ్యవస్థను వాడుకుని కరెంట్ ను కొనే స్థాయి నుండి అమ్మే స్థాయికిరావాలని కోరుతున్నా.పేద ప్రజలకు కూడా భారం కాకుండా సోలార్ ప్యానెల్ ను ఏర్పాటు చేసుకుంటే 80 శాతం వరకు లోన్ వస్తుంది. అది కూడా వాయిదాల పద్దతిలో చెల్లించే అవకాశముంది.కాబట్టి ఏ మాత్రం భారం కాకుండా సోలార్ ప్యానెల్ ను ఏర్పాటు చేసుకోవచ్చు.అట్లాగే వ్యవసాయంలో సౌరశక్తి వినియోగాన్ని ప్రోత్సహించి ఆదాయాన్ని పెంచాలనే లక్ష్యంతో ప్రధానమంత్రి కిసాన్ ఊర్జా సురక్షా ఏవం ఉత్తాన్ మహాభియాన్ పథకాన్ని ప్రవేశపెట్టింది.ఈ పథకం ద్వారా తెలంగాణలో 1800 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేయాలని టీజీ రెడ్కో సంస్థ లక్ష్యం పెట్టుకుంది.రైతులు,రైతు సంఘాలు, సహకార సంఘాలు,గ్రామ మండల సమాఖ్యలు ద్వారా దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.ఇప్పటి వరకు కరీంనగర్ లో 46, సిరిసిల్లలో 17 దరఖాస్తులు మాత్రమే వచ్చాయి. 63 ఆమోదం ఆమోదం పొందాయి. రైతులు తమ పొలాలకు అవసరానికి మించి అదనపు విద్యుత్ ను ఉత్పత్తి చేస్తే డిస్కంలకు విక్రయించి ఆదాయం కూడా పొందవచ్చు.పెద్ద ఎత్తున రైతులు ముందుకొచ్చి ఈ పథకాన్ని వినియోగించుకోవాలని కోరుతున్నా అన్నారు.



## మానేరు రివర్ ఫ్రంట్ పనులు పరిశీలించిన జిల్లా కలెక్టర్

కరీంనగర్,మార్చి28(వాయిస్ టుడే): ఎల్.ఎం.డి రిజర్వాయర్ దిగువన నిర్మాణంలో ఉన్న "మానేరు రివర్ ఫ్రంట్" పనులను జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా పరిశీలించారు. మున్సిపల్, రెవిన్యూ, నీటిపారుదల శాఖ, ఇంజనీరింగ్ అధికారులతో కలిసి రివర్ ఫ్రంట్ బ్యారేజీ నిర్మాణ స్థలాన్ని సందర్శించారు.రివర్ ఫ్రంట్ నిర్మాణ అంచనా వ్యయం, పూర్తిచేసిన పనుల వివరాలు, చేయవలసిన నిర్మాణాలు తదితర అంశాలను అధికారులు వివరించారు. రివర్ ఫ్రంట్ నిర్మాణంలో భాగంగా టూరిజం అభివృద్ధి నమూనా,పర్యాటక అభివృద్ధిలో భాగంగా ఏయే నిర్మాణాలు ఎంత విస్తీర్ణంలో ఎక్కడ చేపడుతున్నారని విషయాలను గురించి కలెక్టర్ తెలుసుకున్నారు.నది లోతు, ఇరువైపులా కట్ట నిర్మాణం ఎత్తు, ప్రైవేటు,ప్రభుత్వ భూమి సేకరణ వంటి వివరాలను అడిగారు.నదికి ఇరువైపులా చేపట్టబోయే పలు అభివృద్ధి పనుల గురించి మున్సిపల్ కమిషనర్ ప్రపుల్ దేశాయ్ కలెక్టర్ కు వివరించారు.కలెక్టర్ వెంట మునిసిపల్ కమిషనర్ ప్రపుల్ దేశాయ్, ఆర్డిఓ మహేశ్వర్, ఎస్ ఈ రమేష్ పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీధర్శన్ పాఠశాల వార్షికోత్సవ వేడుకలు

**చిన్నారుల నృత్య ప్రదర్శనలు తిలకించిన ఏనుగుల తిరుపతి**



సికింద్రాబాద్, మార్చి 28 : (వాయిస్ టుడే ప్రతినిధి): విద్యార్థులు ఉన్నత శిఖరాలను చేరుకోవాలంటే వారికి విద్యతోపాటు అన్ని అంశాలలో ప్రావీణ్యం తీసుకువచ్చే విధంగా మెళుకువలు నేర్పించడంతో పాటు విద్యార్థులు గొప్ప లక్ష్యాలను ఛేదించే విధంగా తమ పాఠశాల విద్యా బోధన చేస్తున్నట్లు శ్రీ ధర్షన్ పాఠశాల కరస్పాండెంట్ రవి, ప్రిన్సిపల్ మానస తెలిపారు. హస్మత్ పెట్ డివిజన్ అంజయ్య నగర్ శ్రీధర్షన్ పాఠశాల రెండవ వార్షికోత్సవ వేడుకలు సికింద్రాబాద్లోని హరిహర కళాభవన్ లో అంగరంగ వైభవంగా నిర్వహించారు. రెండవ వార్షికోత్సవంలో భాగంగా చిన్నారులు చేసిన నృత్యాలు నాటికలు డాన్సులు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. సామాజిక అంశాలపై విద్యార్థులు చేసిన నృత్యాలు నాటికలు అందరిని ఆలోచింపచేసాయి. యోగ, మార్షల్ ఆర్ట్స్, పిరమిడ్ లలో ప్రత్యేక ప్రతిభ కనబరిచిన విద్యార్థులు తమ సత్తాను చాటారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మానస మాట్లాడుతూ.. రెండవ వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాల ప్రారంభించి రెండు సంవత్సరాలు పూర్తయిన నేపథ్యంలో చదువుతోపాటు సైన్స్ ఫెయిర్ కార్యక్రమాలు నిర్వహించడం, విద్యార్థులలో సృజనాత్మకతను వెలికి తీసేందుకు వివిధ రకాల నిర్వహించి వారిలో ప్రతిభకు పట్టం కడుతున్నట్టు తెలిపారు. విద్యా బోధనలో అన్ని పాఠశాలల మాదిరిగా కాకుండా విద్యార్థులకు సకాలంలో అర్థమయ్యే విధంగా విద్యా బోధన చేస్తూ వారిని ఉన్నత శిఖరాలకు తీసుకువెళ్లడం లక్ష్యంగా పాఠశాల సిబ్బంది అధ్యాపకులు పనిచేస్తున్నట్లు తెలిపారు.

## ఏప్రిల్ 5న ప్రజాప్రతినిధులకుకు సన్మానం



ఖమ్మం, మార్చ్ 28 ( వాయిస్ టుడే): అఖిల భారత యాదవ మహాసభ – గొర్రెల పెంపకం దారుల సంఘం ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో ఏప్రిల్ నెల 5న ఎమ్మెల్యే నవీన్ యాదవ్ తోపాటు ఇటీవల స్థానిక సంస్థల ఎన్నికలలో గెలిచిన ఖమ్మం జిల్లా యాదవ కురుమ ప్రజాప్రతినిధులు యాదవ కురుమ సర్పంచులు ఉపసర్పంచ్ లు, మున్సిపల్ కౌన్సిలర్లు, మార్కెట్ కమిటీ చైర్మన్ లకు బైపాస్ రోడ్డు, రామకృష్ణ ఫంక్షన్ హాల్, ఖమ్మంలో సన్మాన సత్కార కార్యక్రమం నిర్వహించబడుతుందని అఖిలభారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, రాష్ట్ర కార్యదర్శి లోడిగ వెంకన్న యాదవ్, యాదవ యువజన జిల్లా అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్, దుబాకుల వెంకటేశ్వర్లు తెలిపారు. మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ జిల్లాలోని యాదవులను రాజకీయంగా, సామాజికంగా చైతన్య పరచాలనే ఉద్దేశంతో ఎమ్మెల్యే నవీన్ యాదవ్ తోపాటు ఖమ్మం జిల్లాలో గెలిచిన యాదవ కురుమ ప్రజాప్రతినిధులను సన్మానించుకుంటున్నామని, తెలంగాణ రాష్ట్రంలో జనాభాపరంగా యాదవులు కురుమలు 18 శాతం ఉన్నప్పటికీ, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో దాదాపు మూడు లక్షలు జనాభా ఉన్నప్పటికీ అసెంబ్లీలో గాని, నామినేటెడ్ పోస్టులలో గాని, జిల్లాస్థాయిలో గాని రాజకీయంగా ప్రాతినిధ్యం లేకపోవడం దురదృష్టకరమని, ఇది కేవలం యాదవ జాతిలో ఐక్యత, మరియు సామాజిక చైతన్యం లేకపోవడమేనని, కొన్ని అభివృద్ధి చెందిన కులాలు వివిధ రాజకీయ పార్టీలో ఉన్నప్పటికీ వారంతా ఐక్యంగా ఉండి రాజకీయ పదవులు అనుభవిస్తున్నారని, అలాంటి వారిని చూసి బీసీలు ఎంతో నేర్చుకోవాల్సిన అవసరం ఉందని, ముఖ్యంగా యాదవ యువకులు యాదవ హక్కుల కొరకు,ఐక్యత పై రాజకీయాలకతీతంగా, వర్గాలకతీతంగా దృష్టి పెట్టాల్సిన అవసరం ఉన్నదని పిలుపునిచ్చారు.



## ముదిగొండ నూతన తహసీల్దార్గా బాధ్యతలు చేపట్టిన రవి

ముదిగొండ మండలం మార్చి 28 వాయిస్ టుడే : ముదిగొండ మండల తహసీల్దార్గా రవి శనివారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. గతంలో కూసుమంచి మండల తహసీల్దార్గా విధులు నిర్వహించిన ఆయన, బదిలీపై ముదిగొండకు విచ్చేశారు. కార్యాలయంలో అధికారికంగా బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్ రవిని రెవిన్యూ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిశారు. సిబ్బంది ఆయనకు పూల మొక్క అందజేసి, సాదరంగా ఆహ్వానిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు గతంలో ఇక్కడ తహసీల్దార్గా పనిచేసిన సునీతా ఎలిజబెత్ కలెక్టరేట్కు బదిలీ అయ్యారు. ఆమె స్థానంలో రవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా తహశీల్దార్ రవి మాట్లాడుతూ మండల అభివృద్ధికి మరియు ప్రజలకు మెరుగైన రెవిన్యూ సేవలు అందించడానికి తాము ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని ఈ సందర్భంగా తహసీల్దార్ పేర్కొన్నారు.



## మహనీయుల జయంతిలను ఘనంగా నిర్వహించాలి

**ఎమ్మెల్యే మేడిపెల్లి సత్యం**

కరీంనగర్,మార్చి28(వాయిస్ టుడే):భారతదేశ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్,మాన్య శ్రీ జగ్జీవన్ రామ్ జయంతుల సందర్భంగా కరీంనగర్ నగర కేంద్ర దళిత సంఘ నాయకులు నూతన కమిటీలు ఏర్పాటు చేశారు. నూతన సభ్యులు చొప్పదండి శాసన సభ్యులు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డా. మేడిపల్లి సత్యంను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ మహనీయుల జయంతులను ఘనంగా నిర్వహించాలని కోరారు.



## కరీంనగర్ మహాశక్తి ఆలయంలో సోమనాథ మూల జ్యోతిర్లింగం

**బారులు తీరిన భక్తులు**

**అద్భుతమైన పాటలతో అలరించిన ఆర్ట్ ఆఫ్ లివింగ్ బృందం**

**వేద పండితుల మంత్రోచ్చారణలతో జ్యోతిర్లింగానికి రుద్రాభిషేకం**

కరీంనగర్,మార్చి 28(వాయిస్ టుడే): సుమారు వెయ్యి ఏళ్ల నాటి ప్రాచీనమైన సోమనాథ్ జ్యోతిర్లింగాలు కరీంనగర్ మహాశక్తి ఆలయంలో భక్తులకు దర్శనమిచ్చింది.ఆర్ట్ ఆఫ్ లివింగ్ శ్రీ రవిశంకర్ ఆశీస్సులో కరీంనగర్ ఆధ్వర్యంలోని పవిత్ర సోమనాథ మూల జ్యతిర్లింగాలను శ్రీమహాశక్తి ఆలయానికి తీసుకువచ్చారు.భారీ ఎత్తున భక్తులు తరలివచ్చి జ్యోతిర్లింగాలను దర్శనం చేసుకున్నారు.వాస్తవానికి దేశవ్యాప్తంగా భక్తులందరికీ జ్యోతిర్లింగాల దర్శనం కల్పించాలనే మహాశయంతో ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో ఇప్పటి వరకు అనేక ప్రాంతాల్లో జ్యోతిర్లింగాల దర్శనం కల్పించారు.తెలంగాణలో ఉగాది పర్వదినం సందర్భంగా హైదరాబాద్ లో జ్యోతిర్లింగాల దర్శనం భక్తులకు కల్పించారు.కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ విజ్ఞప్తి మేరకు ఈ మూల జ్యోతిర్లింగాలను మహాశక్తి ఆలయానికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య రిషి దేవ్ రథ్ మూల జ్యోతిర్లింగాలకు రుద్రాభిషేకం చేశారు.జ్యోతిర్లింగాలను దర్శించుకునేందుకు భారీ ఎత్తున భక్తులు మహాశక్తి ఆలయానికి తరలివచ్చారు.ఈ నేపథ్యంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో గాన కచేరి నిర్వహించారు.వినసొంపైన ఆధ్యాత్మిక గీతాలు వింటూ జ్యోతిర్లింగాలను దర్శనం చేసుకుంటూ భక్తులు తన్మయత్వానికి లోనయ్యారు.ఈ కార్యక్రమంలో శ్రీ మహాశక్తి ఆలయ పూజారులు, వేదపండితులు,స్టేట్ టీచర్స్ కో ఆర్డినేటర్ గంగిశెట్టి అరుణ్ కుమార్ పాల్గొన్నారు.




## దేశంలోనే తిరుగులేని శక్తిగా బిజెపి అవతరించింది

**సిద్ధాంతమే బీజేపీకి శ్రీరామరక్ష**

**బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారి శాంతకుమార్**

కరీంనగర్,మార్చి 28(వాయిస్ టుడే): ఇద్దరు ఎంపీలతో ప్రారంభమైన భారతీయ జనతా పార్టీ నేడు దేశాన్ని ఏలుతుందని,వరుసగా 3 సార్లు కేంద్రం లో అధికారం లో వచ్చిందని, దేశంలోనే తిరు శక్తిగా అవతరించిందని,పార్టీ సిద్ధాంతం, జాతీయ వాదమే బిజెపి కి శ్రీరామరక్ష అని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారి శాంతకుమార్ అన్నారు. పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ శిక్షణలో భాగంగా కరీంనగర్ మండలం,నార్త్ జోన్,కొత్తపల్లి బిజెపి శ్రేణుల శిక్షణ శిబిరం జరిగింది.ఈ శిబిరానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ బీజేపీ పార్టీ సిద్ధాంతం ఎంతో గొప్పదన్నారు.నేషన్ ఫస్ట్.,పార్టీ నెక్స్ట్,సెల్ఫ్ లాస్ట్ సిద్ధాంతం,దేశం కోసం మన పార్టీ ఆలోచించే విధానంతోనే నేడు దేశంలోనే తిరుగులేని శక్తిగా అవతరించిందన్నారు.ప్రపంచంలోనే అత్యధిక కార్యకర్తలు కలిగిన పార్టీ, వరల్డ్ లార్జెస్ట్ పార్టీ ఏ అన్నారు. వరుసగా మూడుసార్లు కేంద్రంలో మన మోడీ ప్రభుత్వం ఉందంటే దానికి ప్రధాన కారణం ప్రజల్లో బిజెపి పట్ల ఉన్న అభిమానం నమ్మకమేనన్నారు. ముఖ్యంగా మన పూర్వీకుల పార్టీ భారతీయ జన సంగ్ 1951లో శ్యాం ప్రసాద్ ముఖర్జీ స్థాపించారనీ,ఆయన కూడా హిందూ జాతీయ వాదం,సాంస్కృతిక విలువలు,జాతీయ రక్షణ కోసం ఎంతో కృషి చేశారన్నారు.బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, తాళ్ల పల్లి శ్రీనివాస్ గౌడ్,జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకట్ రెడ్డి , కరీంనగర్ మండలం అధ్యక్షులు మడిషెట్టిసంతోష్ నార్త్ జోన్ అధ్యక్షులు పాదం శివరాజ్, కార్పొరేటర్ సోమిడి వేణు,బండారి వేణు,మీడియా జిల్లా కన్వీనర్ కటకం లోకేష్ పాల్గొన్నారు.

Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**

వాయిస్ టుడే
హైదరాబాద్
ఆదివారం 29 మార్చి 2026

# ఉమ్మడి జిల్లాల వారిగా ఆర్టీసీ సమస్యలపై మూడవ రోజు ప్రజా ప్రతినిధుల ముఖాముఖి సమావేశం



### అవసరాలు టాయిలెట్స్ నిర్మాణాల తదితర వాటిపై ముఖాముఖి సమావేశంలో వినతి పత్రాలు సమర్పించిన ఎమ్మెల్యేలు

### అధికారులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

### మంత్రి పొన్నం ప్రభాకర్

ఉమ్మడికరీంనగర్, మార్చి28(వాయిస్ టుడే): మహా లక్ష్మీ పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణికుల సంఖ్య పెరుగుతుండడంతో నియోజకవర్గాల వారిగా కావాల్సిన మౌలిక సదుపాయాలు,కొత్త బస్సులు,బస్ స్టేషన్ ల అభివృద్ధి,కొత్త రూట్లు,బస్ డిపోల అవసరాలపై మూడు రోజులుగా ఉమ్మడి జిల్లాల ప్రజా ప్రతినిధులతో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ అధికారులతో కలిసి ముఖాముఖి సమావేశాలు నిర్వహిస్తున్నారు.మూడవ రోజు అదిలాబాద్,కరీంనగర్, ఖమ్మం జిల్లా ప్రజా ప్రతినిధులతో అసెంబ్లీ కమిటీ హాల్ -1లో సమావేశాన్ని ఏర్పాటు చేశారు.చెన్నూరు నియోజకవర్గంలో బస్ స్టేషన్ అభివృద్ధి తో పాటు కొత్త రూట్ లలో బస్సులు నడిపించాలని మంత్రి వివేక్ వెంకట్ స్వామి సూచించారు. సింగరేణి ఏరియాలో కార్మికులకు ఇబ్బందులు లేకుండా గతంలో నడిచిన రూట్లతో పాటు అదనపు రూట్ లలో నడిపించాలని కోరారు.కోరుట్ల నియోజకవర్గంలో మెట్పల్లి,కోరుట్ల బస్ స్టేషన్ లను అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ మంత్రి పొన్నం ప్రభాకర్ కి విజ్ఞప్తి చేశారు. మొగిలిపేట ప్రధాన రహదారి పై బస్సులు ఆగేలా చూడాలని కోరారు. మండలాల వారిగా హైదరాబాద్ కి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని కోరారు.గతంలో ఆత్మకూరుకి 8 ట్రిప్పులు నడిచేవని ఇప్పుడు 4 మాత్రమే నడుస్తున్నాయని వాటి సంఖ్య పెంచాలని కోరారు. కోరుట్ల పట్టణంలో ముత్యాలమ్మ ఆలయం వద్ద బస్సులు ఆగాలని కోరారు. దక్షిణ కాశీగా పిలువబడే వేములవాడకి అన్ని జిల్లాల నుండి కనెక్టివిటీ పెంచేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కోరారు.వేములవాడకి సిరిసిల్ల ,కోరుట్ల ,జగిత్యాల , మెట్పల్లి డిపో లోనుండి బస్సులు పెంచాలని సూచించారు. వేములవాడ, చందుర్తి బస్ స్టేషన్ లను మోడర్న్ స్టేషన్లు గా అభివృద్ధి చేయాలని కోరారు. కథలాపూర్ మండలం రాజారాం తండా,కథలాపూర్ కొండాపూర్ వరకు,గంభీర్ పూర్ వరకు వస్తున్న బస్సులను మోత్కూరు, గోవిందపూర్ వరకు సర్వీసులు పెంచాలని కోరారు.చందుర్తి నుండి మర్రిమడ్ల వరకు బస్సులు నడపాలని కోరారు. మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో వేములవాడ నుండి బాంబేకి ప్రారంభమైన బస్సుల వల్ల ఎంతగానో ఉపయోగపడు తుందన్నారు. రుద్రంగి, కొనరావుపేట బస్ స్టేషన్లు అభివృద్ధి చేయాలని కోరారు. మేడిపల్లి మండల కేంద్రంలో ఉన్న బస్ స్టేషన్ లో టాయిలెట్స్ నిర్మించాలని సూచించారు. హుజురాబాద్ నియోజకవర్గం కమలాపూర్ లో ఇప్పటికే 1.5 కోట్ల రూపాయలతో నిర్మించమని దానికి మరిన్ని నిధులు కేటాయిస్తే ప్రయాణికులకు అందుబాటులోకి వస్తుందని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తెలిపారు.అక్కడే ఉన్న ఆర్టీసీ స్థలంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించాలని కోరారు.రాచపల్లి - నాగంపేట రూట్ లో బస్సులు నడిపించాలని విజ్ఞప్తి చేశారు. పెద్దపల్లి జిల్లాకి చిరకాల స్వప్నం బస్సు డిపో మంజూరు చేసినందుకు ఎమ్మెల్యే విజయరమణరావు ధన్యవాదాలు తెలిపారు. సాధ్యమైనంత త్వరగా డిపో పనులు పూర్తి చేసి ప్రారంభించాలని కోరారు. పెద్దపల్లి నుండి హైదరాబాద్, హనుమకొండకి కొత్త బస్సులు ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. తమ నియోజకవర్గంలో కొమురవెల్లి అధికముగా వెళ్తుంటారని ఓదెల నుండి కొమురవెల్లికి ప్రత్యేక బస్సు నడిపించాలని విజ్ఞప్తి చేశారు. శిథిలావస్థలో ఉన్న సుల్తానాబాద్ బస్ స్టేషన్ ను నిర్మించాలని కోరారు. కరీంనగర్ -బస్ డిపో నుండి శ్రీరాంపూర్ కి బస్సులు వేయాలని కోరారు. రామగుండంలో అప్పట్లో సిటీ బస్సులు ఉండేవని ఇప్పుడు తొలగించడం వల్ల సింగరేణి లో ప్రధాన పట్టణం ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలో కొత్త రూట్లలో బస్సులు నడిపించాలని సూచించారు. గోదావరిఖని ఆర్టీసీ ఖరీదైన స్థలంలో డిపో నుండి వేలన్నీ నిర్మించి ముందు వైపు షాపింగ్ మాల్ ఏర్పాటు చేయాలని సూచించారు. రామగుండం,ఎన్టీపీసీలలో మినీ బస్ స్టేషన్లు నిర్మించాలని కోరారు.15 కొత్త బస్సులు కావాలని కోరారు. చొప్పదంటి ఆర్టీసీ కాంపౌండ్ వాల్ కొంత రోడ్డుకు ఇస్తే ప్రజలకు ఇబ్బందులు తొలగుతాయని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కోరారు. కోడిమ్యాల బస్ స్టేషన్ పనులు ప్రారంభించాలని సూచించారు.విద్యార్థుల స్కూల్ సమయంలో అదనంగా బస్సులు నడపాలని విజ్ఞప్తి చేశారు. ఖానాపూర్ నియోజకవర్గంలో జగిత్యాల నుండి కడెం బస్సులు నడిపించాలని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు సూచించారు.ఆదిలాబాద్, కరీంనగర్,హైదరాబాద్ కి బస్సులు పెంచాలన్నారు. ఉట్నూరు ఆదిలాబాద్ మధ్య బస్సులు నడిపించాలని ఉట్నూరు ఆర్టీసీ స్థలంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించాలని కోరారు.నిజాం కాలంలో నిర్మించిన ఆసిఫాబాద్ పురాతన బస్ స్టేషన్ అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే కోవా లక్ష్మీ విజ్ఞప్తి చేశారు. బస్ స్టేషన్ లో ఫ్లాట్ ఫాం సంఖ్య పెంచాలని కోరారు.5 పల్లె వెలుగు బస్సులు గ్రామాలకు నడపాలని కోరారు.నియోజకవర్గం నుండి వేములవాడ, కొండగట్టు కి ప్రత్యేక బస్సులు నడపాలని కోరారు.ఆర్టీసీ పెట్రోల్ బంకు ప్రాంతంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించాలని కోరారు.బస్ స్టేషన్ లో టాయిలెట్స్ నిర్మించాలని కోరారు.బోథ్ లో చాలా రూట్ లలో బస్సులు బంద్ అయ్యాయని కొత్త రూట్ లలో బస్సులు నడిపించాలని కోరారు. ఇచ్చోడ బస్ స్టేషన్ 18 సంవత్సరాలుగా పెండింగ్ లో ఉందని దానిని అభివృద్ధి చేయాలని కోరారు. సిరికొండ,తలైగూడ,కరంజీ , నిగ్నె,వధురు,కుంతల మీదుగా బస్సులు నడపాలని సూచించారు. 2027 జూన్ లో పుష్కరాలు సమీపిస్తుండటంతో బాసర లో బస్ స్టేషన్ ఆధునీకరించాలని ఎమ్మెల్యే రామారావు పటేల్ విజ్ఞప్తి చేశారు.ఫ్లాట్ ఫామ్ పెంచాలని ,టాయిలెట్స్ నిర్మించాలని కోరారు.ఉబెర్ బస్ స్టేషన్ లో సీసీ వేయాలని కోరారు.భైంసా నుండి పోహ్రాద్ బస్సులు నడపాలన్నారు. సిర్పూర్ కాగజ్ నగర్ లో బస్ స్టేషన్ అభివృద్ధి చేయాలని రోడ్లతో సంబంధం లేకుండా మారుమూల ప్రాంతాల్లో బస్సులు నడపాలని ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ విజ్ఞప్తి చేశారు.అశ్వారావుపేటలో కవడిగుండ్ల,గుమ్మడవల్లికి దశాబ్ద కాలం తర్వాత బస్సులు రావడంపట్ల ఎమ్మెల్యే ఆది నారాయణ సంతోషాన్ని వ్యక్తం చేశారు. దమ్మపేట బస్ స్టేషన్ శిథిలావస్థలో ఉండడంతో దానిని 60 లక్షలు మంజూరయ్యాయనీ త్వరగా పనులు ప్రారంభించాలని కోరారు.భద్రాచలం వెళ్లడానికి విజయవాడ కొత్తగూడెం నుండి కాకుండా ఆల్టర్నేటివ్ రూట్ లో బస్సులు నడపాలని సూచించారు. పినపాక నియోజకవర్గంలో గుండారం మండలంలో రాష్ట్రంలోనే అత్యంత మారుమూల ప్రాంతమని అక్కడ మధ్యాహ్నం సమయంలో అదనంగా బస్సులు నడపాలని కోరారు. మణుగూరు సింగరేణి ప్రాంతంలో లక్ష జనాభా ఉందని అక్కడ బస్ డిపోకి అదనంగా బస్సులు కావాలని కోరారు. నియోజకవర్గం లో అదనంగా బస్సులు కావాలని విజ్ఞప్తి చేశారు.ఇల్లందు నియోజకవర్గంలో అదనంగా బస్సులు నడపాలని ఎమ్మెల్యే కోరం కనకయ్య కోరారు.వైరా నియోజకవర్గం నాలుగు రాష్ట్రాలకు సరిహద్దుల్లో ఉందని అదనంగా బస్సులు వేయాలని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కోరారు.మూడు రోజులుగా ఉమ్మడి జిల్లాల వారిగా మంత్రులు, ఎమ్మెల్యేలు ఇచ్చిన వినతులు స్వీకరించామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. అన్ని జిల్లాలో నియోజకవర్గాల వారిగా ఆర్టీసీ సమస్యలు పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. అన్ని బస్ స్టేషన్లలో టాయిలెట్స్,మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు.బస్ స్టేషన్ అభివృద్ధిలో ఆర్టీసీ తో ఎమ్మెల్యేలు తమ ఫండ్స్ ద్వారా సహకరించాలని కోరారు.కొత్త వస్తున్న బస్సులు ఎక్కడెక్కడ అవసరాలు ఉన్నాయి అక్కడకి పంపిస్తామని, రాష్ట్రవ్యాప్తంగా కొత్త రూటులో బస్సులు పంపించడానికి యాక్షన్ ప్రాన్స్ సిద్ధం చేస్తున్నామన్నారు. ప్రజా ప్రతినిధులతో ఆర్టీసీ అధికారులు ప్రజాసంబంధాలు కలిగి ఉండాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఆర్టీసీ అధికారుల నిర్లక్ష్యం వహిస్తే ఆ చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈసమీక్షా సమావేశంలో కరీంనగర్ ఆదిలాబాద్,ఖమ్మం ఎమ్మెల్యేలు ఆది శ్రీనివాస్,డా.సంజయ్ కుమార్,కౌశిక్ రెడ్డి,మేడిపల్లి సత్యం,మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్,విజయ రమణ రావు,వెడ్మా బొజ్జు,కోవా లక్ష్మీ, అనిల్ జాదవ్,రామారావు పటేల్,పాల్వాయి హరీష్ బాబు,పాయం వెంకటేశ్వర్లు, రాందాస్ నాయక్,జారే ఆది నారాయణ,కోరం కనకయ్య, ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి, ఈడిలు,ఆర్ఎం లు, అధికారులు పాల్గొన్నారు.




## కంటోన్మెంట్ బోర్డు పాలకమండలి సమావేశం

### పలు అంశాలపై తీర్మాణం

సికింద్రాబాద్, మార్చి 28 (వాయిస్ టుడే ప్రతినిధి): సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పాలక మండలి సమావేశంలో ఏజెండా లోని పలు అంశాలపై అధికారులు కీలక నిర్ణయాలు తీసుకుని అసమైన మేరకు కొన్ని అంశాలకు ఆమోదం తెలిపారు. బ్రిగేడియర్ ఎస్.రాజీవ్ అధ్యక్షతన శనివారం జరిగిన కంటోన్మెంట్ బోర్డు పాలక మండలి సమావే శంలో స్థానిక శాసనసభ్యులు శ్రీగణేష్, నామినేటెడ్ సభ్యురాలు బాణుక నర్మదమల్లిఖార్జున్. సీఐఓఆర్వింద్ కుమార్ ద్వివేదీపాల్గొని కం టోన్మెంట్ అభివృద్ధికి దోహదపడే, ప్రజలకు ప్రయోజనం కలిగించే పలు అంశాలు కూలంకషంగా చర్చించారు. ఏజెండాలో పొందుపర్చిన ప్రతిపాదనలను ఆమోదం తెలిపారు.ఈ సందర్భంగా బోర్డు పరిధిలోని నూతన భవన నిర్మాణ నిబంధనలపై విస్తృతంగా చర్చిస్తున్నారు. కంటోన్మెంట్ను ఆనుకుని ఉన్న జీహెచ్ఎంసీలో బహుళ అంతస్తుల నిర్మాణాలకు సులువుగా అనుమతి లభిస్తుండగా కంటోన్మెంట్లో కఠినతరమైన నిబంధనలు కొనసాగుతున్నాయి. రక్షణ శాఖ సంస్థలు ,బేగంపేట విమానాశ్రయం ఉన్నందున భద్రతా చర్యల దృష్ట్యా నూతనభవనాలు, ముఖ్యంగా బహుళ అంతస్తుల భవనాలనిర్మాణాలకు అనుమతి ఇవ్వడం లేదు. గ్రౌండ్ ప్లస్ 2 అంతస్తులకు మించి నిర్మాణాలు చేసే పరిస్థితులో కంటోన్మెంట్ పరిధిలో లేవు. దానితో చాలా మంది ప్రజలు నిబంధనలను ఉల్లంఘిస్తూ అదనపు అంతస్తులు కట్టారు. వీటికి చెక్ పెట్టడం తోపాటు ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని భవన నిర్మాణ నిబంధనలకు మార్పులు తీసుకురావాలని రెండు దశాబ్దాలపై స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు మొర పెట్టుకుంటున్నారు. దానితో కేంద్ర రక్షణ శాఖ స్పందించి, నూతన భవన నిర్మాణాల ముసాయిదాను తయారు చేసి పంపాలని చాలా కాలం నుంచి రక్షణ శాఖ కోరుతోంది. దీంతో కంటోన్మెంట్ బోర్డు అధికారయంత్రాంగం కొత్త నిబంధనలు రూపొందించారు. దీనికి రక్షణ శాఖ అధికారులు అంగీకరించిన గ్రౌండ్ ప్లస్ 3 అంతస్తుల వరకు అనుమతించేలా తాజా నిబం ధనలు రూపొందించారు. చదరపు మీటర్ల స్థాయి బట్టి అంతస్తులకు అనుమతించాలని, సెట్ బ్యాక్ ని ర్మా ణదారులకే కొంత వెసులుబాటు కల్పించాలని నిర్ణయించారు. ఫ్లోర్ స్పేస్ ఇండెక్స్ (ఎఫ్ఎస్ఐ) శాతాన్ని 1.8 శాతం నుంచి 22కు పెంచాలని ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఈ ప్రతిపాదనలను రక్షణ శాఖకు పంపి, వారు ఆమోదిస్తే అమలులోకి వస్తుందని, సికింద్రాబాద్ కంటోన్మెంట్తో పాటు దేశ వ్యాప్తంగా అన్ని కంటోన్మెంట్ లలో కూడా భవన నిర్మాణ నిబంధనలను మార్చడంపై రక్షణ శాఖ దృష్టి సారించినట్లు కంటోన్మెంట్ సీఈఓ అర్వించ్కుమార్ ద్వివేదీ తెలిపారు. ఇదే క్రమంలో కంటోన్మెంట్ పరిధిలో ఉన్న అక్రమ హోర్డింగులను తొల గించాలని నిర్ణయించామని, దీనితో పాటు ఆయా ప్రాంతాలకు అనుమతివ్వడం ద్వారా రాబడి పెంచుకో నున్నట్టు వెల్లడించారు. కంటోన్మెంట్లో నీటి సమస్య ఉత్పన్నం కాకుండా చూడాలని, భాగంగా బోర్వెల్స్ నిర్వహణకు ప్రాధాన్యతనివ్వాలని, మూలనపడిన బోర్వెర్కు తక్షణమే మరమ్మతులు చేపట్టాలని సమావేశంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే శ్రీగణేష్ కోరారు.




## ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలి

### లేకపోతే ఉద్యమాలు మరింత ఉధృతమవుతాయ్

### ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

### ఆర్టీసీ క్రాస్ రోడ్స్ వద్ద బైఠాయించిన ఆశా వర్కర్లు

సికింద్రాబాద్, మార్చ్ 28 (వాయిస్ టుడే ప్రతినిధి): కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం ఆశా వర్కర్లకు నెలకు రూ.18,000 వేతనం అమలు చేయాలని, ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలనీ జనగామ నియోజక వర్గ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు. మేరకు శనివారం శనివారం తమ సమస్యలు పరిష్కరించాలని ఆశ వర్కర్లు ఆర్టీసీ క్రాస్ రోడ్స్ వద్ద ఆశా వర్కర్లు రోడ్డుపై బైఠాయించి నిరసన చేపట్టారు. ఈ ఆందోళనకు బీఆర్ఎస్ పార్టీ నాయకులు పల్లా రాజేష్ రెడ్డి, ముఠా జైసింహ లు హాజరై మద్దతు తెలుపుతూ మాట్లాడారు...ఆశా వర్కర్లకు కేవలం వేతన పెంపు మాత్రమే కాకుండా, ఉద్యోగ భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు. ప్రతి నెలా ఒకటో తేదీన వేతనాలు చెల్లించేలా స్పష్టమైన విధానం తీసుకురావాలని, ప్రతి 1000 మంది జనాభాకు ఒక ఆశా కార్యకర్తను నియమించాలని డిమాండ్ చేశారు. ఆరోగ్య వ్యవస్థను బలోపేతం చేయాలని సూచించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఈ ఆందోళన తో ఆర్టీసీ క్రాస్ రోడ్ వద్ద వాహనదారుల రాకపోకలకు ఇబ్బంది కలగడంతో పోలీసులు రంగంలోకి దిగి ఆశా వర్కర్లను అరెస్ట్ చేసి అక్కడి నుంచి తరలించారు. నిరసనకు ముందుగా అనుమతి ఇచ్చి, తర్వాత ఆశా వర్కర్లను అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని నాయకులు మండిపడ్డారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని, లేకపోతే ఉద్యమాలు మరింత ఉధృతమవుతాయని హెచ్చరించారు.



## కూరగాయల మార్కెట్టా... డంపింగ్ యార్డా...

### బోయిన్ పల్లి మార్కెట్లో చెత్తను తొలగించాలి: మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్

సికింద్రాబాద్, మార్చి28 (వాయిస్ టుడే ప్రతినిధి): ప్రధాన మంత్రి ప్రశంసలు అందుకున్న బోయిన్పల్లి కూరగాయాల మార్కెట్ ను నేడు జవహర్ నగర్ చెత్త డంపింగ్ యార్డులా తయారు చేశారని మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం బోయిన్ పల్లి మార్కెట్ యార్డులో కార్మికులు, వ్యాపారులతో కలిసి ఎంపీ ఈటల రాజేందర్ ధర్నా నిర్వహించారు. ఫ్యూచర్ సిటీ, మూసి ప్రక్షాళన కోసం రూ. లక్షల కోట్లు ఖర్చు చేస్తామని గొప్పలు చెప్పుకునే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బోయిన్ పల్లి మార్కెట్ యార్డులో 9 నెలలుగా చెత్త కాంట్రాక్టర్ కు నెలనెలా రూ.7 లక్షలు చెల్లించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. టాయిలెట్లు వసతులు లేక మార్కెట్ మహిళలు శాపనార్థాలు పెడుతున్నారని సంబంధిత వ్యవసాయ మంత్రి సిగ్గుతో రాజీనామా చేయాలని ఈటల డిమాండ్ చేశారు. బోయిన్ పల్లి మార్కెట్ యార్డుకు ప్రతి సంవత్సరం ఏటా రూ.కోట్ల ఆదాయం సమకూరుతుందన్నారు. ప్రతి రోజు వేలాది మంది కార్మికులు, హమాలీలు, రైతులు, వ్యాపారులు వ్యాపార కాల్యాపాలు నిర్వహిస్తున్నారు. బోయినపల్లి మార్కెట్లో కనీస సదుపాయాలు లేక వ్యాపారులు,హమాలీలు రైతులు, అల్లాడుతుంటే ప్రజా పాలనంటూ గొప్పలు చెప్పుకునే పాలకులు ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. కాంట్రాక్టర్ కు డబ్బులు చెల్లించకపోవడంతో పదిహేను రోజులుగా మార్కెట్ లో చెత్త తీయడం లేదన్నారు. దీంతో మార్కెట్ దుర్గంధం వేదజల్లుతుందని,కార్మికులు, వ్యాపారులు, రైతులు అనారోగ్యాల పాలవుతున్నట్లు ఈటల ఆవేదన వ్యక్తంచేశారు.

#### సమస్య పరిష్కారమయ్యే వరకు ఆందోళనలు...

మార్కెట్ యార్డులో సమస్య పరిష్కరమయ్యేంత వరకు మార్కెట్ యార్డును నుంచి కదిలేది లేదని ఈటల స్పష్టంచేశారు. కార్మిక,హమాలీ, ట్రాన్స్ ఫోర్ట్, హోల్ సేల్ వ్యాపారుల సంఘ ప్రతినిధులు కలిసి రావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం దిగి వచ్చి, మార్కెట్ లో సమస్యలన్నీ పరిష్కరించే వరకు ఇక్కడే బైఠాయిస్తానని ఈటల రాజేందర్ హెచ్చరించారు. చెత్త అంత తరలించి, తాగునీరు ఏర్పాటు చేసేంతవరకు, బయోగ్యాస్ ప్లాంట్ ను వినియోగంలోకి తెచ్చేంత వరకు, టాయిలెట్లకు డోర్లు, నీరు సరఫరా చేసేంత వరకు, మొత్తంగా మార్కెట్ ను శుభ్రం చేసేంత వరకు ఇక్కడే ఉంటాని, అప్పటి వరకు అవసరమైతే మార్కెట్ యార్డును బంద్ చేసి సమస్యల పరిష్కారం కోసం పోరాడుతానని స్పష్టంచేశారు. ధర్నాలో హోల్ సేల్ ఏజెంట్ల అసోసియేషన్ అధ్యక్షులు సోమ దేవేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాజు, శ్రీకాంత్ రెడ్డి, చంద్రారెడ్డి,హమాలీలు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు ,స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఆశాలకు ఇచ్చిన హామీలు అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లోనే అమలు చేయాలి

### సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ.

సికింద్రాబాద్, మార్చి 28 (వాయిస్ టుడే ప్రతినిధి): ఆశా వర్కర్లకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని నిర్వహించిన చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని అడ్డుకోవడాన్ని, అరెస్టులకు, నిర్బంధానికి పాల్పడిన ప్రభుత్వ వైఖరిని సిపిఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండించింది. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల లోనే వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేసింది. ఆశా వర్కర్లకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు వేతనాలు పెంచుతామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని, వారి డిమాండ్స్ అన్నింటిని పరిష్కారం చేస్తామని అనేక హామీలు ఇచ్చిందనీ, అధికారంలోకి వచ్చిన తర్వాత రెండు సంవత్సరాల కాలంలో ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో వివిధ రూపాల్లో అనేక ఆందోళనా కార్యక్రమాలు నిర్వహించారనీ, అయినా ప్రభుత్వం నుండి స్పందన లేకపోవడంతో ఈ రోజు ఇందిరాపార్క్ వద్ద ధర్నా చేయాలని అనుమతి కోరగా, అనుమతిస్తామని నిరాకరించారు. నిర్బంధాలను ఆటంకాలను అధిగమించి వేలాది మంది చలో హైదరాబాదుకు చేరుకొని ఇందిరాపార్క్ వద్ద శాంతియుతంగా ధర్నా నిర్వహిస్తుంటే పోలీసులు దౌర్జన్యంగా మహిళలను లాఠీలతో కొట్టి, గాయపర్చటం అమానవీయంమన్నారు. గత బిఆరఎస్, నేటి కాంగ్రెస్ ప్రభుత్వాలు ఆశాలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నాయనీ, ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం తన నిర్లక్ష్య వైఖరిని విడనాడి, అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశాలకు ఫిక్స్ వేతనం రూ. 18 వేలు నిర్ణయించాలని, కేంద్ర ప్రభుత్వం పెంచిన రు.1500ల పారితోషికాలను అమలు చేయాలని, ఇతర సమస్యల పరిష్కారం కోసం సరిపడా నిధులు కేటాయించాలని సిపిఐ(ఎం) డిమాండ్ చేస్తుందన్నారు. మార్చి 30న రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో హైవే రహదారులపై ఆశాలు నిర్వహించే రాస్తారోకో కార్యక్రమానికి సిపిఐ(ఎం) మద్దతు తెలియజేస్తుందని ఈ మేరకు రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ ఒక ప్రకటన విడుదల చేశారు.

Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**